అలౌకికమైన యిట్టి విద్యను అందరూ ఎందుకు పొందలేరు?

మానవులు ఈ జ్ఞాన విజ్ఞాన రూపధర్మమునందు శ్రద్ధా విశ్వాసములను కలిగి యుండరు. తద్వారా వారు నన్ను పొందజాలక మృత్యురూపమగు సంసార మార్గమునందు తిరిగి వచ్చెదరు. అనగా మాటి - మాటికి జననమరణముల నొందెదరు. (9/3)

భగవన్! అట్టి జ్ఞాన విజ్ఞాన రూపమగు ధర్మవిద్య అనగానేమి?

నేను అవ్యక్తరూపముద్వారా సమస్త ప్రాణులయందున్నాను. సమస్తప్రాణులు నాలో నున్నవి. అట్లే సమస్త ప్రాణులలో నేను లేను. ఆ ప్రాణులు నాలో లేవు. అనగా ప్రాణుల స్వతంత్ర అస్తిత్వమునంగీకరించినపుడు, నేను వాటిలో ఉందును. అవి నాలో ఉన్నవి. కాని ప్రాణులకు స్వతంత్రమైన ఉనికిని అంగీకరించనిచో, ప్రాణులలో నేను లేను. అవి నాలో లేవు. కాని అంతటా నేనే యున్నాను. (9/4)

అయితే ప్రభూ! ఈ జగత్తునకు ఉత్పాదకులు, ఆధారభూతులు ఎవరో ఉండాలి కదా?

అర్జునా! ఉన్నది నేనే. కాని నా స్వరూపము ప్రాణుల నుత్పన్నము చేయునదై, ధారణ గావించునదై, వాని పాలన - పోషణ గావించుతూ కూడా వాని యందు లేదు. వాని నుండి పూర్తిగా నిర్లిప్తమై యున్నది. ఇది నా ఈశ్వరీయ సంబంధమగు యోగశక్తి (సామర్థ్యము) చూడుము. తెలియుము. (9/5)

అయినచో ఆ ప్రాణులు నీయందెట్లున్నవి?

సర్వత్ర సంచరించెడు మహావాయువు ఎల్లప్పుడు ఆకాశమునందే ఎట్లు నిలచియున్నదో, అట్లే సకల ప్రాణులు నాయందే నిలచియున్నవని ఎరుగుము. (9/6)

అయితే ఆ ప్రాణులు (జీవులు) ముక్తి నొందుచుండవచ్చునుగదా?

కౌంతేయా! కాదు, ప్రకృతి సంబంధమును కలిగియుండెడి ఆ ప్రాణులు మహా ప్రళయము నందు నా ప్రకృతిని చేరుకొనుచున్నవి. మహా సృష్టి ప్రారంభంలో నేను మరల వానిని సృజించుచున్నాను (9/7)

వానిని మీరు ఎంతవరకు సృజించుచుందురు?

అవి తమ ప్రకృతి (స్వభావమునకు)కి పరవశమై (లోబడి) యుండువరకు నేను నా ప్రకృతి (మాయ) నాశ్రయించి వానిని మరల - మరల ఉత్పన్నము చేయుచునే యుందును. (9/8)

మళ్ళీ - మళ్ళీ మీరు సృజించినప్పుడు వాని కర్మలతో మీకు సంబంధము యుండవచ్చును గదా ప్రభూ?

లేదు, ధనంజయా! నేను ఆ కర్మల యందు ఉదాసీనుని వలె పూర్తి నిర్లిప్తముగా అనాసక్తుడనై నుండెదను. కావున ఆ కర్మలు నన్ను బంధింపనేరవు. (9/9)

అట్లగుచో, మీరు సృష్టి నిర్మాణమును ఏ విధముగా చేసెదరు?

వాస్తవమునకు నా అధ్యక్షతన, నా సత్తా స్ఫూర్తిని స్వీకరించిన ప్రకృతి, సకల చరాచర ప్రాణికోటిని రచించుచున్నది. ఈ కారణము వల్లనే (నా అధ్యక్ష కారణంగానే) జగత్తు నందు వివిధ మార్పులు జరుగుచున్నవి. (9/10)

మీ శక్తి చేతనే జగత్తునందు సర్వమూ జరుగుచున్నది, అయినాకూడా జనులు మీ యందు ఏల శ్రద్ధను కలిగి యుండరు?

మూఢ జనులు నాయొక్క సకల భూతముల మహేశ్వర రూపమగు పరమభావమును తెలియకున్నారు. అందువలన ఒక సాధారణ మానవ మాత్రునిగా దలంచి నన్ను తిరస్కరించుచున్నారు. (9/11)

ప్రభూ! ఆ మూఢ జనులు ఏ విధముగ నుండెదరు?

ఆ మూఢ జనులు ఆసురీ, రాక్షసీ, మోహినీ యనెడు ప్రకృతి నాశ్రయించిన వారై యుందురు. వారి ఆశలన్నియు, అన్ని శుభకర్మలును వ్యర్థమై పోవును. వారి జ్ఞానము కూడా వృథామై పోవును. అనగా వారి ఆశలు, కర్మలు, జ్ఞానము సత్ఫలితములనిచ్చునవిగా నుండనేరవు. (9/12)

అయినచో కృష్ణా! మీ యెడల శ్రద్ధ కలిగిన వార లెవరు?

నన్ను సకల భూతములకు మూలకారణముగను, అవినాశియగు అక్షరస్వరూపునిగను ఎరిగిన వారలే నా దైవ ప్రకృతిని ఆశ్రయించి అనన్య భావముతో నన్ను భజించుచున్నారు. (9/13)

మిమ్ము భజించువారి లక్షణములెవ్వి?

నిరంతరము నా (ధ్యానము)లోనే మునిగి యుండెదరు. అట్లు దృఢ వ్రతులైన వారలు భక్తి పూర్వకముగా నా నామ సంకీర్తనము చేయుదురు. నన్ను పొందుటకై ప్రయత్నించెదరు. నాకు ప్రణమిల్లుచూ నన్ను ఉపాసించెదరు. (9/14)

కృష్ణా! నిన్ను ఇంకనూ ఏయే రీతులలో ఉపాసించెదరు?

అర్జునా! జ్ఞాన యజ్ఞము ద్వారా అభేద భావముతో నన్ను ఉపాసించెడు వారెందరోగలరు; ఎందరో నన్ను భేద భావముతో భావించి ఉపాసించెదరు. మరికొందరు విశ్వమునే నా స్వరూపముగా భావించి ఉపాసింతురు. (9/15)

ప్రభూ! విశ్వమును ఉపాసించుట వలన మీ ఉపాసన ఎట్లగును?

అర్జునా! యజ్ఞమును, క్రతువును, స్వధాను, ఔషధమును, మంత్రమును, ఘృతమును, అగ్నిని, హవన రూపక్రియను నేనే. తెలియదగు విధానమును (విధిని), పవిత్రతను, ఓంకారమును, ఋగ్వేదమును, సామవేదమును, యజుర్వేదమును నేనే. ఈ సంపూర్ణ జగత్తునకు తండ్రిని, తల్లిని, ధాతను, తాతను, గతిని, భర్తను, ప్రభువును, సాక్షిని, నివాసమును, ఆశ్రయమును, సుహృత్తును, ఉత్పత్తిని, ప్రళయమును, స్థానమును, నిధానమును, నాశరహిత మైన, బీజమును కూడా నేనే. నేనే సూర్యరూపముతో తపింపజేయుదును, జలమును గ్రహించెదను. తిరిగి ఆ జలమునే వర్షించుచున్నాను. అమృతమును, మృత్యువును కూడా నేనే. ఇంకేమని చెప్పుదును. ఓ పార్థా! సత్, అసత్తును (జడ - చైతన్యములు) కూడా నేనే. (9/16-19)

విశ్వరూపముతో సర్వస్వము మీరే అయినప్పుడు, మిమ్మల్ని విడిచి ఈ మానవులు ఇతర దేవతలను ఏల ఉపాసించెదరు?

నశ్వరమగు సుఖభోగములను కోరు వారు మూడు వేదములలో తెల్పబడిన యజ్ఞాది సకామ శుభకర్మల ననుష్ఠించుట ద్వారా దేవేంద్రుని పూజించుచు స్వర్గమును యాచించెదరు. ఇతర దేవతలను ఉపాసించెదరు. సోమరసమును పానము జేయువారలు, స్వర్గమునకు ప్రతిబంధకమగు పాపకృత్యములనుండి బయటపడిన ఆ మానవులు తమ పుణ్యబలము చేత సువిశాలమగు స్వర్గలోకమున కేగెదరు. అచట దేవతలు అనుభవించెడు దివ్య భోగములను అనుభవించి పుణ్యము క్షయమైన వెంటనే తిరిగి మర్త్యలోకమున కేతెంచెదరు.

ఈ విధంగా వేదత్రయము నాశ్రయించిన సకామ పురుషులు మాటి మాటికి జనన మరణముల నొందెదరు. (9/20-21)

ఇది సకామ భావంతో వేదత్రయము నాశ్రయించెడివారి పరిస్థితి. మరి, నిన్నాశ్రయించిన వారి స్థితి ఏమిటి?

ఇతరులను ఆశ్రయించక అనన్యులై నన్నే చింతించుచు నన్ను మాత్రమే భజించుచు, నా యందే లీనమై యుండునట్టి భక్తుల యోగ, క్షేమములను స్వయంగా నేనే వహింతును. అనగా అప్రాప్తమును ప్రాప్తింపజేయుట, ప్రాప్తించిన దానిని రక్షించుట - అను కార్యమును స్వయంగా నేను చేయుదును. (9/22)

కాని నిన్ను ఉపాసించకుండా ఎవరైనా శ్రద్ధాపూర్వకంగా ఇతర దేవతలనుపాసించినచో?

కుంతీపుత్రా! శ్రద్ధా పూర్వకంగా ఇతర దేవతలను పూజించెడు (సత్, అసత్ సర్వస్వము నేనే - యనెడు దృష్టితో) మనుజులు కూడా నిజమునకు నన్నే పూజించెదరు. కాని వారల ద్వారా చేయబడు ఆ పూజలు విధి పూర్వకమైనవి కావు. (9/23)

కేశవా! ఆ పూజ కూడా నీదే అయినప్పుడు, వారు చేసే పూజ విధిపూర్వకము కాదెట్లు?

యజ్ఞము, దానము, తపస్సు వంటి శుభకర్మల భోక్తను, సమస్త జగత్తునకు స్వామిని (ప్రభువును) నేనే. కాని వారు తత్త్వ పూర్వకంగా నన్ను తెలియకున్నారు. అందువలన వారు పతనమగుచున్నారు. (9/24)

ఆ పతన మెట్టిది?

దేవతలను పూజించువారు దేవతలను పొందెదరు. పితరులను పూజించువారు పితరులను చేరుకొందురు. భూత, ప్రేతములను పూజించువారు భూత, ప్రేతములను పొందుచున్నారు. కాని నా భక్తులగువారు నన్నే చేరుకొందురు! (9/25)

నిన్ను చేరుకొనుటకు చేయు భక్తి ఎంతటి కఠినమైనదో కదా?

కాదు, మిత్రమా! అది చాల సులభమైనది. ఏ భక్తుడైనా సరే ప్రేమతో నాకు పత్రమునుగాని, పుష్పమునుగాని, ఫలమునుగాని, జలమునుగాని

సమర్పించిన దానిని, నాయందే తన్మయత్వమునొందిన భక్తుని ద్వారా భక్తితో నివేదించబడిన వస్తువును నేను స్వయంగా భుజించెదను. (9/26)

నేనేమి చేయవలయును?

యజ్ఞము చేసినా, దానము యిచ్చినా, తపస్సు జేసినా, భోజనము చేసినా, ఇంతియేగాక ఏది చేసినా కూడా అవన్నింటిని నాకే నీవు అర్పించుము. (9/27)

ప్రభూ! సమర్పించినచో నేమగును?

బంధకారకమైన సకల శుభాశుభకర్మల ఫలమునుండి ముక్తుడవై నన్నే చేరుకొందువు. (9/28)

సర్వస్వము సమర్పించిన వాడిని బంధ విముక్తుని జేసెదవు బాగుంది. సర్వస్వము సమర్పించని వాడు బంధింపబడియే యుండును! నీలో ఇంత పక్షపాత బుద్ధి ఎందుకు?

లేదు అర్జునా! లేదు. నాయందెలాంటి పక్షపాతమూలేదు. నేనందరి ఎడల సమంగా - సమభావంతో నుండెదను. నాకెవ్వరూ ప్రియమైన వారు లేరు. ద్వేషులు లేరు. నన్ను ఎవరు ప్రేమ పూర్వకముగా భజింతురో, వారు నాలో నుండెదరు. నేను వారిలో విశేషించి యుండెదను.(9/29)

దుర్మార్గుడైన వాడు కూడా నీ భక్తుడు కాగలడా?

తప్పక కాగలడు. పాపులలో కెల్ల పాపియైనా కూడా ఇతరుల ఆశ్రయమును వీడి (అనన్య చిత్తుడై) నన్ను మాత్రమే భజించినచో, అతడిని సాధువు అని, సజ్జనుడు అని సమ్మతింపవలెను; ఏలయన, అతడు తీసుకొన్న నిర్ణయము చాలా మంచిది. (9/30)

అతడిని కేవలం సాధువు, సజ్జనుడు అంటే సరిపోతుందా, స్వామీ?

లేదు! అతడు త్వరలోనే ధర్మాత్ముడగును. మహాపవిత్రుడగును. అతడు శాశ్వతమగు శాంతిని బడయును. ఓ కుంతీపుత్రా! నా భక్తుడు నశింపడని, పతనమొందడని, నీవు నిశ్చయంగా తెలియుము. (9/31)

కృష్ణా! ఇంతెవరైనా నీ భక్తికి పాత్రులు కాగలరా?

పార్థా! పాప యోనులలో జన్మించిన వారు, స్త్రీలు, వైశ్యులు,

శూద్రులు కూడా నన్ను ఆశ్రయించి (నా శరణుగోరి)న నన్ను చేరుకొందురు. అయితే జన్మ, కర్మలతో పవిత్రులైన బ్రాహ్మణ, క్షత్రియులే, నా భక్తులగుచో, ఇంక చెప్పవలసిన దేమున్నది?

ప్రభూ! నేను అట్టి భక్తుడనెట్లగుదను?

నశ్వరమైన, సుఖరహితముగు మానవ శరీరమును పొందిన నీవు నన్ను భజించుము. (9/32,33)

నిన్ను నేనెట్లు భజించవలెను స్వామీ!

నీవు నా భక్తుడవు గమ్ము. నాయందు మనస్సుగల వాడవగుము. నన్నే పూజించుము. నాకే నమస్కరించుము. ఈవిధముగ నాతో నిన్ను నీవే నియోగించుకొని, నా పరాయణుడవైనచో నీవు, నన్నే చేరుకొందువు. ఇది నిశ్చయము. (9/34)

'రాజవిద్యా రాజగుహ్యయోగము'
అనెడు
తొమ్మిదవ అధ్యాయము ముగిసెను

* * *

సమర్పించిన దానిని, నాయందే తన్మయత్వమునొందిన భక్తుని ద్వారా భక్తితో నివేదింపబడిన వస్తువును నేను స్వయంగా భుజించెదను. (9/26)

నేనేమి చేయవలయును?

యజ్ఞము చేసినా, దానము ఇచ్చినా, తపస్సు జేసినా, భోజనము చేసినా, ఇంతియేగాక ఏది చేసినా కూడా అవన్నింటిని నాకే నీవు అర్పించుము. (9/27)

ప్రభూ! సమర్పించినచో నేమగును?

బంధకారకమైన సకల శుభాశుభకర్మల ఫలమునుండి ముక్తుడవై నన్నే చేరుకొందువు. (9/28)

సర్వస్వము సమర్పించిన వాడిని బంధ విముక్తుని జేసెదవు బాగుంది. సర్వస్వము సమర్పించని వాడు బంధింపబడియే యుండును! నీలో ఇంత పక్షపాత బుద్ధి ఎందుకు?

లేదు అర్జునా! లేదు. నాయందెలాంటి పక్షపాతమూలేదు. నేనందరి ఎడల సమంగా - సమభావంతో నుండెదను. నాకెవ్వరూ ప్రియమైన వారు లేరు. ద్వేషులు లేరు. నన్ను ఎవరు ప్రేమ పూర్వకముగా భజింతురో, వారు నాలో నుండెదరు. నేను వారిలో విశేషించి యుండెదను.(9/29)

దుర్మార్గుడైన వాడు కూడా నీ భక్తుడు కాగలడా?

తప్పక కాగలడు. పాపులలో కెల్ల పాపియైనా కూడా ఇతరుల ఆశ్రయమును వీడి (అనన్య చిత్తుడై) నన్ను మాత్రమే భజించినచో, అతడిని సాధువు అని, సజ్జనుడు అని సమ్మతింపవలెను; ఏలయన, అతడు తీసుకొన్న నిర్ణయము చాలా మంచిది. (9/30)

అతడిని కేవలం సాధువు, సజ్జనుడు అంటే సరిపోతుందా, స్వామీ?

లేదు! అతడు త్వరలోనే ధర్మాత్ముడగును. మహాపవిత్రుడగును. అతడు శాశ్వతమగు శాంతిని బడయును. ఓ కుంతీపుత్రా! నా భక్తుడు నశింపడని, పతనమొందడని, నీవు నిశ్చయంగా తెలియుము. (9/31)

కృష్ణా! ఇంకెవరైనా నీ భక్తికి పాత్రులు కాగలరా?

పార్థా! పాప యోనులలో జన్మించిన వారు, స్త్రీలు, వైశ్యులు,

శూద్రులు కూడా నన్ను ఆశ్రయించి (నా శరణుగోరి)న నన్ను చేరుకొందురు. అయితే జన్మ, కర్మలతో పవిత్రులైన బ్రాహ్మణ, క్షత్రియులే, నా భక్తులగుచో, ఇంక చెప్పవలసిన దేమున్నది?

ప్రభూ! నేను అట్టి భక్తుడనెట్లగుదను?

నశ్వరమైన, సుఖరహితమగు మానవ శరీరమును పొందిన నీవు నన్ను భజించుము. (9/32,33)

నిన్ను నేనెట్లు భజించవలెను స్వామీ!

నీవు నా భక్తుడవు గమ్ము. నాయందు మనస్సుగల వాడవగుము. నన్నే పూజించుము. నాకే నమస్కరించుము. ఈవిధముగ నాతో నిన్ను నీవే నియోగించుకొని, నా పరాయణుడవైనచో నీవు, నన్నే చేరుకొందువు. ఇది నిశ్చయము. (9/34)

'రాజవిద్యా రాజగుహ్యాయోగము'
అనెడు
తొమ్మిదవ అధ్యాయము ముగిసెను

* * *

|| ఓం శ్రీపరమాత్మనే నమః ||

పదియవ అధ్యాయము - విభూతియోగము

శ్రీభగవానువాచ

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః |
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా || 1 ||

న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః |
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః || 2 ||

యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ |
అసమ్మూఢః స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే || 3 ||

బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమా సత్యం దమః శమః |
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవ చ || 4 ||

అహింసా సమతా తుష్టిః తపో దానం యశోఽయశః |
భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః || 5 ||

మహర్షయః సప్త పూర్వే చత్వారో మనవస్తథా |
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః || 6 ||

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః |
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః || 7 ||

అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే |
ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః || 8 ||

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్ |
కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ || 9 ||

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ |
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే || 10 ||

తేషామేవానుకంపార్థమహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥ 11 ॥

అర్జున ఉవాచ

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥ 12 ॥

ఆహుస్త్వామ్ ఋషయః సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషి మే ॥ 13 ॥

సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥ 14 ॥

స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥ 15 ॥

వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః ।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥ 16 ॥

కథం విద్యామహం యోగిన్, త్వాం సదా పరిచింతయన్ ।
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్ మయా ॥ 17 ॥

విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్. ॥ 18 ॥

శ్రీ భగవానువాచ

హంత తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యంతో విస్తరస్య మే ॥ 19 ॥

అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ ॥ 20 ॥

ఆదిత్యానామహం విష్ణుః జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥ 21 ॥

వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥ 22 ॥

రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుః శిఖరిణామహమ్ ॥ 23 ॥

పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కందః సరసామస్మి సాగరః ॥ 24 ॥

మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥ 25 ॥

అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గంధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥ 26 ॥

ఉచ్చైఃశ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥ 27 ॥

ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥ 28 ॥

అనంతశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమః సంయమతామహమ్ ॥ 29 ॥

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥ 30 ॥

పవనః పవతామస్మి రామః శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥ 31 ॥

సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥ 32 ॥

అక్షరాణామకారోఽస్మి ద్వంద్వః సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥ 33 ॥

మృత్యుః సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥ 34 ॥

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహమృతూనాం కుసుమాకరః ॥ 35 ॥

ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥ 36 ॥

వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనా కవిః ॥ 37 ॥

దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥ 38 ॥

యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాత్, మయా భూతం చరాచరమ్ ॥ 39 ॥

నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥ 40 ॥

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్ ॥ 41 ॥

అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ ॥ 42 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విభూతియోగో నామ దశమోఽధ్యాయః ॥౧౦॥

★ ★ ★

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

పదియవ అధ్యాయము

భగవానుడు చెప్పెను – ఓయీ! అర్జునా! వినుము!! మరల నేనొక శ్రేష్ఠమైన మాటను చెప్పెదను. ఏలనన, నీవు నాయందే ప్రేమగల వాడవు కావున నీమేలు గోరి చెప్పబోవుచున్నాను. (10/1)

భగవన్! ఆ శ్రేష్ఠమైన వచనము ఏమి?

నేను అవతరించుటకుగల కారణమును దేవతలు గానీ, మహర్షులుగానీ తెలియజాలరు. ఎందుకనగా నేను అన్ని విధములా, అందరికీ ఆదికారణుడను. (10/2)

మీ అవతారమును గూర్చి దేవతలకు, మహర్షులకే తెలియనపుడు, ఇక మానవులకు సాధ్యమా? వారికి మేలు ఎట్లు కలుగును?

నన్ను జన్మ లేని వానిగా, నశించని వానిగా, సమస్తలోకములకు మహేశ్వరునిగా తెలియుచున్న వ్యక్తి అన్ని పాపములనుండి విముక్తుడగును. (10/3)

కృష్ణా! మీ శ్రేష్ఠమగు వాక్యములను నేనెట్లు తెలిసికోగలను?

బుద్ధి, జ్ఞానము, అసమ్మోహము, క్షమ, సత్యము, దమము, శమము, సుఖము, దుఃఖము, భవము (ఉత్పత్తి) అభావము (ప్రళయము) భయము, అభయము, అహింస, సమతా, తుష్టి, (తృప్తి) తపస్సు, దానము, కీర్తి, అపకీర్తి – ప్రాణులలో నుండెడి ఇలాంటి అనేక తెరగుల, వివిధ భావములు నా వల్లనే కలుగుచున్నవి. కేవలము ఈ భావములే గాకుండా సప్తమహర్షులు, వారికంటే పూర్వము నందున్న నలుగురు సనక సనందనాదులు, పదునలుగురు మనువులు నా యందు శ్రద్ధా భక్తులను గలిగి యున్నవారు. వీరందరు నా మనస్సు (సంకల్పము)చే ఉద్భవించినవారు. ఈ లోకమునందుగల వారందరు వీరి ప్రజలే. అనగా వీరందరి ఉత్పత్తి కారకుడను, ఆచార్యుడను నేనే. (10/4–6)

బుద్ధి, జ్ఞానము మొదలగు సకల భావములు, మహర్షులు ఇత్యాదులు నా నుండే ఉత్పన్నమగుదురు - అని చెప్పుటలో మీ అంతర్యమేమిటి?

నా విభూతిని (ఐశ్వర్యమును) యోగశక్తిని తత్త్వసహితముగ చక్కగా తెలిసికొనుచున్న వానికే నాయందు అచంచలమైన భక్తి కలుగును. ఇందే మాత్రము సందేహములేదు. (10-7)

తత్త్వ సహితముగ తెలియుట అనగానేమి?

నేను ఈ యావజ్జగత్తునకు మూలకారణుడను. నావల్లనే ప్రపంచమంతయు నడుచుచున్నది - అని ఈ రకంగా నన్ను తాత్త్వికముగా గుర్తించి నాయందే శ్రద్ధా, ప్రేమను (భక్తిని) కలిగియుండెడు బుద్ధిమంతుడగు భక్తులు నన్ను భజించెదరు. (10/8)

కృష్ణా! వారు భజించు విధమెట్టిది?

అర్జునా! నాయందే మనస్సు నుంచినవారు, నాయందే ప్రాణముల నర్పించినవారగు భక్తులు పరస్పరముగ నా గుణ, ప్రభావాదులను గూర్చి బోధించు కొనుచు, వానిని చర్చించుకొనుచు నిరంతరము సంతుష్టాంతరంగులై యుండెదరు. నా యందు భక్తిని గలిగి, నన్నే ప్రేమించెదరు. (10/9)

ఇలాంటి భక్తుల కొరకు తమరేమి జేసెదరు?

అట్లు నిరంతరం నా యందే లీనమై, ప్రేమ పూర్వకంగా నన్ను భజించునట్టి భక్తులకు నేను బుద్ధియోగము (సమత్వము)ను ప్రసాదించెదను. తద్వారా నన్ను వారు పొందెదరు. (10/10)

తమరింకనూ ఏమైనా జేసెదరా?

ఔను. పార్థా! వారిని అనుగ్రహించుటకై, వారి స్వరూపమందుండినట్టి నేను వారల అజ్ఞాన జనితమగు అంధకారమును, దేదీప్యమానమగు జ్ఞాన దీపము ద్వారా నశింప జేయుదును. (10/11)

అర్జునుడిట్లనెను - ఆహా! ఓ స్వామీ! భక్తులపట్ల అలౌకికము, విలక్షణమూనైన మీ కృపా విశేషమును గూర్చి వినిన నేను గద్గదమై పోవుచున్నాను. ఓ ప్రభూ! నిర్గుణ - నిరాకార బ్రహ్మము, పరంధామము, మహా పవిత్రులు మీరే. శాశ్వతుడు (సనాతనుడు) దివ్య పురుషుడు, ఆదిదేవుడు, జన్మ లేని వాడును, విభుడు (సర్వవ్యాపకుడు)ను మీరేనని

ఈ విధంగా దేవర్షినారదుడు, అసితుడు, దేవలుడు, వ్యాసుడు, ఇంకా మిగతా ఋషులందరునూ నుడువుచున్నారు. స్వయంగా మీరే నాతో చెప్పుచున్నారు. (10/12-13)

అర్జునా! నేను చెప్పిన దానిని నీవు నమ్ముచుంటివా?

ఔను. కేశవా! నీవు చెప్పుచున్నదంతయు నేను నిజమని విశ్వసించెదను. నీవు అవతరించుటను గూర్చి దేవతలు గాని, విచిత్రమాయావులు దానవులుగాని తెలియజాలరు గదా. (10/14)

పార్థా! దేవతలు తెలియకున్నచో నన్ను ఎవరు తెలియుదురందువు?

ఓ భూతభావనా! ఓ భూతేశ్వరా! ఓ దేవ దేవా! ఓ జగత్పతే! ఓ పురుషోత్తమా! స్వయంగా నీవు మాత్రమే నిన్ను తెలియగలవు. ఇందువలన నీ విభూతుల ద్వారా నీవు లోకమంతటా వ్యాపించియున్నావు. అట్టి నీ దివ్య విభూతులనన్నింటినీ సమగ్రముగా వివరించి చెప్పుటకు నీవే సమర్థుడవు. (10/15,16)

విభూతులను గూర్చి విని ఏమి చేయుదువు?

ఓ యోగీశ్వరా! ప్రతిక్షణము సాంగోపాంగముగా చింతన చేయుచు నిన్ను నేనెట్లు తెలియుదును. ఓ ప్రభూ! ఏ, ఏ భావముల ద్వారా నేను నిన్ను చింతించగలను? కావున ఓ జనార్దనా! నీవు నీ విభూతిని గూర్చి, ఈ యోగమును గూర్చి విస్తారముగ ఇంకనూ తెలియజెప్పుము. ఏలనన, అమృతమయమగు మీ మాటలు వినిన నాకు తృప్తి కలుగుటలేదు. (10/17,18)

భగవానుడు చెప్పెను – సరే! బాగున్నది. నేను నా దివ్యమగు విభూతులను సంక్షిప్తముగ జెప్పెదను. ఏలయన, నా విభూతుల విస్తారమునకు అంతమే లేదు. (10/19)

భగవాన్! మీ యొక్క ఆ దివ్య విభూతులు ఎటువంటివి?

సమస్త ప్రాణులకు ఆది, మధ్య, అంతములు కూడా నేనే. ప్రాణుల అంతఃకరణములందు ఆత్మరూపంతో కూడా నేనే ఉన్నాను. అదితి పుత్రులలో విష్ణువు (వామనుడ)ను, ప్రకాశవంతమగు వస్తువులలో కిరణములతో వెలిగే సూర్యుడను నేనే. మరుత్తులలోని (వాయుదేవతలలోని)

తేజస్సును, నక్షత్రముల కధిపతి యగు చంద్రుడను నేనే. వేదములలో సామవేదమును, దేవతలలో ఇంద్రుడను, ఇంద్రియములలో మనస్సును ప్రాణులలోగల చైతన్యమును (ప్రాణశక్తిని) నేనే. రుద్రులలో శంకరుడను, యక్ష రాక్షసులలో కుబేరుడను, వసువులలో అగ్నిని, శిఖరములు గల పర్వతములలో మేరు పర్వతమును నేనే. పురోహితులలో బృహస్పతిని నా స్వరూపునిగా తెలిసికొనుము.

భగవన్! ఇంకనూ మీ విభూతులెవ్వి?

సేనాపతులలో స్కందుడను, జలాశయములలో సముద్రమును నేనే. మహర్షులలో భృగువును, శబ్దములలో ఏకాక్షరమగు ఓంకారమును, యజ్ఞము లన్నింటిలో జప యజ్ఞమును, స్థిరముగ నుండువానిలో హిమాలయమును నేనే. సమస్త వృక్షములలో రావి చెట్టును, దేవర్షులలో నారదుడను, గంధర్వులలో చిత్రరథుడను, సిద్ధులలో కపిలమునిని నేనే. గుఱ్ఱములలో అమృతముతో బాటుగ క్షీరసాగరము నుండి ఉద్భవించిన ఉచ్చైః శ్రవమను పేరుగల గుఱ్ఱమును, శ్రేష్ఠమగు ఏనుగులలో ఐరావతమనెడు ఏనుగును. మనుష్యులలో రాజును నా విభూతి యని గుర్తించుము. (10/20-27)

ప్రభూ! ఇంకనూ వేటిని మీ విభూతులనుగా గుర్తించవలెను?

అర్జునా! ఆయుధములలో వజ్రాయుధమును, ధేనువులలో కామధేనువును నేనే. సంతానోత్పత్తి కారకుడగు కామదేవుడను నేనే. సర్పములలో వాసుకిని నేనే. నాగులలో* శేషుడను (అనంతుడను), జలజంతువులకు అధిపతియగు వరుణుడను, పితరులలో అర్యముడను, శాసించువారిలో యమధర్మరాజును నేనే. దితి వంశమునందుపుట్టిన దైత్యులలో ప్రహ్లాదుడను, లెక్క పెట్టు వారలలో కాలమును, మృగములలో మృగరాజైన సింహమును, పక్షులలో వినతాసుతుడగు గరుత్మంతుడను నేనే. పవిత్రము జేయువాటిలో వాయువును, శస్త్ర ధారులలో శ్రీరాముడను, జల చరములలో మొసలిని, ప్రవహించెడు నదులలో గంగాదేవిని నేనే. (10/28-31)

హృషీకేశా! ఇంకనూ నీవు ఏయే వానిలో నున్నావు?

అర్జునా! సకల సృష్టులకు ఆది, మధ్య, అంతములలో సృష్టి, స్థితి,

---

* సర్పము భూమిమీద, నాగులు నీటియందుండును. - ఇదియే సర్ప, నాగుల మధ్యగల భేదము.

ప్రళయములో నేనే ఉన్నాను. విద్యలలో అధ్యాత్మ విద్యను, పరస్పరము శాస్త్రార్థము చేయు వారిలో తత్త్వనిర్ణయమునకై చేయబడునట్టి వాదమును నేనే. అక్షరములలో అకారమును, సమాసములలో ద్వంద్వ సమాసమును నేనే. అక్షయకాలమును అనగా కాలానికి కూడా మహాకాలమును, అన్నివైపుల ముఖములు గలిగిన ధాతను కూడా నేనే. (10/32-33)

అచ్యుతా! ఇంకనూ నీవు ఏయే రూపములలో నున్నావు?

అందరిని హరించి వేయు మృత్యువును, ఉత్పన్నమగు వానికి ఉద్భవము (ఉత్పత్తి హేతువు)ను నేనే. స్త్రీ జాతిలోని కీర్తి, శ్రీ (సంపద) వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమను నేనే, గానము చేయదగిన శృతులలో బృహత్సామమును, వైదిక ఛందస్సులలో గాయత్రి ఛందస్సును నేనే. మాసములలో మార్గశిరమాసమును, ఋతువులలో వసంత ఋతువును నేనే. మోసగించు వానిలో జూదమును, తేజోవంతులలోగల తేజస్సును నేనే. జయించువారిలోని విజయమును, నిశ్చయించు కొనువారిలోని నిశ్చయమును, సాత్త్విక పురుషులలోగల సాత్త్విక భావమును నేనే. (10/34-36)

భగవన్! ఇంకా మీ స్వరూపములేవి గలవు?

వృష్ణివంశీయులలో వాసుదేవుడను*, పాండవులలో ధనంజయుడవగు నీవును నేనే. మునులలో వేదవ్యాసుడను, కవులలో (త్రికాల దర్శులలో) శుక్రాచార్యుడను నేను. దమనము చేయువారలలో దండమును (దమన శక్తిని), విజయము కోరువారిలో నీతిని, గోపనీయ భావములలో మౌనమును, జ్ఞానవంతులలో గల జ్ఞానమును నేనే. ఇంకను ఏమని చెప్పుదును. సకల ప్రాణుల యొక్క బీజమును నేనే అయి యున్నాను. ఓ అర్జునా! నేను లేకుండా ఈ చరాచర ప్రాణులలో నేదియునూ లేదు. అనగా సమస్త చరాచరమును నేనే అయి యున్నాను. (10/37-39)

---

* ఈ ప్రకరణములో ఏ విభూతులు వర్ణింపబడినవో, వాటినన్నింటిని భగవంతుడు విభూతి రూపంతోనే చెప్పినాడు. అవతార రూపంతో కాదు. ఎట్లనగా అదితి పుత్రులలో వామనుడను నేను (10/21) శస్త్రధారులలో రాముడను నేను (10/31) ఇచట వృష్ణివంశమున వాసుదేవు(కృష్ణు)డను నేనే పాండవులలో ధనంజయుడను నేను. ఇత్యాది మాటలను బట్టి భగవద్విభూతి రూపమే ప్రధానమని తెలియుచున్నది. ఇచటి ప్రసంగము కూడా విభూతులదేనని గమనించవలెను.

కృష్ణా! నీవు నీ విభూతులన్నింటినీ తెలిపినట్లేనా?

లేదు అర్జునా! నా దివ్య విభూతులకు అంతము లేదుకదా! ఇట్లు విస్తారమగు దానిని సంక్షిప్తముగనే జెప్పితిని. నా విభూతులను గూర్చి సంపూర్ణముగ నేనే చెప్పజాలను. కాని నా విభూతులను గూర్చిన నొక గుర్తును మాత్రము నీకు తెలిపెదను. (10/40)

ప్రభూ! ఏమిటా గుర్తు?

లోకములలో ఐశ్వర్య యుక్తమగు, శోభాయుక్తమగు, బలయుతమగు వస్తువు ఏదేది కలదో, ఆయావస్తువులను నీవు నా తేజము (యోగము) యొక్క ఏదో ఒక అంశము నుండి ఉత్పన్నమైనదనియే గ్రహించుము. (10–41)

కృష్ణా! వాసుదేవా! ఇంకనూ గుర్తించుటకు సులువైన ఉపాయము ఏమున్నది?

అర్జునా! సకల జగత్తు అనంతకోటి బ్రహ్మాండమును నా యొక్క ఒకానొక అంశమునందే ధరించి యుండిన నేను ఒక చేతిలో కళ్ళెమును, వేరొక చేతిలో కోలను ధరించి నీ ఎదుట కూర్చొని యున్నాను. నీ ఆజ్ఞను పాలించుచున్నాను. ఇంకనూ నీవు ఎక్కువగా తెలియవలసిన యవసరమేమున్నది? (10/42)

'విభూతి యోగము'
అనెడు
పదియవ అధ్యాయము ముగిసెను.

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదకొండవ అధ్యాయము
విశ్వరూపదర్శన యోగము

అర్జున ఉవాచ

మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥ 1 ॥

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా ।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥ 2 ॥

ఏవమేతద్యథాత్థ త్వమ్ ఆత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమ్ ఐశ్వరం పురుషోత్తమ ॥ 3 ॥

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్ ॥ 4 ॥

శ్రీభగవానువాచ

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥ 5 ॥

పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥ 6 ॥

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి ॥ 7 ॥

న తు మాం శక్యసే ద్రష్టుమ్ అనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥ 8 ॥

సంజయ ఉవాచ

ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥ 9 ॥

అనేకవక్త్రనయనమ్ అనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥ 10 ॥

దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయం దేవమ్ అనంతం విశ్వతోముఖమ్ ॥ 11 ॥

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా ।
యది భాః సదృశీ సా స్యాత్, భాసస్తస్య మహాత్మనః ॥ 12 ॥

తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా ॥ 13 ॥

తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలిరభాషత ॥ 14 ॥

అర్జున ఉవాచ

పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థమ్
ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥ 15 ॥

అనేకబాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్ ।
నాంతం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥ 16 ॥

కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతాత్
దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్ ॥ 17 ॥

త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయః శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥ 18 ॥

అనాదిమధ్యాంతమనంతవీర్యమ్
అనంతబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపంతమ్ ॥ 19 ॥

ద్యావాపృథివ్యోరిదమంతరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥ 20 ॥

అమీ హి త్వాం సురసంఘా విశంతి
కేచిద్భీతాః ప్రాంజలయో గృణంతి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః
స్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥ 21 ॥

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।
గంధర్వయక్షాసురసిద్ధసంఘా
వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥ 22 ॥

రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహమ్ ॥ 23 ॥

నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా
ధృతిం న విందామి శమం చ విష్ణో ॥ 24 ॥

దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానలసన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 25 ॥

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసంఘైః ।
భీష్మో ద్రోణః సూతపుత్రస్తథాసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥ 26 ॥

వక్త్రాణి తే త్వరమాణా విశంతి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాంతరేషు
సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః ॥ 27 ॥

యథా నదీనాం బహవోఽంబువేగాః
సముద్రమేవాభిముఖా ద్రవంతి ।
తథా తవామీ నరలోకవీరా
విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి ॥ 28 ॥

యథా ప్రదీప్తం జ్వలనం పతంగా
విశంతి నాశాయ సమృద్ధవేగాః ।
తథైవ నాశాయ విశంతి లోకాః
తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥ 29 ॥

లేలిహ్యసే గ్రసమానః సమంతాత్
లోకాన్ సమగ్రాన్వదనైర్జ్వలద్భిః ।
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో ॥ 30 ॥

ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥ 31 ॥

శ్రీభగవానువాచ

కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥ 32 ॥

తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥ 33 ॥

ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్ ।
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥ 34 ॥

సంజయ ఉవాచ

ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య కృతాంజలిర్వేపమానః కిరీటీ
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం సగద్గదం భీతభీతః ప్రణమ్య॥ 35 ॥

అర్జున ఉవాచ

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి సర్వే నమస్యన్తి చ సిద్ధసంఘాః ॥ 36 ॥

కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్
గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।
అనంత దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥ 37 ॥

త్వమాదిదేవః పురుషః పురాణః
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
వేత్తాసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనంతరూప ॥ 38 ॥

వాయుర్యమోఽగ్నిర్వరుణ శ్శశాంకః
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।
నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః
పునశ్చ భూయోఽపి నమో నమస్తే ॥ 39 ॥

నమః పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ।
అనంతవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥ 40 ॥

సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ ప్రణయేన వాపి ॥ 41 ॥

యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథ వాప్యచ్యుత తత్సమక్షం
తత్ క్షామయే త్వామహమప్రమేయమ్ ॥ 42 ॥

పితాఽసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో
లోకత్రయేఽప్యప్రతిమప్రభావ ॥ 43 ॥

తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్ ।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥ 44 ॥

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే ।
తదేవ మే దర్శయ దేవరూపం
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 45 ॥

కిరీటినం గదినం చక్రహస్తమ్
ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో! భవ విశ్వమూర్తే! ॥ 46 ॥

శ్రీభగవానువాచ

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనంతమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥ 47 ॥

న వేదయజ్ఞాధ్యయనైర్న దానైః
న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।
ఏవంరూపః శక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥ 48 ॥

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥ 49 ॥

సంజయ ఉవాచ

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునః సౌమ్యవపుర్మహాత్మా ॥ 50 ॥

అర్జున ఉవాచ

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః ॥ 51 ॥

శ్రీభగవానువాచ

సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥ 52 ॥

నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥ 53 ॥

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥ 54 ॥

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ ॥ 55 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విశ్వరూపదర్శనయోగో నామ ఏకాదశోఽధ్యాయః ॥౧౧॥

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదకొండవ అధ్యాయము

అర్జునుడిట్లనెను – భగవన్! కేవలము నా యందు దయజూపుట కొరకే మీరు (నన్ననుగ్రహించుట కొరకే తమరు) పరమగోపనీయమగు ఆధ్యాత్మిక (సమస్తమూలమునందు నేను ఉన్నాననెడు) విషయమును చెప్పుట వలన నా మోహము (అజ్ఞానము) నశించి పోయినది.

కమల పత్రాక్షా! మీ నుండి ప్రాణుల ఉత్పత్తి, ప్రళయములను గూర్చి విన్నాను. అవినాశియగు తమరి మాహాత్మ్యమును గూడ విస్తారముగా వినియున్నాను. (11/1–2)

అర్జునా! ఇంకనూ ఏమి వినదలుచుకున్నావు?

ఓ పరమేశ్వరా! మీరు తెలిపినదంతయూ వాస్తవమే. ఓ పురుషోత్తమా! ఇప్పుడు నేను మీ ఐశ్వర్యమయమగు రూపమును దర్శింప గోరుచున్నాను. అయితే, నేను చూడగలుగుదునని తమరు భావించినచో, సర్వసమర్థుడవగు ఓ ప్రభూ! అవినాశియగు తమ స్వరూపమును చూపింపుము.(11/3–4)

భగవానుడిట్లనెను – అర్జునా! నీవు నా ఒక్క రూపమునే ఏల జూచెదవు! వందల, వేలకొలది సంఖ్యలో గల దివ్యములైన నానా విధములైన, అనేక వర్ణములు గలిగి, అనేక విధములగు ఆకృతులుగా నున్న నా రూపమును తిలకించుము. (11/5)

ఇంకనూ ఏమి చూడాలి, భగవన్?

సమస్త ఆదిత్యులను, వసువులను, రుద్రులను, అశ్వినీకుమారులను, చూడుము. మరుద్గణమును కూడా చూడుము. ఇంకా ఎన్నెన్నో ఇంతకు ముందెన్నడూ నీవు చూడని ఆశ్చర్యమును గొలుపు రూపములను కూడా చూడుము. (11/6)

అవన్నీ ఎక్కడ చూడాలి, ప్రభూ?

నా శరీరంలోనే చూడాలి. చరాచర ప్రాణికోటిని చూడుము. శరీరమందంతట గాక ఒకే ఒక భాగములో చూడుము. నీవు ఇంకను ఏమేమి చూడ గోరెదవో, అదంతయు తిలకించుము. (11/7)

మీరు మాటి మాటికి చూడు, చూడు అని అంటున్నారు; కాని నాకేమీ కనిపించడం లేదు కదా?

నీవు నీ చర్మచక్షువులతో చూడలేవు. అర్జునా! ఇదిగో! నీకు దివ్యచక్షువులను ఇచ్చెదను. తద్ద్వారా నా ఈశ్వరీయమగు సామర్థ్యమును (యోగశక్తిని) నీవు దర్శింపగలవు. (11/8)

సంజయా! భగవంతుడు ఇట్లు చెప్పి ఏమి చేసెను?

సంజయుడిట్లనెను – ఈ విధంగా చెప్పి మహా యోగేశ్వరుడగు శ్రీహరి అర్జునునకు ఐశ్వర్య సంపన్నమయిన తన దివ్య స్వరూపమును చూపించెను. (11/9)

సంజయా! ఎటువంటి రూపమును చూపించెను?

అద్భుతమైన అనేక ముఖములు, నేత్రములు, అనేక దివ్యాభరణములతోను, నానా విధ అస్త్రశస్త్రములను చేతులలో ధరించి, గొప్ప దివ్యమాలికలను ధరించినట్లై, లెక్కలేనన్ని దివ్యమగు చందనాదుల నలదుకొనినట్లై, ఆశ్చర్యమయమగు, నలువైపుల ముఖములు గలిగిన అనంత స్వరూపమును చూపించెను. (11/10-11)

ఆ రూపము ఎందుకు ఆశ్చర్యముగ ఉండెను?

ఆకాశములో ఒక్కపెట్టున వేల కొలది సూర్యులు ఉదయించినప్పుడు ఉత్పన్నమగు ప్రకాశమంతయు కలిగినప్పటికినీ, ఆ విశ్వరూపుని దివ్యప్రకాశము ముందు ఎందుకూ కొరగాదు కదా! (11/12)

అర్జునుడు ఆ రూపమును ఎక్కడ జూచెను?

భగవానుని శరీరమందలి ఒక భాగమునందే అనేకవిభాగములతోకూడిన సంపూర్ణ జగత్తును అర్జునుడు చూచెను. (11/13)

అట్టి రూపమును చూచిన అర్జునుడేమయ్యెను?

అర్జునుడు ఆశ్చర్య చకితుడయ్యెను. అతని రోమములు నిక్కపొడచెను. (అతని దేహము పులకించిపోయెను) అప్పుడతడు శిరసా ప్రణామము గావించి, చేతులు జోడించి స్తుతించెను. (11/14)

సంజయా! అర్జునుడేమని పలికెను?

అర్జునుడిట్లు పలికెను – ఓ దేవా! నేను తమరి శరీరంలో దేవతలను, గొప్పనైన విభిన్న ప్రాణుల సముదాయములను, కమలము మధ్యన కూర్చొనిన బ్రహ్మను, కైలాసమునందు విరాజితుడైన మహాదేవుని, ఋషులను, దివ్యసర్పములను చూచుచున్నాను. (11/15)

ఓ విశ్వరూపా! ఓ విశ్వేశ్వరా! నేను అనేక బాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములు గలిగినవానిగా మిమ్మల్ని చూచుచున్నాను. అన్ని దిక్కుల నుండి అనంత రూపములు గలవానిగ జూచుచున్నాను. నేను మీ (స్వరూపమునకు) మొదలేదో, మధ్యభాగమేదియో, అంతిమమేదియో కూడ చూడ జాలకున్నాను. శిరము పై కిరీటము, చేతులలో గద, చక్రము (శంఖము, పద్మము) లను ధరించి (యుండి) తేజోరాశిగా సర్వదిక్కుల ప్రకాశించుచున్నట్టి దేదీప్యమానమగు అగ్ని వలె, సూర్యుని వలె జ్యోతిర్మయమై కనులతో అతికష్టముమీద చూడ గలిగిన అప్రమేయునిగా నేను చూచుచున్నాను. (11/16–17)

ఓ స్వామీ! ఓ ప్రభూ! తమరే అక్షర పరబ్రహ్మము. సమస్త జగతికి ఆధారము మీరే. సనాతన ధర్మమును రక్షించెడు సనాతన పురుషులు మీరే అనగా నిర్గుణ నిరాకారము, సగుణ నిరాకారము, సగుణ సాకారము కూడా మీరేనని నేను విశ్వసించుచున్నాడను. (11/18)

కేవలం విశ్వసించుటయేనా? నిజంగా చూడడం లేదా?

మిమ్ములను నేను ఆది మధ్యాంత రహితునిగా, అనంత ప్రభావశాలిగా, చంద్రసూర్యులనెడి నేత్రములను గలిగి, అగ్ని శిఖల వంటి ముఖములు గలిగి జగత్తు నంతయు తపింప జేయుచుండగా తిలకించుచున్నాను. (11/19)

ఓ మహాత్మా! భూమి, ఆకాశముల మధ్య నున్న భాగమంతయును, దశ దిశలును మీ తోడనే నిండి యున్నవి. మీ ఈ ఉగ్రరూపమును దిలకించి ముల్లోకములు భయమందుచున్నవి. ఆహా! ఇదిగో! ఆ దేవతల సముదాయమంతయు మీ యందు ప్రవేశించుచున్నది. వారిలో కొందరు భీతావహులై దోసిలొగ్గి మీ నామ గుణముల నుచ్చరించుచున్నారు. మహర్షులు, సిద్ధ సమూహములు 'కళ్యాణమగుగాక! మంగళ మగునుగాక!' యని స్వస్తి బల్కుచు సుందరమైన, ఉత్తమమైన స్తోత్రములచే మిమ్ములను స్తుతించుచున్నారు. (11/20–21)

రుద్రులు, వసువులు, సాధ్యదేవతలు, విశ్వేదేవతలు, అశ్వినీకుమారులు, మరుద్గణము, పితృదేవతలు, గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధ సముదాయముల వారందరు మిగుల ఆశ్చర్య చకితులై మిమ్ముగాంచుచున్నారు. (11/22)

ఓ భగవన్! లెక్కలేనన్ని ముఖములు, కన్నులు గలిగిన అనేకములగు ఉదరములు, పాదములు గలిగి, అతిభయంకరమగు కోఱలతో కూడిన మీ స్వరూపమును గాంచిన సకలలోకములు మరియు స్వయంగా నేను కూడా భయభీతుడనగుచున్నాను. (11/23)

ఓ విష్ణో! ఆకాశము నంటుచూ, దీదీప్యమానమైన విశాలనేత్రములు గలిగి, తెరచిన నోళ్ళు గలిగినట్టి మీ రూపమును జూచి లోలోపల భయమును జెందిన నేను ధైర్యమును, శాంతిని పొందలేకపోవుచున్నాను. కాలాగ్ని వలె ప్రజ్వలించుచున్న కోరలతో కూడిన భయంకరమగు, మీ ముఖములను జూచిన నాకు తూర్పు పడమరలు, ఉత్తర దక్షిణములనెడు దిక్కులు ఎటుగా నున్నవో తెలిసికొన జాలకున్నాను. నాకు శాంతి సైతము లభింపకున్నది. అందుచేత ఓ దేవేశ! ఓ జగన్నివాసా! మీరు ప్రసన్నులు కండు. (11/24–25)

మా వైపున గల ముఖ్యమగు యోధాగ్రేసరులు మరియు భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు గూడా మీ నోటిలో ప్రవేశించుచున్నారు. వారి పక్షమునకు చెందిన రాజుల సమూహములతో సహితముగా ధృతరాష్ట్రుని కుమారులందరును కరాళ కోరలతో భయంకరమైన మీ ముఖములందు అతివేగముగ ప్రవేశించుచున్నారు. వారిలో కొందరు ముక్కలు ముక్కలైన తలలతో బాటు మీదంతముల సందులలో చిక్కుకొని కనిపించుచున్నారు. (11/26-27)

నదులలోని జల ప్రవాహము సముద్రమున కభిముఖముగ ప్రవహించురీతిగా మనుష్యులలో గొప్ప మహాశూర వీరులగు భీష్మద్రోణాదులు అందరును ప్రజ్వలించుచున్న మీ ముఖము లందు ప్రవేశించుచున్నారు. మిడుతలు తమ నాశనము కొరకై అగ్నియందు ప్రవేశించుచున్న చందమున ఈ జనులెల్లరు మీ ముఖమునందు ప్రవేశించుచున్నారు. మీరు కూడా మండుచున్న నోళ్ళతో అందరిని భుజింపుచూ ఏకధాటిగా నాకుచున్నారు. ఉగ్రమైన మీ తేజస్సు జగత్తునంతయు తపింప జేయుచున్నది. (11/28-29-30)

ఉగ్రరూపము కలిగిన తమరెవరో దయచేసి తెలుపుడు.

ఓ దేవ శ్రేష్ఠా! మీకు నమస్కారము. తమరు ప్రసన్నులు కండు. ఆదిరూపుడవగు మిమ్ములను నేను తత్త్వముతో తెలుసుకొన గోరుచున్నాను. ఏలయన, మీ ప్రవృత్తి ఏమిటో? నేను తెలియకున్నాను. (11/31)

భగవానుడిట్లు తెలిపెను - ఓయీ! వినుము! సంపూర్ణ జగత్తును సంహారము జేయుటకై నేను విజృంభించిన కాలుడను.

ఇచటికి తమరు ఏల వచ్చితిరి?

నేను సర్వమును సంహారము జేయుట కేతెంచితిని.

ఇచట మీ ద్వారా ఎవరేని రక్షింప బడెదరా? లేదా?

మీ ప్రతిపక్షము నందు నిలిచిన యోధులందరును, నీవు యుద్ధము జేయకపోయినను జీవించి యుండ జాలరు. అందువలన నీవు యుద్ధమునకై లేచినిలువుము. యశస్సును గడించుము. శత్రువులందరిని జయించి రాజ్యమును అనుభవింపుము. వీరందరును ఇంతకు ముందే నా చేత సంహరింప బడినారు.

అయినచో నాకు యుద్ధముతో పని ఏమిటి?

నీవు కేవలము నిమిత్తమాత్రుడవగుము. (11/32-33)

కాని మహాప్రభో! భీష్ముడు, ద్రోణుడు, జయద్రథుడు, కర్ణుడు మొదలగువారిపై విజయమెట్లు లభించును.

భీష్మ, ద్రోణాదుల వంటి ఇంకా ఇతర వీరులెందరో నా చేత సంహరింప బడినారు. కావున నీవు భయము చెందకుము. యుద్ధము జేయుము. యుద్ధమునందు నీవు శత్రువులను అందరినీ జయించగలవు. (11/34)

సంజయా! అటుపిమ్మట ఏమి జరిగెను?

సంజయుడిట్లు వివరించెను - భగవానుడు చెప్పిన మాటలు వినిన అర్జునుడు భయముతో వణకుచు, అంజలి ఘటించి, నమస్కరించెను. ఇంకనూ మిగుల భయభీతి నొందుచు మరల శ్రీకృష్ణభగవానునకు ప్రణమిల్లి, గద్గదస్వరముతో నిట్లనెను. (11/35)

సంజయా! అర్జునుడు ఏమి చెప్పెను?

అర్జునుడిట్లు స్తుతించెను - ఓ హృషీకేశా! మీనామము నుచ్చరించుట చేత సకల జగత్తు హర్షించుచు, అనురాగమును బొందుచున్నది. మీ నామ సంకీర్తనము వలన రాక్షసులు దశ దిశలకు పారిపోవుచున్నారు. సిద్ధ సంఘములు మీకు నమస్కరించుచున్నవి. ఇది యంతయు తగినట్లే యున్నది. (11/36)

ఇదంతా ఎందుకు తగియున్నది అర్జునా?

ఎందుకనగా - మీరు అనంతులు - అంతము లేనివారలు. సమస్తదేవతలకు ఈశ్వరులు. జగత్తునకు ఆధారస్వరూపులు. మీరు అక్షర స్వరూపులు. సత్తు, అసత్తు కూడా మీరే. దానికంటే పరమైనది కూడా మీరే. ఓ మహాత్మా! మీరు బ్రహ్మదేవునకే ఆదికర్తలు. గురువులకు కూడా గురువులైన మీకు ఎవ్వరు? ఏల నమస్కరింప కుందురు? (11/37)

మీరే ఆదిదేవులు, పురాణపురుషులు. ఈ విశ్వమునకు తమరే పరమ ఆధారస్వరూపులు. సర్వము తెలియువారు, తెలియదగినవారు మీరే. సర్వమునకు ప్రధాన గంతవ్యస్థానము (చేర దగిన చోటు) తమరే అయి

యున్నారు. ఓ అనంతరూపా! ఈ లోకమంతయు మీతో నిండియున్నది. (11/38)

వాయువు, యముడు, అగ్ని, వరుణుడు, చంద్రుడు, ప్రజాపతి (బ్రహ్మదేవుడు) ప్రపితామహాలు (బ్రహ్మదేవుని జనకులు) మీరే అయియున్నారు. అందుచలన మీకు వేయి సార్లు నమస్కరించుచున్నాను. మాటి మాటికి నమస్కరించుచున్నాను. ముందు నుండి, వెనక నుండి, అన్ని వైపులనుండి మీకు నమస్కరించుచున్నాను. సర్వస్వమూమీరే. జగత్తునందంతటా మీరే వ్యాపించి యున్నారు. (11/39-40)

ఓ పరమేశ్వరా! ఇలాంటి మీ మహిమను తెలియక, నేను మిమ్ములను స్నేహితునిగ భావించి, ఓ కృష్ణా! ఓ మిత్రుడా! ఓ యాదవుడా! యని పొరబాటుగ లేక ప్రేమతో పిలిచితిని. మరియు విహార, శయన, ఆసన, భోజనాది వేళలందు తాము ఒంటరిగా నున్నప్పుడు, మిత్రుల ముందు, ఇంటివారి యెదుట వినోదముతో నేను మిమ్ము పరిహాసముతో అవమానించితిని. ఇట్టి నా యపరాధమును క్షమింపుమని మిమ్ములను నేను వేడుకొనుచున్నాను. (11/41-42)

ఈ చరాచర జగత్తునకు మీరు తండ్రులు, పూజ్యులు, గురువులకే గురువులు. అనుపమ ప్రభావశాలియగు ఓ భగవంతుడా! ఈ మూడు లోకములందు మీకు సాటి ఎవ్వరూ లేరు. ఇక మీకంటే అధికుడు ఎట్లుండగలడు? కావున స్తుతింపదగిన వాడవగు నీకు నేను దండప్రణామము నాచరించి ప్రసన్నుడవగుటకు వేడుకొనుచున్నాను. తండ్రి తన తనయుని, స్నేహితుడు తన స్నేహితుని, భర్త తన భార్య యొక్క అపరాధములను సహించునట్లుగా మీరు నా యపరాధములను మన్నింపుడు. (11/43-44)

సరే! మంచిది. ఇంకనూ నీవేమి కోరుదువు?

ఇట్టి అపూర్వమగు రూపమును చూచి నేను హర్షించుచున్నాను. భయముచే నామనస్సు వ్యాకులత జెందుచున్నది. కనుక ఓ దేవేశా! ఓ జగన్నివాసా! మీరు ప్రసన్నులు కండు. శిరముపై మకుటము ధరించి, చేతులలో శంఖ, చక్ర, గదా, పద్మములు ధరించెడు మీ దేవరూపము (చతుర్భుజ విష్ణురూపము)ను జూపింపుము. నేను ఆ రూపమునే చూడగోరుచున్నాను. ఓ సహస్రబాహూ! ఓ విశ్వమూర్తీ! మీరు మీ చతుర్భుజ రూపముతోనే నాకు దర్శనము నొసగుము. (11/45-46)

శ్రీభగవానుడిట్లనెను - సోదరా! నేను మిగుల ప్రసన్నుడనై నా సామర్థ్యముచే తేజోమయము, అన్నింటికీ ఆదియగు, అనంత విశ్వరూపమును నీకు చూపితిని. ఈ రూపమును ఇంతకు ముందు నీవు తప్ప మరెవ్వరూ దర్శించి యుండలేదు. (11/47)

మానవుడు తన (పురుషార్థము) ప్రయత్నము ద్వారా నైతే చూడగలడు కదా భగవన్?

లేదు! మానవలోకమున నీవంటి అనుగ్రహ పాత్రులకు తప్ప వేదాధ్యయనముచేతను, దానము చేతను, ఘోరమైన తపస్సు చేతను, గొప్ప అనుష్ఠానముల చేతను, ఈ విధమైన విశ్వరూపమును వేరెవ్వరు దర్శింపజాలరు. (11/48)

కాని ఓ భగవన్! భయము నొందుచున్న నేనేమి చేయుదును?

మిత్రమా! ఈ విధమైన నా ఘోరమగు రూపమును గాంచి నీవు వ్యాకులత నొందవలదు. నీలో మూఢభావమునకు తావివ్వవలదు. ఇప్పుడు నీవు భయమును వీడి, ప్రసన్నచిత్తము గలవాడవై మరల నా విష్ణురూపమును దర్శింపుము. (11/49)

అటుపిమ్మట భగవానుడు ఏ రూపమును జూపించెను సంజయా?

సంజయుడిట్లనెను - ఈ విధముగా తెల్పిన వాసుదేవ భగవానుడు అర్జుననకు తన చతుర్భుజరూపమును జూపించెను. తిరిగి సౌమ్యముగ నుండెడు ద్విభుజ రూపుడై భయభీతుడగు అర్జునుని ఓదార్చెను. (11/50)

అర్జునా! ఇక నీ భయము తొలగిపోయినదా?

అర్జునుడిట్లు తెలిపెను - ఓ జనార్దనా! మీ ఈ ప్రశాంతమైన మానవ రూపమును గాంచి నేను యిప్పుడు స్థిరచిత్తుడనైతిని. నా సహజ స్థితిని బొందితిని. (11/51)

శ్రీభగవానుడిట్లనెను - నీవు జూచిన నా చతుర్భుజరూపమును దర్శించుట మిక్కిలి దుర్లభమైనది. దేవతలు కూడా ఈ రూపమును జూచుటకై సదా ఉవ్విళ్ళూరుచుండెదరు. నీవు నన్ను చూపినట్లుగా, వేదములచే, తపస్సుచే, దానముచే, యజ్ఞముచేనయినను నేను చూడశక్యుడనుగాను. (11/52-53)

అయినచో, మిమ్ము దర్శించుటెట్లు?

ఇట్టి చతుర్భుజ రూపము గల నేను అనన్యభక్తితో మాత్రమే చూడశక్యమైనవాడను. చూచుట వరకే కాదు, మీదు మిక్కిలి తత్త్వముచే యథార్థమెరుంగుటకు, పొంద గలుగుటకు కూడా శక్యమైన వాడను. (11/54)

ప్రభూ! ఆ అనన్యభక్తి యెట్టిది?

సర్వకర్మలను నా కొరకే జేయుట, నా భక్తుడగుట, నా పరాయణుడగుట, సంసారమునందు ఆసక్తి రహితుడై యుండుట, ఏ ప్రాణి యందు కూడా వైరభావము లేకుండుట - అనునిట్టి భక్తి యుక్తుడైన భక్తుడు నన్నే పొందుచున్నాడు. (11/55)

'విశ్వరూప దర్శన యోగము'
అనెడు
పదునొకండవ అధ్యాయము ముగిసెను.

|| ఓం శ్రీ పరమాత్మనే నమః ||

పన్నెండవ అధ్యాయము - భక్తియోగము

అర్జున ఉవాచ

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే |
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః || 1 ||

శ్రీ భగవానువాచ

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే |
శ్రద్ధయా పరయోపేతాః తే మే యుక్తతమా మతాః || 2 ||

యే త్వక్షరమనిర్దేశ్యమ్ అవ్యక్తం పర్యుపాసతే |
సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్ || 3 ||

సంనియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః |
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః || 4 ||

క్లేశోఽధికతరస్తేషామ్ అవ్యక్తాసక్తచేతసామ్ |
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే || 5 ||

యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః |
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే || 6 ||

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ |
భవామి నచిరాత్ పార్థ మయ్యావేశితచేతసామ్ || 7 ||

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ |
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః || 8 ||

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ |
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ || 9 ||

అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ |
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి || 10 ||

అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥ 11 ॥

శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరమ్ ॥ 12 ॥

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥ 13 ॥

సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిః యో మద్భక్తస్స మే ప్రియః ॥ 14 ॥

యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైః ముక్తో యః స చ మే ప్రియః ॥ 15 ॥

అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యథః ।
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥ 16 ॥

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥ 17 ॥

సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః ।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః ॥ 18 ॥

తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్ ।
అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియో నరః ॥ 19 ॥

యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥ 20 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
భక్తియోగో నామ ద్వాదశోఽధ్యాయః ॥౧౨॥

|| ఓం శ్రీ పరమాత్మనే నమః ||

పన్నెండవ అధ్యాయము

అర్జునుడిట్లనెను - ఇప్పుడు తమరు తెల్పిన విధముగా భజించెడు భక్తులు కొందరు గలరు. మరికొందరు మీ అవ్యక్తరూపమును ఉపాసించువారు గలరు. కావున ఆ రెండు తెరగుల ఉపాసకులలో శ్రేష్ఠమైన వారుయెవరు? (12/1)

భగవానుడిట్లనెను - నా యందు మనసు నుంచి మిక్కిలి శ్రద్ధాయుతులై నిత్య నిరంతరము నన్ను ఉపాసించెడు వారినే నేను సర్వశ్రేష్ఠులుగా నెంచుదును. (12/2)

కాని అవ్యక్తము నుపాసించెడు వారిని?

సర్వత్ర సమబుద్ధి గలవారై, ప్రాణులకు మేలు చేకూర్చుటలో మునిగి యుండునట్టి* పురుషుడు ఇంద్రియములను నిగ్రహించి, సర్వత్రా పరిపూర్ణుడై, అచింత్యమగు, కూటస్థమగు, అచలమైన, అనిర్దేశ్యమైన అవ్యక్తమగు, అక్షరమును ఉపాసించువారలు కూడా నన్నే పొందెదరు. (12/3,4)

అయినచో, కృష్ణా! నిన్ను భజించువారలు శ్రేష్ఠులెట్లయ్యెదరు?

అర్జునా!-అవ్యక్తమునందు ఆసక్త చిత్తముగల పురుషులు నా అవ్యక్త స్వరూపమునుపాసించెదరు. వారికి అధిక శ్రమ కలుగును. ఏలనన, దేహాభిమానులకు అవ్యక్తమార్గము అతికష్టముతో సాధ్యమగును. కాని సంపూర్ణ కర్మలను నాయందే సమర్పించి, నా పరాయణులైన వారలు అనన్యభావముతో నన్ను ధ్యానించుచు, నన్ను ఉపాసించెదరు. ఇట్లు నాయందే చిత్తము నిల్పిన భక్తులను నేను స్వయముగా మృత్యురూపమగు సంసార సాగరము నుండి అతి శీఘ్రముగ ఉద్ధరించెదను. (12/5–7)

నేను అనన్యభక్తుడ నెట్లగుదును?

అర్జునా! నాలోనే నీ మనస్సు నిల్పుము. నాయందే నీ బుద్ధి నుంచుము. ఈ విధంగా మనస్సును, బుద్ధిని నాయందు నిల్పిన పిదప

---

* ప్రాణిమాత్రమునకు హితమొనర్చుటలో, తన స్త్రీ పుత్రపరివారమునకు హితమొనర్చుటలో జ్ఞానయోగికి కించిత్తు గూడా వ్యత్యాసముండకూడదు. అప్పుడే ఆ జ్ఞాన యోగికి తత్త్వజ్ఞానము కలుగును.

నీవు నాలోనే వసింతువు. ఒకవేళ నీవు నీ మనస్సును, బుద్ధిని నాయందు స్థిరముగా నుంచుటలో అసమర్థుడ వగుదువేని అభ్యాసయోగము ద్వారా నన్ను పొందగోరుము. ఒకవేళ అభ్యాసయోగము నందు కూడా నీవు అసమర్థుడ వగుచో, నా కొరకు కర్మచేయుటకు పరాయణుడవు కమ్ము. దీనితో కూడా నీవు సిద్ధిని పొందగలవు. బహుశానీవు నా కొరకు కర్మచేయుట యందు కూడా అసమర్థుడవగుదువేని, నా భక్తి యోగము నాశ్రయించి సర్వకర్మల ఫలమును (ఫలాసక్తిని) త్యాగమొనర్చుము. (12/8–11)

కృష్ణా! ఇట్టి ప్రక్రియ ద్వారా మీయోగము నాశ్రయించి కర్మఫలమును త్యజించుట నాలుగవదిగా తెల్పబడిన కారణమున నికృష్టమైన సాధనమగును కదా?

కాదు, పార్థా! కాదు, యోగ (సమతా) రహితమైన అభ్యాసమునకంటే శాస్త్రీయజ్ఞానము శ్రేష్ఠమైనది. యోగరహితమగు జ్ఞానము కంటే ధ్యానము శ్రేష్ఠమైనది. యోగ రహిత ధ్యానమున కంటే నా యోగము నాశ్రయించి కర్మఫలమును త్యజించుట శ్రేష్ఠము. ఏలయన, త్యాగము వలన తత్క్షణమే శాంతి లభించును. (12/12)

భగవన్! పైన చెల్పిన నాలుగు విధములగు సాధనములలో ఏదేని ఒకే ఒక సాధనతో నిన్ను పొందినట్టి సిద్ధుడగు భక్తుని లక్షణములెట్టివి? అనగా అతని యందు ఏ, ఏ గుణము లుండును?

అర్జునా! అతనికి ఏ ప్రాణి యెడల కూడా ద్వేషముండదు. అంతేగాక అతనికి సకల భూతములతోడ స్నేహము, ప్రేమ యుండును. దయను గలిగి యుండును. అతడు అహంకారమమకార రహితుడై, క్షమాశీలుడై సుఖదుఃఖముల ప్రాప్తియందు సమత్వము గలవాడై యుండును. అతడు అన్నిపరిస్థితులలోను నిరంతరము సంతుష్టుడై యుండును. శరీరము, ఇంద్రియములు ఆతనివశము నందుండును. అతని మనస్సు, బుద్ధి నాకే అర్పింప బడియుండును. ఈ విధంగా దృఢమైన నిశ్చయము గల భక్తుడు నాకు ప్రియమైనవాడు. (12/13–14)

అయ్యా! ఇంకెవరు నీకు ప్రియమైనవారు?

కుంతీపుత్రా! తన వలన ఇతరులకు ఉద్వేగము కలుగకుండ, ఇతరుల వలన తాను ఉద్వేగ పడకుండా, హర్షము, ఈర్ష్య, భయము, ఉద్వేగములు లేని వాడగు భక్తుడు నాకు ప్రియుడు. (12/15)

ప్రభూ! ఇంకనూ నీకు ప్రియమైన వారెవరు?

పార్థా! తనకొరకు ఎలాంటి వస్తువును కాని, వ్యక్తిని కాని కోరకుండా, అంతర్బాహ్యములందు పవిత్రముగ నుందువాడు, ఏ పని నిమిత్తమై తాను ఇచటకేతెంచెనో, అట్టి పనిని ముగించుకొను నట్టి దక్షత గలవాడు, జగత్తునుండి ఉపరతిని పొంది, ప్రశాంతచిత్తము గలవాడు, భోగానుభవములకై కర్మలనాచరించని భక్తుడు నాకు ప్రియుడు. (12/16)

కృష్ణా! ఇంకనూ ఎవరు ప్రియమైన వారు?

అనుకూలత లభించినప్పుడు హర్షించనివాడు, ప్రతికూలత ప్రాప్తించిన ప్పుడు ద్వేషింపనివాడు, దుఃఖదాయకమగు పరిస్థితిలో శోకించనివాడు, సుఖదాయకమగు పరిస్థితిని కోరనివాడు - ఈ విధంగా అనుకూల - ప్రతికూలములందు రాగద్వేషములను త్యజించునట్టి భక్తుడు నాకు ప్రియుడు. (12/17)

మరింకనూ ప్రియమైన వారెవరు ప్రభూ?

శత్రు, మిత్రులయందు, మానావమానములయందు, అనుకూల ప్రతి కూలములందు, సుఖదుఃఖములందు సమత్వము కలిగి యుండువాడు, ప్రాపంచిక ఆసక్తి లేనివాడు, నిందాస్తుతులను సమానముగ నెంచువాడు, ఏ విధంగానైనా కూడా శరీర నిర్వహణలో సంతుష్టుడై యుండువాడు, మననశీలుడై, నివాస స్థానము నందు, శరీరము నందు కూడా మమత, ఆసక్తి లేనివాడై యుండునట్టి స్థిరబుద్ధి గలిగిన భక్తుడు నాకు ప్రియమైనవాడు. (12/18-19)

ఇప్పటి వరకు మీరు మీకు ప్రియమైన ఐదుగురు సిద్ధ భక్తులను గూర్చి తెలిపితిరి. ఇక మీకు అత్యంత ప్రియమైన వారెవరు?

అర్జునా! శ్రద్ధాప్రేమ పూర్వకముగ నా పరాయణులైనవారు, ఇప్పుడే చెప్పబడిన సిద్ధభక్తుల లక్షణ (గుణ)ముల యందు ఇష్టము గలిగినట్టి సాధక భక్తులు నాకు అత్యంత ప్రియమైనవారని తెలియుము.

'భక్తి యోగము'

అనెడు

పన్నెండవ అధ్యాయము ముగిసెను.

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదుమూడవ అధ్యాయము

శ్రీభగవానువాచ

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥ 1 ॥

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోః జ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ ॥ 2 ॥

తత్ క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥ 3 ॥

ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥ 4 ॥

మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ ।
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః ॥ 5 ॥*

ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్ ॥ 6 ॥

అమానిత్వమదంభిత్వమ్ అహింసా క్షాంతిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥ 7 ॥

ఇంద్రియార్థేషు వైరాగ్యమ్ అనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్ ॥ 8 ॥

అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమ్ ఇష్టానిష్టోపపత్తిషు ॥ 9 ॥

మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ।
వివిక్తదేశసేవిత్వమ్ అరతిర్జనసంసది ॥ 10 ॥

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతద్ జ్ఞానమితి ప్రోక్తమ్ అజ్ఞానం యదతోఽన్యథా ॥ 11 ॥

జ్ఞేయం యత్తత్ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వామృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥ 12 ॥

సర్వతః పాణిపాదం తత్ సర్వతోఽక్షిశిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥ 13 ॥

సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥ 14 ॥

బహిరంతశ్చ భూతానామ్ అచరం చరమేవ చ।
సూక్ష్మత్వాత్ తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్ ॥ 15 ॥*

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తజ్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥ 16 ॥

జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥ 17 ॥

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥ 18 ॥

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥ 19 ॥

కార్యకరణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥ 20 ॥

పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు ॥ 21 ॥

ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥ 22 ॥

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥ 23 ॥

ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥ 24 ॥

అన్యే త్వేవమజానంతః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే ।
తేఽపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥ 25 ॥

యావత్సంజాయతే కించిత్ సత్త్వం స్థావరజంగమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ తద్విద్ధి భరతర్షభ ॥ 26 ॥

సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి ॥ 27 ॥

సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్ ॥ 28 ॥

ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాత్మానమ్ అకర్తారం స పశ్యతి ॥ 29 ॥

యదా భూతపృథగ్భావమ్ ఏకస్థమనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥ 30 ॥

అనాదిత్వాన్నిర్గుణత్వాత్ పరమాత్మాయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే ॥ 31 ॥

యథా సర్వగతం సౌక్ష్మ్యాత్ అకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥ 32 ॥

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥ 33 ॥

క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమ్ అంతరం జ్ఞానచక్షుషా ।
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాంతి తే పరమ్ ॥ 34 ॥

ఓం తత్సదితి శ్రీభగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగో నామ త్రయోదశోఽధ్యాయః ॥౧౩॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదుమూడవ అధ్యాయము

కేశవా! నిన్ను ఉపాసించెడు వారలు నీకు అత్యంత ప్రియముగా నుండెదరు; కాని నిర్గుణ నిరాకారమునుపాసించెడు వారలు ఎట్లుండెదరు?

అర్జునా! వారు వివేకవంతులై యుండెదరు.

ప్రభూ! వివేకము దేనిదై యుండును?

పార్థా! క్షేత్రక్షేత్రజ్ఞులది. ఇదంతా (ఇదమ్ - ఇది - ఈ రూపం)తో చెప్పబడునట్టి శరీరమే క్షేత్రము. ఈ క్షేత్రము (శరీరము) నెరిగిన వాడు క్షేత్రజ్ఞుడు (శరీరి) యనబడును. (13/1)

ఆ క్షేత్రజ్ఞుని స్వరూప మెట్టిది?

కౌంతేయా! అన్ని క్షేత్రము (శరీరము) లందు క్షేత్రజ్ఞుని (శరీరి) రూపముతో నేను వున్నానని తెలియుము.* (13/2)

---

* ఇచట 'అన్ని క్షేత్రములలో గల క్షేత్రజ్ఞునిగా నన్ను తెలియుము.' అని చెప్పుటలో గల తాత్పర్యమేమన, శ॰ శరీరము ప్రకృతి గత అంశము అందుచేత నీవు వీరి పట్ల పూర్తిగా విముఖుడవుకమ్ము. నీవు నా అంశమే కనుక నీవు నా సమ్ముఖుడవు గమ్ము. రెండవ సారాంశమేమన. నీవు క్షేత్రము (శరీరము)తో ఏకత్వము స్వీకరించిన చోటనే, నాతో ఏకత్వమును స్వీకరింపుము. ఏలననగా, నీకు శరీరముతో ఏకత్వము లేదు. నాతోనే నీకు స్వతఃసిద్ధ ఏకత్వము గలదు అని దీనిని నీవు ఎరుగుము.

భగవన్! ఇట్లు తెలియుట యనగానేమి?

క్షేత్రము వేరు, క్షేత్రజ్ఞుడు వేరు – అని దీనిని బాగుగా తెలియుటయే జ్ఞానమని నామతము. అనగా క్షేత్రమునకు, జగత్తునకు ఏకత్వము గలదు. అటులే క్షేత్రజ్ఞునకు నాతో ఏకత్వము గలదు – అనుదీనిని లెస్సగా అనుభవించుటయే జ్ఞానమని నా అభిప్రాయము. (13/2)

క్షేత్ర, క్షేత్రజ్ఞుల జ్ఞానమునకై ఏ విషయము తెలియవలసి యుండును?

ఆరు సంగతులు తెలియుట అవసరము. క్షేత్రమును గూర్చి నాలుగు, క్షేత్రజ్ఞుని గూర్చి రెండు. ఆక్షేత్రము ఏది, ఎట్లున్నది, ఏ వికారములు గలది, దేనిద్వారా జన్మించినది, అటులే ఆ క్షేత్రజ్ఞుడెవరు, ఎట్టి ప్రభావము గలవాడు – ఈ వివరములన్నీ నా నుండి నీవు సంక్షిప్తముగ వినుము. (13/3)

దీని విస్తారము ఎచట లభింప గలదు?

ఋషులద్వారా, వేదఋక్కులద్వారా యుక్తియుక్తమగు బ్రహ్మసూత్రముల ద్వారా ఇయ్యది విస్తారముగ చెప్పబడినది. (13/4)

క్షేత్రమనగా నేమి?

పంచమహాభూతములు, అహంకారము, బుద్ధి, ప్రకృతి, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, మనస్సు ఒకటి, యింద్రియ విషయములైదు, వెరసి ఇరువది నాలుగు తత్త్వములతో కూడినది క్షేత్రము. (13/5)

ఆ క్షేత్రము యొక్క వికారము లెవ్వి?

ఇచ్ఛా, ద్వేషము, సుఖము, దుఃఖము, శరీరము, చేతనత్వము (జీవనశక్తి) ధృతి (ధారణాశక్తి) అనునీ సప్త వికారములతో కూడిన క్షేత్రమును సంక్షిప్తముగ నేను తెలిపితిని. (13/6)

భగవన్! వికార సహితమగు క్షేత్రము ఇదంతము - (ఈ రూపము)తో నెట్లు గోచరించును?

1. తమ శ్రేష్ఠత్వముపై అభిమానము లేకుండుట.
2. తనలో డాంబికత్వము లేకుండుట.
3. మనో వాక్కాయములతో ఎవరికీ కించిత్తు కూడా కష్టమును కల్గింపకుండుట.

4. క్షమను కలిగి యుండుట.
5. శరీరము, మనస్సు, వాక్కులలో సరళత్వము.
6. జ్ఞాన సంపాదనకై గురువు వద్దకు వెళ్ళి అతనికి సేవా శుశ్రూషల జేయుట.
7. శరీరము యొక్క, అంతఃకరణము యొక్క శుచిత్వమును కలిగియుండుట.
8. సాధనలో అఖండమగు దృఢత్వమును వహించుట.
9. మనో నిగ్రహము.
10. ఇంద్రియవిషయ భోగములందు వైరాగ్యము.
11. అహంకారములేకుండుట
12. వైరాగ్యమునకై జనన, మరణ, వృద్ధావస్థలను, రోగములందు దుఃఖ రూపమగు దోషముల కారణములను పరిశీలించుట.
13. ఆసక్తిరహితముగ నుండుట.
14. స్త్రీ పుత్ర గృహాదులందు నిమగ్నము గాకుండ నుండుట.
15. అనుకూల ప్రతికూలముల ప్రాప్తియందు సదా సమముగా నుండుట.
16. సంసారము నుండి ఉపరతి మరియు నాయందు అనన్యయోగముతో అవ్యభిచారిణి భక్తిని కలిగియుండుట.
17. ఏకాంత ప్రదేశమున నుండెడు స్వభావమును కలిగియుండుట.
18. జనసముదాయము నందు ప్రీతి లేకుండుట.
19. పరమాత్మ అస్తిత్వమును నిరంతరము మననము చేయుట.
20. పరమాత్మను సర్వత్రా దర్శించుట.

ఇట్టి ఇరువది సాధనములతో శరీరము "ఇదం" అను భావంతో గోచరించుచుండును. శరీరమును 'ఇది' యని చూచుట యే జ్ఞానము, దానిని తన స్వరూపముగా చూచుటయే అజ్ఞానము. (13/7-11)

క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞానముతో లభించెడు తత్త్వమేమిటి?

జ్ఞేయ తత్త్వము. దేనిని తెలియుట వలన అమరత్వము లభించునో, అట్టి జ్ఞేయ తత్త్వమును నేను చెప్పెదను. (13/12)

ఆ తత్త్వ స్వరూప మేమిటి?

అది ఆద్యంత రహితము. అదియే పరబ్రహ్మము. అది 'సత్' కాని

చెప్పజాలము అటులే 'అసత్' అని కూడా చెప్పజాలము.* (13/12)

అయినను అది ఎట్లున్నది ప్రభూ?

అర్జునా! అది అంతటా చేతులు, కాళ్ళు గలదిగా, సర్వత్రా నేత్రములు, శిరస్సులు, ముఖములను గలదిగా, అంతటా చెవులు గలదిగా నున్నది. అది అంతటా వ్యాపించి యున్నది. అది సకలేంద్రియములతో రహితమైనది; సంపూర్ణ ఇంద్రియముల విషయములను ప్రకాశింప జేయునది, ఆసక్తి రహితమైనది, సంపూర్ణ జగత్తును భరించునది, పోషించునది. అంతేగాక, అది గుణ రహితమై యుండి; గుణముల భోక్తయై యున్నది.(13/13-14)

ఒకే తత్త్వమునందు పరస్పర విరోధ లక్షణము లెట్లుండును?

అనేక విరోధభావములు ఆ ఒక్కదానిలోనే ఇమిడిపోవును. యిక దానిలో విరోధమే ఉండదు; ఏలయన, స్థావరజంగమాది సకల ప్రాణుల వెలుపల కూడా అదే ఉన్నది; లోపలకూడా అదియే యున్నది. చరాచర ప్రాణుల రూపములో కూడా అదే ఉన్నది అనగా అది గాకుండా వేరొక సత్తాయే లేదు. దూరములో అతి దూరమై యున్నది యిక దగ్గరలో మిక్కిలి దగ్గరగా కూడా అదే ఉన్నది.** అది అత్యంత సూక్ష్మమనుట

---

* ఆ తత్త్వమును సత్-అసత్ అని చెప్పలేము. కారణమేమన, అసత్ భావన (సత్తా) లేకుండా 'సత్' శబ్దము ప్రయోగింపబడదు. 'అసత్' అసలే ఉండదు. అందుచేత ఆ తత్త్వమును 'సత్' అని కూడా చెప్పలేము. ఆ పరమాత్మ తత్త్వము ఎప్పుడునూ అభావముగునది కాదు, అందువలన దాని 'అసత్' అని కూడా చెప్ప జాలము. కనుక ఆ తత్త్వమునందు సత్ – అసత్ శబ్దముల అనగా వాక్ ప్రవృత్తి కలుగనే కలుగనటువంటి నిరపేక్షమైనది పరమాత్మతత్త్వము అని తాత్పర్యము.

** దూరము, సమీపము మూడు విధములుగా నుండును – దేశకృతము, కాలకృతము, వస్తుకృతము. దేశముద్వారా – దూరాతి దూరముగను; సమీపమునందలి సమీపమైన (ప్ర)దేశము నందు కూడా అదియే కలదు. కాలము ద్వారా – మున్ముందుగా అదియే యుండెను. పూర్తి చివరగా కూడా అదే ఉండును. ఇప్పుడు కూడా అదియే ఉన్నది. వస్తువుద్వారా – వస్తువులన్నింటికంటే ముందుగా కూడా అదే ఉన్నది. చివర కూడా ఉన్నది. వస్తువుల రూపములో కూడా అదియే ఉన్నది. అందువలన అది అతిదూరముగను, మిక్కిలి సమీపముగను ఉన్నది. ఈ శ్లోక విషయమును బాగుగా నెరిగిన మీదట, దీని భావమును మననము చేసిన పిమ్మట మనిషి ఏ వ్యవహారములో నున్నాసరే, ఏకాంతములో నున్నాసరే, ఎలాంటి పరిశ్రమ, కృషి చేయకుండానే దీని భావము యొక్క జాగృతి అతనిలో సహజముగనే నిలిచి ఉండును. ఈ శ్లోకము ఈ ప్రకరణమునకు సారము వంటిది.

చేత అవిజ్ఞేయము అనగా ఇంద్రియములకు, అంతఃకరణమునకు విషయము కాదు. అందువలన దానిలో విరోధమే లేదు. (13/15)

భగవన్! దానిలో ఏల విరోధము లేదు?

అది విభాగరహిత మగుతూ కూడా అనేక విభాగములు గల ప్రాణుల (వస్తువుల)లో విభక్తమైనట్లుగా నున్నది. ప్రాణులనన్నింటికిని ఉత్పత్తి, స్థితి, సంహార రూపమైనది కూడా అదియే. దానిని తెలియవలయును. (13/16)

దానినెట్లు తెలియ వలెను?

ఇంద్రియములు, మనస్సు, బుద్ధి మొదలగునవన్నియు; వాని ద్వారా కలిగెడు జ్ఞానమంతయు, దాని ద్వారానే ప్రకాశితమగును. కనుక అది సంపూర్ణ జ్యోతులకు (జ్ఞానములకు) జ్యోతి (ప్రకాశకము) వంటిది. దాని యందు అజ్ఞానము ఎంత మాత్రము లేదు. అది జ్ఞాన స్వరూపము. తెలియదగినది కూడా నదియే. జ్ఞానమువల్లనే (తెలిసినంతలోనే) అది పొందబడును. అనగా జ్ఞానము వినా దానిని తెలియుటకు వేరొండు ఉపాయములేదు. అందరి హృదయములలో అది విరాజిల్లుచున్నది.(13/17)

ఇంకనూ ఏమేమి తెలియువలెను. దాని తెలియు మాహాత్మ్యమేమి?

క్షేత్రము, జ్ఞానము, జ్ఞేయము ఈ మూడింటిని తెలియాలి. ఈ మూడింటిని బాగుగా నెఱిగిన నాభక్తుడు నా భావమును పొందగలుగును అనగా - 'వాసుదేవస్సర్వమ్' అను తత్త్వప్రాప్తి నొందును. (13/18)

ఇప్పుడే మీరు భక్తునికొరకై క్షేత్రము, జ్ఞానము, (జ్ఞాన ప్రాప్తికైన సాధనము) జ్ఞేయతత్త్వమును వర్ణించితిరి. జ్ఞానమార్గమును మాత్రమే కోరుకొనుసాధకుడు, తప్పకుండా తెలియవలసినదేమిటి?

ప్రకృతి, పురుషుల వివేకము అతనికి తప్పక అవసరము. వీనిని వేరు వేరుగా తెలియాలి. ప్రకృతి, పురుషులు ఈ రెండును అనాదిగా నున్నవి.

ఈ రెండూ అనాది యైనచో, గుణ, వికారములతో కూడిన జగత్తు దేని వలన ఉత్పన్నమైనది?

ప్రకృతి వలన గుణములు, వికారములు జనించుచున్నవి. అయితే కార్యకరణముల ఉత్పన్నమునకు హేతువు ప్రకృతి యగుచున్నది.

ప్రభూ! పురుషుడు దేనికి హేతువగుచున్నాడు?

సుఖ, దుఃఖములను అనుభవించుటకు పురుషుడు కారణమగుచున్నాడు. (13/19-20)

పురుషుడు అనుభవించుటకు కారణముగా ఎప్పుడగును?

ప్రకృతి యందు స్థితుడగుటవల్లనే పురుషుడు గుణముల ననుభవించుచున్నాడు. ఇట్టి గుణముల యందు (సంగము) ఆసక్తి కలుగుట చేతనే మంచి-చెడు యోనులందు జన్మించును. (13/21)

ఓ మహానుభావా! ఆ పురుషుని స్వరూపము ఎట్టిది?

ఆ పురుషుడు - ప్రకృతి కార్యమగు శరీరముతో సంబంధము కలిగి యుండుటవలన ఉపద్రష్ట (చూచువాడు, సాక్షి)గా; దానితో కలిసిపోయి సమ్మతించుట చేత అనుమంతగా; తనను వాని భరణ, పోషణముల జేయువానిగా తలంచుటచే భర్తగా; వాని సంగముతో సుఖదుఃఖములను అనుభవించుటచే భోక్తగా; తనను వానికి యజమానిగా భావించుటచే మహేశ్వరునిగా అగుచున్నాడు. కాని అతడు వాస్తవముగా స్వరూపముతో 'పరమాత్మ' అనియే చెప్పబడుచున్నాడు. అంతేగాక, ఈ దేహమునందు ఉన్నప్పటికి కూడా అతడు దేహమునకు అతీతుడుగానే ఉండును.(13/22)

ఈ విధంగా ప్రకృతి, పురుషుల స్వరూపమును తెలియుటచే ఏమగును, భగవన్?

ఈ విధముగా గుణసహిత ప్రకృతిని, గుణరహిత పురుషుని చక్కగా తెలిసికొనిన మీదట అన్నివిధముల వ్యవహరింపుచు (విహిత కర్మలను ఆచరించుచు) కూడా అతడు తిరిగి జన్మింపడు. (13/23)

అట్టి పురుషుని తెలియుటకు ఇంకనూ ఏదేని ఉపాయమున్నదా?

లేకేమి, కొందరు ధ్యానయోగము ద్వారా; మరికొందరు సాంఖ్యయోగము ద్వారా, ఇంకొందరు కర్మయోగము ద్వారా తమంతట తామే, తమలోనే తమ (స్వ)స్వరూపమును తమద్వారా తెలియుదురు. (13/24)

ఇంకనూ ఏదేని సులభోపాయము కలదా?

ఉన్నది. ధ్యాన, యోగ, సాంఖ్య యోగాది సాధనముల నెరుగనివారు జీవన్ముక్తులగు మహాపురుషుల ఆజ్ఞాపరాయణులై వారు కూడా మృత్యువును దాటేదరు. అనగా ముక్తులగుదురు. (13/25)

వారలు మృత్యువును ఎట్లు దాటిపోయెదరు ప్రభూ?

అర్జునా! పుట్టుచున్న ప్రాణులన్నీ కూడా క్షేత్రక్షేత్రజ్ఞుల సంయోగము చేతనే పుట్టుచున్నవి. కాని క్షేత్రముతో తన సంబంధమును సమ్మతింపని వారలు మాత్రమే ముక్తులయ్యెదరు. (13/26)

ఈ (క్షేత్రక్షేత్రజ్ఞ) సంయోగమునుండి బయటపడుటకు మనుష్యుడు ఏమి చేయవలెను?

కౌంతేయా! ముఖ్యముగా చేయవలసినవి రెండు. స్వయముగా పరమాత్మ తత్త్వమును ఎఱుగుట, ప్రకృతి (శరీరము)తో సంబంధమును వదలుకొనుట.

తన స్వస్వరూపమునందు పరమేశ్వరుని చూచినవాడే నిజమైన ద్రష్ట, అనగా అతనికే వాస్తవముగా ఆత్మ(పరమాత్మ)తత్త్వము అనుభవములోనికి వచ్చును. ఆ పరమాత్మ నానారూపాత్మకమైన ఈ (విషమ) జగత్తున సమభావముతో స్థితుడైనవాడు, అనిత్యమైనవాటిలో నిత్యుడైనవాడు.

సర్వత్ర సమానముగా పరిపూర్ణుడైన పరమాత్మతో ఏకత్వము కలుగుటచే శరీరముతోగల తాదాత్మ్యము అభావమగును. అప్పుడు శరీరము నశించినను తాను నశించినట్లు అతడు భావింపడు. కనుక అతడు ఆత్మహంతకుడు కాడు. అతడు పరమగతిని (పరమాత్మను) పొందును. (13/27-28)

నీవు పరమాత్మ తత్త్వమును తెలిసికొను విషయమునైతే తెల్పితివి. కాని ప్రకృతి (శరీరము)తో సంబంధమును వదలుకొనుట ఎట్లో తెల్పుము ?

క్రియలన్నియును ప్రకృతి ద్వారా మాత్రమే జరుగును - అను జ్ఞానము కలిగినప్పుడు ఆతనిలో కర్తృత్వ భావము అడుగంటును. సమస్త ప్రాణుల వేర్వేఱు భావములు (శరీరములు) ఒకే ప్రకృతియందు స్థితమైనవిగాను, ప్రకృతి నుండియే ఉత్పన్నమైనవిగాను తెలిసినప్పుడు బ్రహ్మజ్ఞానము (బ్రహ్మప్రాప్తి) కలుగును. అప్పుడు ఆతనికి ప్రకృతితో ఎట్టి సంబంధమూ ఉండదు. (13/29-30)

అచ్యుతా! ఈ విధంగా ఎందుకు జరుగును?

కుంతీపుత్రా! అవినాశియగు పురుషుడు స్వయంగా అనాదియగుటచే, గుణరహితుడగుటచే శరీరము నందు ఉండి కూడా వాస్తవమునకు కర్తగా, భోక్తగా నుండడు. (13/31)

అతడు ఎట్లు భోక్త గాకుండును?

ఆకాశము అంతటా వ్యాపించి యుండి కూడా ఎప్పుడూ అంటకుండా నుండినట్లుగానే, పురుషుడు సర్వత్రా నిండియుండి కూడా ఎప్పుడునూ, దేనిలోనూ కించిన్మాత్రమైనను అంటుకొనక యుండును. (13/32)

హే భగవన్! మరి కర్తగా ఎట్లు గాకుండును?

సూర్యుడు ఒక్కడే సంపూర్ణవిశ్వమును ప్రకాశింప జేయుచున్నట్లుగా, క్షేత్రజ్ఞుడు, సంపూర్ణ క్షేత్రమును ప్రకాశింపజేయును. కాని అతడు ప్రకాశక మాత్రుడగును. ఈ విధంగా జ్ఞాననేత్రముల ద్వారా క్షేత్రక్షేత్రజ్ఞుల భేదమును* యథార్థముగా గ్రహించిన వారు; కార్య, కారణ (ప్రకృతి) సహితముగా సంపూర్ణజగత్తు నుండి తనను వేరుగా అనుభవించిన వారలు; పరమపదమును పొందెదరు. (13/33-34)

'క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము'
అనెడు
పదమూడవ అధ్యాయము ముగిసెను

★ ★ ★

* క్షేత్రమును జడము, వికారి, క్షణికము, నశ్వరమనియు; క్షేత్రజ్ఞుని చేతనుడు, అవికారి, నిత్యుడు, అవినాశియని తెలియుటయే వాని భేదమును తెలియుట యగును.

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునాల్గవ అధ్యాయము
గుణత్రయ విభాగయోగము

శ్రీభగవానువాచ

పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్ ।
యద్జ్ఞాత్వా మునయస్సర్వే పరాం సిద్ధిమితో గతాః ॥ 1 ॥

ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః ।
సర్గేఽపి నోపజాయంతే ప్రలయే న వ్యథంతి చ ॥ 2 ॥

మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్ ।
సంభవః సర్వభూతానాం తతో భవతి భారత ॥ 3 ॥

సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సంభవంతి యాః ।
తాసాం బ్రహ్మ మహద్యోనిః అహం బీజప్రదః పితా ॥ 4 ॥

సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః ।
నిబధ్నంతి మహాబాహో దేహే దేహినమవ్యయమ్ ॥ 5 ॥

తత్ర సత్త్వం నిర్మలత్వాత్ ప్రకాశకమనామయమ్ ।
సుఖసంగేన బధ్నాతి జ్ఞానసంగేన చానఘ ॥ 6 ॥

రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసంగసముద్భవమ్ ।
తన్నిబధ్నాతి కౌంతేయ కర్మసంగేన దేహినమ్ ॥ 7 ॥

తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్ ।
ప్రమాదాలస్యనిద్రాభిః తన్నిబధ్నాతి భారత ॥ 8 ॥

సత్త్వం సుఖే సంజయతి రజః కర్మణి భారత ।
జ్ఞానమావృత్య తు తమః ప్రమాదే సంజయత్యుత ॥ 9 ॥

రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత ।
రజః సత్త్వం తమశ్చైవ తమః సత్త్వం రజస్తథా ॥ 10 ॥

సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే ।
జ్ఞానం యదా తదా విద్యాత్ వివృద్ధం సత్త్వమిత్యుత ॥ 11 ॥

లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమః స్పృహా ।
రజస్యేతాని జాయంతే వివృద్ధే భరతర్షభ ॥ 12 ॥

అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ ।
తమస్యేతాని జాయంతే వివృద్ధే కురునందన ॥ 13 ॥

యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్ ।
తదోత్తమవిదాం లోకాన్ అమలాన్ ప్రతిపద్యతే ॥ 14 ॥

రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే ।
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే ॥ 15 ॥

కర్మణః సుకృతస్యాహుః సాత్త్వికం నిర్మలం ఫలమ్ ।
రజసస్తు ఫలం దుఃఖమ్ అజ్ఞానం తమసః ఫలమ్ ॥ 16 ॥

సత్త్వాత్ సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ ॥ 17 ॥

ఊర్ధ్వం గచ్ఛంతి సత్త్వస్థా మధ్యే తిష్ఠంతి రాజసాః ।
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛంతి తామసాః ॥ 18 ॥

నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి ।
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి ॥ 19 ॥

గుణానేతానతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్ ।
జన్మమృత్యుజరాదుఃఖైః విముక్తోఽమృతమశ్నుతే ॥ 20 ॥

కైర్లింగైః త్రీన్ గుణానేతాన్ అతీతో భవతి ప్రభో ।
కిమాచారః కథం చైతాన్ త్రీన్ గుణానతివర్తతే ॥ 21 ॥

శ్రీభగవానువాచ

ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాండవ ।
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి ॥ 22 ॥

ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే ।
గుణా వర్తంత ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే ॥ 23 ॥

సమదుఃఖసుఖః స్వస్థః సమలోష్టాశ్మకాంచనః ।
తుల్యప్రియాప్రియో ధీరః తుల్యనిందాత్మసంస్తుతిః ॥ 24 ॥

మానావమానయోస్తుల్యః తుల్యో మిత్రారిపక్షయోః ।
సర్వారంభపరిత్యాగీ గుణాతీతః స ఉచ్యతే ॥ 25 ॥

మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే ।
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే ॥ 26 ॥

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమ్ అమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ ॥ 27 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
గుణత్రయవిభాగయోగో నామ చతుర్దశోఽధ్యాయః ॥౧౪॥

★ ★ ★

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

పదునాల్గవ అధ్యాయము

శ్రీ భగవానుడిట్లు చెప్పెను – మననశీలురగు పురుషులందరు దేనిని తెలిసికొని పరమసిద్ధిని పొందియున్నారో, అట్టి జ్ఞానము లన్నింటిలోకెల్ల అత్యుత్తమమైన జ్ఞానమును ఇంకనూ తెలిపెదను. (14/1)

కృష్ణా! ఆ జ్ఞానమునకు ఇంకనూ ఎటువంటి మహిమ గలదు?

ఈ జ్ఞానమును ఆశ్రయించి నా స్వరూపమును పొందిన వారు సృష్ట్యాదియందు కూడా తిరిగి జన్మింపరు. అటులే మహా ప్రళయము నందైననూ వ్యథజెందరు. (14/2)

కృష్ణా! మహాసృష్టియందు ఈ జగత్తు ఎట్లు ఉత్పన్నమగుచున్నది?

భారతా! నా మూల ప్రకృతి ఉత్పత్తి స్థానము. నేను దానియందు (బీజము) చేతనరూపమగు జీవుని స్థాపించెదను. తద్వారా సర్వప్రాణులు ఉత్పన్నమగుదును. కావున వేరు, వేరు యోనులలో ఉత్పన్నమగు ప్రాణులన్నింటి ఉత్పత్తియందు, తల్లి స్థానము నందు నా మూల ప్రకృతి గలదు. బీజమును స్థాపించుటలో తండ్రిస్థానమునందు నేను ఉన్నాను. (14/3–4)

జీవులన్నింటికి తండ్రి తమరేకదా! మరైతే ఆ జీవులు బంధనములో ఎందుకు చిక్కుకొందురు?

కుంతీపుత్రా! సత్త్వము, రజస్సు, తమస్సు – అను నీ మూడు గుణములు ప్రకృతి నుండి జనించును; అయితే ఈ మూడు గుణములే అవినాశియగు దేహిని గుణ సాంగత్యమువలన శరీరమునందు బంధించివేయును. (14/5)

భగవన్! సత్త్వగుణ స్వరూపమెట్టిది? అది దేహిని దేహమునందెట్లు బంధించును?

అర్జునా! ఈ మూడు గుణములలో సత్త్వగుణము సహజముగ నిర్మలమైనది, ప్రకాశవంతమైనది, వికార రహితమైనది. కాని అది సుఖము, జ్ఞానము లందలి ఆసక్తి, అభిమానము వలన దేహిని బంధించివేయును. (14/6)

రజోగుణము ఎట్లుండును? అదెట్లు దేహిని బంధించును?

కుంతీపుత్రా! తృష్ణ, ఆసక్తి వలన రజోగుణము జనించును. అది రాగ స్వరూపమైనది. అది కర్మల యందలి ఆసక్తి చేత దేహిని బంధించుచున్నది. (14/7)

కృష్ణా! తమోగుణ స్వరూప మెట్లుండును? అదెట్లు బంధించగలదు?

తమోగుణము అజ్ఞానము వలన ఉత్పన్నమగును. ప్రాణులన్నింటిని అది మోహింప జేయును. నిర్లక్ష్యము, సోమరితనము, నిద్ర మొదలగు వానిచే దేహిని బంధించి వేయును. (14/8)

బంధించుటకు ముందు ఈ మూడు గుణములేమి చేయును.

సత్త్వగుణము ప్రాణిని సుఖము నందు నియోగించి తన అధికారమును కలిగి యుండును. రజోగుణము కర్మయందు నిలిపి తన బలమును చూపించును. ఇక చివరిదైన తమోగుణమేమో ప్రాణియందలి జ్ఞానమును కప్పివైచి, నిర్లక్ష్యము, అశ్రద్ధలకు గురిచేసి తన అధికారమును చూపించును. (14/9)

హేప్రభో! ఈ మూడు గుణములు జీవుల యందు ఒక్కొక్కటి తమ అధికారమును ఎట్లు చూపించగలవు?

రజోగుణమును, తమోగుణమును అణచివేసి సత్త్వగుణము వృద్ధి చెందును. తమోగుణము, సత్త్వగుణమును అణగద్రొక్కి రజోగుణము ఆధిక్యతను చూపించును. ఇక సత్త్వగుణమును, రజోగుణమును అణచివేసి తమోగుణము తన అధికారమును చేజిక్కించుకొనును. (14/10)

కృష్ణా! సత్త్వగుణము వృద్ధి చెందినదని తెలియుట ఎట్లు?

ఇంద్రియములన్నింటిలో స్వచ్ఛత, వివేక శక్తి వికసించినప్పుడు సత్త్వగుణము వృద్ధి నొందినదని తెలియవలెను. (14/11)

స్వామీ! వృద్ధినొందిన రజోగుణ లక్షణములెట్లుండును?

అంతఃకరణములో ధనాదులందు లోభత్వము, క్రియా ప్రవృత్తి, ఆసక్తి పూర్వకంగా క్రొంగ్రొత్త కర్మలను ఆరంభించుట, అశాంతిని కలిగియుండుట, స్పృహా ఇత్యాది వృత్తులు అనగా విషయ భోగములందు కోరిక జనించుట ఇవన్నియునూ రజోగుణము పెరిగి పోయినదని తెలిపెడు లక్షణములు. (14/12)

ఇక తమోగుణము పెరిగినపోయినచో గుర్తించుట ఎట్లు?

ఇంద్రియముల ద్వారా తమ-తమ విషయములను తెలియుదగు వృత్తి లేకపోవుట, ఏ పనిని చేయుటకు ఇష్టపడకుండుట, కర్తవ్యకర్మను చేయకుండుట, వ్యర్థ చేష్టల యందు (మనస్సు) మునిగిపోవుట, సోమరితనము, నిద్ర వంటి మోహవృత్తులు జనించుట; ఇవన్ని లక్షణములు కలిగినప్పుడు తమోగుణము పెరిగి పోయినదని గుర్తింపుము. (14/13)

గుణములు వృద్ధిచెందిన వేళ మరణించిన వాని గతి ఏమిటి?

సత్త్వగుణ వృద్ధి యందు మరణించిన ప్రాణి ఉత్తమలోకములకేగును. రజోగుణము పెరిగిన వేళ మరణించిన ప్రాణి మనుష్య యోనిలో జన్మించును. తమోగుణము వృద్ధి నొందిన వేళ మరణించిన ప్రాణి పశు, పక్షి, కీటకాది మూఢ యోనులలో పుట్టుచుండును. (14/14-15)

ప్రభూ! ఈ గుణాల వలన ఇలాంటి గతులు ఏల కలుగును?

గుణముల వృత్తుల ననుసరించి కర్మలు జరుగుచుండుటయే దీనికి కారణము. అందువలన సాత్త్విక కర్మయొక్క ఫలము నిర్మలముగా నుండును. రాజసకర్మకు ఫలము దుఃఖము లభించును. అటులే తామస కర్మకు ఫలము అజ్ఞానము కలుగును. తాత్పర్యమేమన - సాత్త్వికాది గుణముల వృత్తులయొక్క ఫలములు ఎట్లుండునో, అట్లే సాత్త్వికాది కర్మలకు కూడా ఫలము లుండును. (14/14-16)

వృత్తులకు, కర్మలకు మూలమెవరు?

మూడు గుణములు. సత్త్వగుణము వలన జ్ఞానము కలుగును. రజోగుణము వలన లోభమేర్పడును. ఇక తమోగుణము చేత మోహము, నిర్లక్ష్యము, అజ్ఞానము జనించును. (14/17)

వాసుదేవా! ఈ మూడు గుణములలో నున్న వారికి ఏ, ఏ గతి లభించును?

సత్త్వగుణము నందు స్థితులైనవారలు స్వర్గాది పైలోకములకు వెళ్ళెదరు. రజోగుణము నందుండువారలు మానవలోకము నందు జన్మించెదరు. నిందనీయమగు తమోగుణము నందు స్థితులైన వారలు నరకముల వంటి అధోగతి పాలగుదురు. (14/18)

ఈ మూడు గుణములకు అతీతముగా నుండుటకేమి చేయవలెను కృష్ణయ్యా?

త్రిగుణములతోక్యముతోనే కర్మలు జరుగుచుండును. కాని ఇందులో వేరొక కర్తలేడని చూచుచు వాడు తనను గుణములకు అతీతముగా అనుభవించును. అప్పుడతడు త్రిగుణములకు అతీతమైన నా భావమును అనగా సచ్చిదానంద ఘన స్వరూపమగు పరమాత్మ భావమును పొందును. (14/19)

ప్రభూ! మీ భావమును పొందగలుగు తీరేది?

వివేకవంతుడగు ఆ పురుషుడు దేహము ఉత్పన్నమగుటకు కారణరూపమగు మూడు గుణములను అతిక్రమించిపోయి, దేహముతో జనించెడు జన్మ, మృత్యు, జరాదుఃఖములచే ముక్తుడై పోవును. అందువలన అతడు అమరత్వమును అనుభవించును. (14/20)

అప్పుడు అర్జునుడిట్లు ప్రశ్నించెను - ఓ ప్రభూ! గుణాతీతుడగు పురుషుడు ఎట్టి లక్షణములను గలిగి యుండును?

మిత్రమా! గుణాతీతుడగు పురుషుడు సత్వగుణ కార్యరూపమైన ప్రకాశమును, రజోగుణ కార్యరూపమగు ప్రవృత్తిని, తమోగుణ కార్యరూపమగు మోహమును - తంవృత్తులలో ఏర్పడినప్పుడు, వానిని ద్వేషింపకుండును. ఇవి తొలగిపోయినప్పుడు, వానిని కాంక్షింపకుండును. అంతియేగాక గుణముల ప్రభావమునకు చలించకుండా, ఉదాసీనుడై, సాక్షివలె నుండును. గుణములే గుణములందు వర్తించుచున్నవని తలంచును. అందుచేత స్వయంగా చేష్టారహితుడై స్వస్వరూపమునందు స్థితుడై యుండును. అతడెన్నడూ ఇట్టి స్థితి నుండి వైదొలగిపోవడు. (14/22-23)

ఓ అచ్యుతా! ఇట్టి గుణాతీతుడగు వాని ఆచరణ ఎట్లుండును?

గుణాతీతుని ఆచరణ సమతా పూర్వకముగా నుండును. అతడు తన (స్వ)స్వరూపమునందు నిత్యస్థితుడై యుండును. అతడు సుఖదుఃఖములను సమానముగా తలంచును. మట్టిని, రాయిని, బంగారమును సమముగా జూచును. ప్రియమును, అప్రియమును ఒకటిగా నెంచును. ఆత్మ నిందను, స్తుతిని సైతము సమముగా లెక్కించును. మానావమానములయందు సమానభావము కలిగియుండును. శత్రుమిత్రుల యెడ సమబుద్ధిని కలిగి యుండును.

ఇంకనూ సర్వకర్మల ఆరంభత్యాగిగా అనగా కర్తృత్వాభిమానమును త్యజించి వేయును. ఈ విధమైన ఆచరణ కలిగినవాడే గుణాతీతుడని చెప్పబడును. (14/24-25)

అయితే కృష్ణా! గుణాతీతుడగుటకు గల ఉపాయమేమి?

పార్థా! అనన్యమైన భక్తి యోగము చేత నన్ను నిరంతరము భజించుటయే ఇందుకు ముఖ్యోపాయము. ఇట్టి వాడు మూడు గుణములను అతిక్రమించిపోయి సచ్చిదానందఘన బ్రహ్మప్రాప్తికి యోగ్యుడగును. (14/26)

ఓ కృష్ణా! భజించేది నిన్ను మరి, యోగ్యత కలిగేది బ్రహ్మ ప్రాప్తికి, ఇదెట్లు కుదురుతుంది, తండ్రీ?

బావా! పరబ్రహ్మమునకు, అవినాశియగు అమృతమునకు, సనాతన ధర్మమునకు, అఖండరూపమగు ఆనందమునకు నేనే ఆశ్రయమై యున్నాను. అనగా ఇవన్నియును నేనే, నా పేర్లే అని తెలిసికొనుము. (14/27)

'గుణత్రయ విభాగ యోగము'
అనెడు
పదునాలుగవ అధ్యాయము ముగిసెను.

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

పదునైదవ అధ్యాయము-పురుషోత్తమ యోగము

శ్రీ భగవానువాచ

ఊర్ధ్వమూలమధశ్శాఖమ్ అశ్వత్థం ప్రాహురవ్యయమ్ ।
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥ 1 ॥

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః ।
అధశ్చ మూలాన్యనుసంతతాని
కర్మానుబంధీని మనుష్యలోకే ॥ 2 ॥

న రూపమస్యేహ తథోపలభ్యతే
నాంతో న చాదిర్న చ సంప్రతిష్ఠా ।
అశ్వత్థమేనం సువిరూఢమూలమ్
అసంగశస్త్రేణ దృఢేన ఛిత్త్వా ॥ 3 ॥

తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్గతా న నివర్తంతి భూయః ।
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥ 4 ॥

నిర్మానమోహా జితసంగదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।
ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైః
గచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్ ॥ 5 ॥

న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః ।
యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ ॥ 6 ॥

మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః ।
మనఃషష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి ॥ 7 ॥

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్ ॥ 8 ॥

శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ ।
అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే ॥ 9 ॥

ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్ ।
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః ॥ 10 ॥

యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మన్యవస్థితమ్ ।
యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః ॥ 11 ॥

యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్ ।
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్ ॥ 12 ॥

గామావిశ్య చ భూతాని ధారయామ్యహమోజసా ।
పుష్ణామి చౌషధీః సర్వాః సోమో భూత్వా రసాత్మకః ॥ 13 ॥

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥ 14 ॥

సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్ జ్ఞానమపోహనం చ ।
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్ ॥ 15 ॥

ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ ।
క్షరః సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే ॥ 16 ॥

ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః ।
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః ॥ 17 ॥

యస్మాత్ క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః ।
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥ 18 ॥

యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్ ।
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత ॥ 19 ॥

ఇతి గుహ్యతమం శాస్త్రమ్ ఇదముక్తం మయానఘ ।
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్ కృతకృత్యశ్చ భారత ॥ 20 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
పురుషోత్తమయోగో నామ పంచదశోఽధ్యాయః ॥౧౫॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునైదవ అధ్యాయము

బ్రహ్మ, అవినాశియగు అమృతము మొదలగు వానికి ఆధారము, ఆశ్రయము తమరే అయినప్పుడు ఈ జగత్తునకు ఆధారము, ఆశ్రయము ఎవరు, ప్రభూ?

భగవానుడిట్లనెను - ఈ జగత్తునకు మూలము, ఆధారము, ఆశ్రయమును నేనే. జగద్రూపమగు వృక్షము పైకి మూలమును గలిగి, క్రిందికి కొమ్మలను గలిగి యున్నది. రేపటి వరకు కూడా స్థిరముగా నుండని కారణము చేత దీనిని 'అశ్వత్థ'మని యందురు. దీని ఆద్యంతములు తెలియకుండుట వలన, ప్రవాహ రూపముతో నిత్యముండుట వలన-దీనిని "అవ్యయము" అని అందురు. వేదములందు పేర్కొనిన సకామ అనుష్ఠానముల వర్ణనయే ఈ వృక్ష పత్రములని చెప్పబడినది. ఈ సంసార వృక్ష తత్త్వమును యథార్థముగా నెరిగినవాడే వాస్తవమునకు వేదములను తత్త్వముతో తెలిసినవాడగును. (15/1)

ఈ సంసారవృక్షము ఇంకనూ ఎట్లున్నది, తండ్రీ?

ఈ సంసారవృక్షము సత్త్వము, రజస్సు, తమస్సు - అను నీ మూడు గుణముల ద్వారా పెరిగియున్నది. దీని కొమ్మలు క్రింద, మధ్య, పైన గల అన్ని లోకములకు వ్యాపించి యున్నవి. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములనెడు ఐదు విషయములే ఈ వృక్షమునందు గల చిగుళ్ళు. ఇట్టి విషయములను చింతించుటచే క్రొంగ్రొత్త చిగుళ్ళు జనించుచుండును. అయితే ఈ మనుష్య లోకమే ఈ వృక్షము యొక్క శాఖలకు మూలము. ఏలయన, ఈ మనుష్యలోకమునందు చేయబడిన కర్మల ఫలములే అన్ని లోకములందు అనుభవింప బడునుగదా! (15/2)

ఈ వృక్ష స్వరూప మెట్టిది?

ఈసంసారవృక్షము జనులు చూచుటకు సత్యముగా, సుందరముగా కన్పట్టును. కాని అట్టి రూపమును ఎంతగా ఆలోచించినను అంతుచిక్కదు. ఏలయన దానికి ఆద్యంతములు లేవు; స్థితియునూ లేదు.

అయినచో దీనితో సంబంధమును (తెంచుకొనుటకు) మనుష్యుడు ఏమి చేయవలెను?

అహంకార, మమకార, కామనా (వాసనా) రూపమగు శాఖలతో దృఢమైన మూలము గలిగినది ఈ సంసారవృక్షము. దీనిని అసంగశస్త్రము అనగా దృఢవైరాగ్యముతో ఖండించ వలెను. అనగా దీనితో సౌఖ్యము నొందవలెననెడు కోరికను త్యజించి, ఆ పరమ పదమును వెదుక వలయును. (15/4)

వెదకలేక పోయినచో ఏమి చేయవలెను?

ఎవనిని పొందిన మీదట మనుష్యుడు తిరిగి సంసారమున బడకుండునో, ఎవని చేత ఈ సృష్టి అనాది కాలముగా విస్తరించి యున్నదో, అట్టి ఆది పురుషుడైన పరమాత్మను శరణు బొందవలయును. (15/3-4)

శరణు బొందుటచే నేమగును?

శరణుబొందినవారలు మానమోహములతో రహితులయ్యెదరు. ఆసక్తి లేకుండుట వలన కోర్కెలు పూర్తిగా నశించిపోవును. తత్ఫలితంగా వారు కేవలము పరమాత్మయందే నిలచియుందురు. అందువలన సుఖదుఃఖాది ద్వంద్వములచే విడువబడిన వారై అవినాశియగు పరమపదమును పొందెదరు. (15/5)

భగవన్! అవినాశి యగు పదమెట్లున్నది?

ఆ పరమపదమును సూర్యుడు కాని, చంద్రుడు కాని, అగ్నికాని, ప్రకాశింప జేయజాలరు. అచటికి చేరుకొనిన మీదట వెనుతిరిగి రావలసిన పనిలేదు. అదియే నా పరమధామమని యెరుంగుము. (15/6)

వెనుతిరిగి ఏల రాలేరు స్వామీ?

సనాతనమైన ఈ జీవాత్మ నా అంశమే. కావున నన్ను పొందిన మీదట అది తిరిగిరాదు. కాని పొరబాటుగా ప్రకృతి కార్యములగు ఇంద్రియములను, మనస్సును తనవిగా భావించును. కనుక పునర్జన్మ కలుగును. (15/7)

ఇంద్రియాదులను తనవిగా భావించుట చేత నేమగును?

వాయువు గంధము (వాసన) గల స్థానము నుండి గంధమును గ్రహించి వెడలు విధముగా ఇంద్రియాదులకు యజమానిగా భావించిన జీవుడు విడిచి పెడుతున్న శరీరము నుండి మనస్సుతో బాటుగా ఇంద్రియములను గ్రహించి తిరిగి తాను పొందెడు శరీరమునందు వీనితోబాటుగా ప్రవేశించును. అనగా పుట్టుతూ – గిట్టుతూ ఉండును. (15/8)

భగవన్! అతడు అక్కడ ఏమి చేయును,?

అక్కడ (ఆ దేహమునందు) జీవుడు మనస్సును ఆశ్రయించి కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మము – అను నీ పంచేంద్రియముల ద్వారా శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములనెడు ఐదు విషయములను రాగపూర్వకముగా అనుభవించును. (15/9)

రాగపూర్వకంగా విషయములను అనుభవించుట చేత ఏమగును, ప్రభూ?

జన్మించుచు, మరణించుచు, ఉన్నప్పుడు భోగములను అనుభవింపుచున్నప్పుడు కూడా ఈ జీవాత్మ స్వరూపముతో నిర్లిప్తముగనే ఉండును. రాగపూర్వకంగా విషయములను సేవించెడు మూఢ జనులు దీనిని తెలియజాలరు. (15/10)

అయినచో మరి ఎవరు ఎరుగుదురు?

జ్ఞాననేత్రములు గలిగిన వివేకవంతులు మాత్రమే ఎరుగుదురు.(15/11)

భగవన్! ఎవరిజ్ఞాననేత్రములు తెరుచుకొనును, ఎవరివి తెరుచుకొనలేవు?

తమ అంతఃకరణమును పరిశుద్ధమొనర్చుకొనిన వారు తమలో తామై యున్నట్టి (ఆత్మ)తత్త్వమును తెలియుదురు. అనగా వారి జ్ఞాననేత్రములు విచ్చుకొనును. ఇక అంతఃకరణము శుద్ధముగా చేసికొనని వారు ఎంత ప్రయత్నించినప్పటికినీ ఆత్మతత్త్వమును తెలియజాలరు అనగా వారి జ్ఞాన నేత్రములు తెరుచుకొనలేవు. (15/11)

కృష్ణా! తనలో తానై యున్న తత్త్వ మేమిటి?

నేను సూర్యునిలో, చంద్రునిలో, అగ్నిలో తేజోరూపములో నిలిచియుండి సమస్త విశ్వమును ప్రకాశింప జేయుచున్నాను. అటులనే అన్నింటి, అందరిలోపల కూడా నేనే ఉన్నాను. (15/12)

స్వామీ, తమరు ఇంకనూ ఏమి చేయుదురు?

నేనే పుడమిలో ప్రవేశించి నా ఓజస్సు – శక్తి చేత సమస్త ప్రాణులను ధరించుచున్నాను. అంతేగాదు రసమయుడగు చంద్రుడనై ఓషధులను అనగా వనస్పతులను పోషించుచున్నాను. (15/13)

తమరు ఇంకనూ ఏదేని పని నిర్వహించెదరా, ప్రభూ?

అర్జునా! జానాను! ప్రాణము, అపానములతో కూడిన వైశ్వానరుడ (జఠరాగ్ని)నై నేనే ప్రాణులన్నింటి దేహములందు నిలచి, ఆ ప్రాణుల ద్వారా భుజింపబడు నాలుగు రకములగు అన్నములను జీర్ణింప జేయుచున్నాను. (15/14)

భగవన్! ఇంకా మీ అద్భుతాలు ఏమి గలవు?

నేనే అందరి హృదయములలో నున్నాను. నా వల్లనే స్మృతి, జ్ఞానము, అపోహనము (సందేహ విపర్యయ రాహిత్యము) ఇత్యాదులు కలుగుచున్నవి. వేదములకర్తను, వేదవిదుడను, వేదములద్వారా తెలియదగిన వాడను కూడా నేనే అయి యున్నాను. (15/15)

అయ్యా! కృష్ణయ్యా! తమరు అందరి హృదయాలలో ఉన్నారు నిజమే! అయితే వారలెవరు?

ఈ ప్రపంచములో క్షరుడు, అక్షరుడు – అని రెండు విధముల పురుషులు గలరు. ఇందులో క్షరుడు నశ్వరుడు. అనగా నశించువాడు. అక్షరుడు

అనశ్వరుడు అనగా శాశ్వితముగా నుండువాడు. కాని ఉత్తమ పురుషుడు వేరుగానున్నాడు. అతడే ప్రపంచములో పరమాత్మయని చెప్పబడినాడు. అతడే ముల్లోకములను ధారణపోషణములను చేయుచున్నాడు. అతడే అవినాశియగు పరమేశ్వరుడు. (15/16-17)

ఉత్తమ పురుషుడు వేరే అన్నారు కదా! మరి తమ రెవరు ప్రభూ?

ఆ ఉత్తమ పురుషుడు లేదా పురుషోత్తముడను నేనే. క్షరునకు అతీతుడను; అక్షరునకంటే ఉత్తముడను. అందువలన వేదములలో, లోకములలో పురుషోత్తముడనని ప్రసిద్ధి గాంచితిని. (15/18)

భగవన్! మీరు పురుషోత్తములను పేరుతో ప్రసిద్ధులగుట చేత మానవులకు గల లాభమేమి?

నన్ను పురుషోత్తముడని ఎరిగిన భక్తుడు, సర్వవిత్ అనగా సర్వజ్ఞుడనబడును. అట్టి సర్వజ్ఞుడైన భక్తుడు అనన్యభావముతో నన్ను మాత్రమే భజించును. అనగా అన్నివిధముల నా యందే ఆసక్తుడై యుండును. (15/19)

ఆహా! ఇటువంటి మాటను తమరు అందరిముందు ఏల చెప్పకుందురు, ప్రభూ?

ఓయీ బావా! అర్జునా! నేను ఇంతవరకు నీతో చెప్పిన విషయము అతి గోప్యమైనది. దీనిని యథార్థముగా తెలిసికొనిన నా భక్తుడు జ్ఞాతజ్ఞాతవ్యుడు, కృతకృత్యుడు, (ప్రాప్తప్రాప్తవ్యుడు) అగుచున్నాడు.(15/20)

'పురుషోత్తమ యోగము'
అనెడు
పదునైదవ అధ్యాయము ముగిసెను

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునాఱవ అధ్యాయము
దైవాసుర సంపద్విభాగయోగము

శ్రీభగవానువాచ

అభయం సత్త్వసంశుద్ధిః జ్ఞానయోగవ్యవస్థితిః ।
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్ ॥ 1 ॥

అహింసా సత్యమక్రోధః త్యాగః శాన్తిరపైశునమ్ ।
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥ 2 ॥

తేజః క్షమా ధృతిః శౌచమ్ అద్రోహో నాతిమానితా ।
భవన్తి సంపదం దైవీమ్ అభిజాతస్య భారత ॥ 3 ॥

దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ ।
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్ ॥ 4 ॥

దైవీ సంపద్విమోక్షాయ నిబంధాయాసురీ మతా ।
మా శుచః సంపదం దైవీమ్ అభిజాతోఽసి పాండవ ॥ 5 ॥

ద్వౌ భూతసర్గౌ లోకేఽస్మిన్ దైవ ఆసుర ఏవ చ ।
దైవో విస్తరశః ప్రోక్తః ఆసురం పార్థ మే శృణు ॥ 6 ॥

ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః ।
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥ 7 ॥

అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్ ।
అపరస్పరసంభూతం కిమన్యత్కామహైతుకమ్ ॥ 8 ॥

ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయః ।
ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః ॥ 9 ॥

కామమాశ్రిత్య దుష్పూరం దంభమానమదాన్వితాః ।
మోహాద్గృహీత్వాసద్గ్రాహాన్ ప్రవర్తంతేఽశుచివ్రతాః ॥ 10 ॥

చింతామపరిమేయాం చ ప్రలయాంతాముపాశ్రితాః ।
కామోపభోగపరమాః ఏతావదితి నిశ్చితాః ॥ 11 ॥

ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః ।
ఈహంతే కామభోగార్థమ్ అన్యాయేనార్థసంచయాన్ ॥ 12 ॥

ఇదమద్య మయా లబ్ధమ్ ఇమం ప్రాప్స్యే మనోరథమ్ ।
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్ ॥ 13 ॥

అసౌ మయా హతః శత్రుః హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ ॥ 14 ॥

ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా ।
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః ॥ 15 ॥

అనేకచిత్తవిభ్రాంతాః మోహజాలసమావృతాః ।
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకేఽశుచౌ ॥ 16 ॥

ఆత్మసంభావితాః స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజంతే నామయజ్ఞైస్తే దంభేనావిధిపూర్వకమ్ ॥ 17 ॥

అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాః ।
మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః ॥ 18 ॥

తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్ ।
క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు ॥ 19 ॥

ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని ।
మామప్రాప్యైవ కౌంతేయ తతో యాంత్యధమాం గతిమ్ ॥ 20 ॥

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।
కామః క్రోధస్తథా లోభః తస్మాదేతత్త్రయం త్యజేత్ ॥ 21 ॥

ఏతైర్విముక్తః కౌంతేయ తమోద్వారైః త్రిభిర్నరః ।
ఆచరత్యాత్మనః శ్రేయః తతో యాతి పరాం గతిమ్ ॥ 22 ॥

యః శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః ।
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్ ॥ 23 ॥

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ ।
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి ॥ 24 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
దైవాసురసంపద్విభాగయోగో నామ షోడశోఽధ్యాయః ॥౧౬॥

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునాఱవ అధ్యాయము

ఓ ప్రభూ! అత్యంత గోపనీయమగు విషయమునకు అధికారియగు వాడు ఎవడు?

దైవీ సంపదగలవాడు అందులకు యోగ్యుడు.

దైవీ సంపద అనగా నేమిటి?

భగవానుడిట్లు చెప్పదొడగెను – 'దేవ' యనెడు పేరునాది. ఆ దేవుని గుణముల సంపదనే, దైవీ సంపత్తి యని పిలువబడుచున్నది. అనగా నన్ను పొందుటకు నిమిత్తముగా నుండ గల సాధనములే దైవీ సంపదయని పిలువబడుచున్నవి. అవి ఈ విధంగా నున్నవి –

1. నాయందు దృఢ విశ్వాసముతో భయము లేకుండుట.
2. అంతఃకరణమునందు నన్ను పొందవలెననెడు ఏకైక దృఢనిశ్చయము కలిగి ఉండుట.

3. నన్ను తత్త్వముచే తెలియుటకై అన్ని పరిస్థితులలోను సమముగా నుండుట.
4. సాత్త్విక దాన మొసగుట.
5. ఇంద్రియములను వశపరచు కొనుట.
6. తన కర్తవ్యమును నిర్వహించుట.
7. శాస్త్రములలోని సిద్ధాంతములను తమ జీవితములో ఆచరించుట.
8. స్వధర్మపాలనలో వచ్చెడు కష్టములను సంతోషముతో సహించుట.
9. శరీరము, మనస్సు, వాక్కు నందు ఋజుత్వము.
10. మనోవాక్కాయములతో ఏ ప్రాణికినీ, ఎంతమాత్రమునూ కష్టమును కలిగింపకుండుట.
11. చూచినది, వినినది, తెలిసినది ఉన్నది ఉన్నట్లుగా ప్రియమైన - ఇంపైన మాటలతో చెప్పుట.
12 నా స్వరూపముగా భావించి ఎవరిపట్ల, ఎప్పుడునూ కోపగించకుండుట.
13. ప్రాపంచిక కోరికలను త్యాగమొనర్చుట.
14. అంతఃకరణమునందు రాగ, ద్వేషములతో జనించిన చాంచల్యము లేకుండుట.
15. చాడీలు చెప్పకుండుట.
16. అన్ని భూతముల యందు హేతురహిత దయాభావమును కలిగియుండుట. (భూతదయ)
17. విషయలోలత్వము లేకుండుట.
18. హృదయ కోమలత్వము కలిగియుండుట.
19. అకర్తవ్యము ఆచరించుటకు సిగ్గు పడుట.
20. చాంచల్యము లేకుండుట.
21. శరీరము, వాక్కునందు తేజము ప్రభావమును కలిగి యుండుట.
22. శిక్షించుటకు తగు సామర్థ్యము తనలో నున్నప్పటికినీ, అపరాధియొక్క అపరాధమును క్షమించి వేయుట.
23. ప్రతి పరిస్థితిలోను ధైర్యము వహించుట.

24. బాహ్యాభ్యంతర శుచిత్వము (పవిత్రత) కలిగి యుండుట.
25. ద్రోహచింతనము లేకుండుట.
26. తనయందు పూజ్యత, అభిమానము లేకుండుట.

అనునీ సుగుణములన్నియు దైవీ సంపద గలిగిన పురుషుని లక్షణములు. అనగా ఇట్టి లక్షణములు గలిగిన వానిని నా భక్తికి తగు యోగ్యునిగా పేర్కొనవలెను. (16/1–3)

అనధికారి ఎవరు ప్రభూ?

ఆసురీ సంపద గలవాడు.

ఆసురీ సంపత్తి అనగానేమిటి?

'అసు' అని ప్రాణములకు పేరు. ప్రాణములందే రమించుటకు నిచ్ఛగించువారిని, ప్రాణములనే రక్షించుకొన జూచువారిని అసురులనెదరు. అట్టి అసురుల సంపత్తియే ఆసురీ సంపద యనబడును. వాని లక్షణము లిట్లుండును –

1. ఆడంబరము.
2. మమకారము గల వస్తువులను చూసి తనలోనే గొప్పతనము – గర్వమును అనుభవించుట.
3. తనదనుకున్న వస్తువును చూసి అభిమానమును కలిగి యుండుట.
4. ఇతరులకు హానికలిగించుటకై అంతఃకరణమందు క్రోధాత్మకమగు వృత్తి జనించుట.
5. కఠినత్వము కలిగి యుండుట.
6. అజ్ఞానము లేక అవివేకము.

ఇవన్నియును ఆసురీసంపదను పొందిన పురుషుని లక్షణములు అనగా ఇలాంటి మానవుడు సాధారణంగా నా భక్తికి యోగ్యుడుకాడు.(16/4)

భగవన్! ఈ దైవీ, ఆసురీ సంపదలకు ఫలమేమిటి?

దైవీ సంపద ముక్తి నిచ్చును. ఆసురీసంపద బంధకముగును. అయితే నీవు దైవీ సంపదను కలిగియున్న వాడవుగాన శోకించ వలసిన పనిలేదు. (16/5)

ఆసురీ సంపద బంధకారక మెట్లగును?

ఈ లోకము నందు రెండు విధముల ప్రాణులు సృజింపబడుచున్నవి - 1. దైవీ 2. ఆసురీ. దైవీ సంపదను గూర్చి నేను విశదముగా చెప్పియుంటిని. ఇక ఆసురీ సంపదను గూర్చి విస్తారముగా నీవు వినగలవు. ఆసురీ సంపద గలవారు ఎందులో ప్రవృత్తి కావాలి, దేనినుండి నివృత్తులు కావాలి అను సంగతిని తెలియరు. అంతియే గాక వారిలో శౌచాచారముగాని, సదాచారము గానీ, సత్యభాషణముగాని యుండదు. (16/6-7)

అయినచో భగవన్ వారి నడవడి ఎట్లుండును?

ఈ జగత్తు అసత్యమైనదని, దీనికి ఎలాంటి నియమము లేదని చెప్పెదురు. దీనిని రచించినవాడు ఈశ్వరుడు కాదనియు, స్త్రీకి పురుషుని యందు, పురుషునకు స్త్రీ యందు కోరిక గలిగినప్పుడు ఇరువురి సంయోగము వల్లనే ఇది ఉత్పన్నమగుచున్నది. అందువలన ఈ సృష్టి యంతటికి కామమే కారణమగుచున్నది. అంతకు మించి మరే కారణము లేదనియు నుడువుదురు. (16/8)

వారి కర్మలు ఎట్లుండును?

వారి కర్మలు మిక్కిలి క్రూరముగా నుండును. వారు ఆత్మను అంగీకరింపరు. వారు జగత్తునకు శత్రువులయ్యెదరు. వారి బుద్ధి కూడా తుచ్ఛమైన దగును. ఈ విధమైన దృష్టి గలిగిన మనుష్యుల సామర్థ్యము ప్రపంచనాశనమునకే సమర్థమగును. (16/9)

మరి, వారు ఎవరినాశ్రయించెదరు ప్రభూ?

ఎప్పటికీ నెరవేరని కోరికలను ఆశ్రయించి; దంభము, అభిమానము (గర్వము) మదములనబడు దుర్గుణములతో మత్తులై దుష్టమగు (వ్రతము) దీక్షలను ధరించెడు మనుజులు అజ్ఞానము వలన దురాగ్రహ పూరితులై ప్రపంచమునందు ప్రవర్తించెదరు. (16/10)

ఇంకనూ వారు ఎట్లుండెదరు?

మృత్యుపర్యంతము వీడిపోవని హద్దులేని చింతల పాలగుదురు. పదార్థములను సంగ్రహించి వానిని అనుభవించుటయే జీవిత పరమార్థమనియు అంతకు మించినదేదియు లేదను నిశ్చితాభిప్రాయము గలవారై ఉందురు. (16/11)

వారు ఏ ఉద్దేశ్యముతో ప్రవర్తించెదరు కృష్ణా?

వేలాది ఆశాపాశములతో కట్టువడిన ఆ మనుష్యులు కామక్రోధములకు బానిసలై విషయ భోగముల కొరకే అన్యాయముగా ధనమును సంపాదించుటకు ప్రయత్నింతురు. (16/12)

వారి మనోభీష్టములు ఎట్లుండును?

నా యిష్టానుసారముగా నేడు ఇంత ధనమును సంపాదించితిని. నా వద్ద ఇంత ధనమున్నది. ఇంకనూ మరింత ధనము లభించును. అని తలంతురు. (16/13)

ఇంకనూ వారి కోరిక లెట్లుండును?

ఆ శత్రువును నేను చంపివేసితిని. మిగిలిన శత్రువులను కూడా అంతమొందింతును. నేను సర్వసమర్థుడను, సిద్ధుడను, బలవంతుడను, సుఖవంతుడను. భోగములను భోగించు వాడను. నేను కడు ధనవంతుడను. అనేకమంది వెంట గలవాడను. నా సరి మరియెవ్వరుండ గలరు? నేను బాగుగా యజ్ఞములను చేయుదును, దాన ధర్మములు చేయుదును. ఆమోద ప్రమోదముల నొందెదను. అని యిట్లు అజ్ఞానముతో మోహితులై వారు లెక్కలేని మనో భ్రమలకు లోనై యుండెదరు. (16/14-15)

ప్రభూ! వారి గతి ఏమిటి?

అనేక మనో భ్రమలకు లోనై, మోహజాలము నందు జిక్కుకొని, కామోపభోగమునందు అత్యంత ఆసక్తులగు ఆ మనుజులు భయంకరమగు నరకము లందు బడిపోవుదురు. (16/16)

భోగములందు ఆసక్తులైన ఆసురీ సంపద గలవారల లక్షణము లెట్లుండును?

వారు తమకు తామే పూజ్యులమని భావించుకొందురు. వినయ రహితులై, ధనమానములచే గలిగిన మదమునందు గర్వితులై యుండెదరు. (16/17)

ప్రభూ! ఇటువంటి వారు శుభకర్మలను గూడా చేయగలుగుదురా?

ఔను! వారు యజ్ఞాది శుభకర్మలను కూడా ఆచరించెదరు, కాని దాంభికముగ, ఆడంబరము కొరకు, అవిధి పూర్వకంగా, పేరునకు మాత్రమే ఆచరింతురు. (16/17)

వారు ఈ విధంగా ఎందుకు చేయుదురు?

ఏలయన, వారు అహంకారము, మూర్ఖము, గర్వము, దర్పములను గలిగి కామ, క్రోధ పరాయణులై యుండెదరు.

భగవన్! వారు ఇంకనూ ఏమేమి చేయుదురు?

ఆ మనుష్యులు తమలో మరియు ఇతరుల శరీరములందు అంతర్యామిగా నున్న నన్ను ద్వేషించెదరు. అంతేగాక నా యొక్క, ఇతరుల యొక్క గుణములలో దోషములనే గాంచుచుందురు. (16/18)

ఇటువంటి అసురీ స్వభావము గల మానవులకు తమరు ఎలాంటి గతిని కల్పించెదరు ప్రభూ?

అట్లు ద్వేషించునట్టి, క్రూర స్వభావము గలిగిన, గొప్ప నీచులు, అపవిత్రులు నగు మనుజులను ఈ సంసారము నందే పులి, సింహము, తోడేలు; కాకి, గ్రద్ద, గుడ్లగూబ; పాము, తేలు వంటి తిర్యక్ సంబంధమగు అసురీ యోనులయందు పడవేయుదును. (16/19)

ఇంకనూ ఏమగును మహాప్రభూ?

కుంతీనందనా! ఆ మూఢజనులు నన్ను పొందనివారై, జన్మజన్మము లందు అసురీ యోనులను పొందెదరు. ఇంకనూ అంతకంటే మిక్కిలి నీచగతులలో పడిపోవుదురు అనగా భయంకరమగు ఘోరనరకములందు ప్రవేశింతురు. (16/20)

అసురీ సంపదతో గూడిన మనుజుడు నీచగతిని పొందుటకు గల ముఖ్య కారణమేమిటి ప్రభూ?

కామము, క్రోధము, లోభము - అను నీ మూడు విధములగు నరక ద్వారములే మానవుని పతనమునకు ముఖ్యకారణములు. అందువలన ఈ మూడింటిని త్యజింప వలెను. (16/21)

ఈ మూడింటిని త్యజించి ఏమి చేయాలి?

ఈ మూడు నరక ద్వారముల నుండి ముక్తుడైన మానవుడు తన శ్రేయస్సును గూర్చియే ఆచరించును. అనగా శాస్త్ర నిషిద్ధములగు కార్యములను అతడు చేయనే చేయడు. ఇక విహితమగు కర్మలను నిష్కామభావముతో కేవలము తన శ్రేయస్సు కొరకే ఆచరించును. తద్వారా అతడు పరమ గతిని పొందును. (16/22)

శాస్త్ర విధానమును విడిచి మంచినే ఆచరించినచో ఏమగును?

శాస్త్రవిధానమును త్రోసిరాజని, ఇష్టము వచ్చిన రీతి ఆచరణ గలవానికి అనగా మంచిదని భావించిన పనిని చేయుచు, మంచిది కాదని భావించిన పనిని చేయకుండువానికి సిద్ధిగాని, సుఖముగాని, పరమగతిగాని ప్రాప్తించదు. (16/23)

మంచి-చెడులను గుర్తించుట యెట్లు?

కర్తవ్యాకర్తవ్యములను నిర్ణయించుటకు శాస్త్రములే ప్రమాణములు. అందువలన శాస్త్రములను ముందుంచుకొని నీవు ప్రతి పనిని చేయుచుండవలయును. (16/24)

'దైవాసుర సంపద్విభాగ యోగము'
అనెడు
పదునాఱవ అధ్యాయము ముగిసెను

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునేడవ అధ్యాయము
శ్రద్ధాత్రయ విభాగయోగము

అర్జున ఉవాచ

యే శాస్త్రవిధిముత్సృజ్య యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః ॥ 1 ॥

శ్రీభగవానువాచ

త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు ॥ 2 ॥

సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత ।
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధః స ఏవ సః ॥ 3 ॥

యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః ।
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః ॥ 4 ॥

అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః ।
దంభాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః ॥ 5 ॥

కర్శయన్తః శరీరస్థం భూతగ్రామమచేతసః ।
మాం చైవాన్తఃశరీరస్థం తాన్ విద్ధ్యాసురనిశ్చయాన్ ॥ 6 ॥

ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః ।
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు ॥ 7 ॥

ఆయుః సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః ।
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః ॥ 8 ॥

కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః ।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః ॥ 9 ॥

యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్ ।
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్ ॥ 10 ॥

అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే ।
యష్టవ్యమేవేతి మనః సమాధాయ స సాత్త్వికః ॥ 11 ॥

అభిసంధాయ తు ఫలం దంభార్థమపి చైవ యత్ ।
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్ ॥ 12 ॥

విధిహీనమసృష్టాన్నం మంత్రహీనమదక్షిణమ్ ।
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే ॥ 13 ॥

దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచమార్జవమ్ ।
బ్రహ్మచర్యమహింసా చ శారీరం తప ఉచ్యతే ॥ 14 ॥

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్ ।
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే ॥ 15 ॥

మనఃప్రసాదః సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః ।
భావసంశుద్ధిరిత్యేతత్ తపో మానసముచ్యతే ॥ 16 ॥

శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః ।
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే ॥ 17 ॥

సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్ ।
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్ ॥ 18 ॥

మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః ।
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్ ॥ 19 ॥

దాతవ్యమితి యద్దానం దీయతేऽనుపకారిణే ।
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్ ॥ 20 ॥

యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః ।
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్ ॥ 21 ॥

అదేశకాలే యద్దానమ్, అపాత్రేభ్యశ్చ దీయతే ।
అసత్కృతమవజ్ఞాతం తత్తామసముదాహృతమ్ ॥ 22 ॥

ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధః స్మృతః ।
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా ॥ 23 ॥

తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః ।
ప్రవర్తంతే విధానోక్తాః సతతం బ్రహ్మవాదినామ్ ॥ 24 ॥

తదిత్యనభిసంధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః ।
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః ॥ 25 ॥

సద్భావే సాధుభావే చ సదిత్యేతత్ప్రయుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే ॥ 26 ॥

యజ్ఞే తపసి దానే చ స్థితిః సదితి చోచ్యతే ।
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే ॥ 27 ॥

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ ॥ 28 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
శ్రద్ధాత్రయవిభాగయోగో నామ సప్తదశోऽధ్యాయః ॥౧౭॥

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునేడవ అధ్యాయము

అర్జునుడు పలికెను - ఓ కృష్ణా! శాస్త్రవిధిని ఎరుగకయే శ్రద్ధాపూర్వకముగా పూజనుగానీ, యజ్ఞమునుగానీ చేసిన మానవుని శ్రద్ధను సాత్త్వికమందురా? రాజసమందురా? లేక తామసమందురా? (17/1)

భగవానుడిట్లనెను - అర్జునా! మానవుని స్వభావముచే జనించిన శ్రద్ధ మూడు విధములుగా నుండును - 1. సాత్త్వికము 2. రాజసము 3. తామసము. (17/2)

స్వామీ! స్వభావము వలన యేర్పడిన శ్రద్ధ ఎందుకు మూడు విధములుగా నుండును?

అర్జునా! మనుష్యులందరిలో గల శ్రద్ధ, వారి అంతఃకరణమునకు అనురూపముగా వుండును. మనుష్యుడు శ్రద్ధామయుడు. అందుచే ఎటువంటి శ్రద్ధను కలిగి యున్న వ్యక్తి అటువంటి స్వరూపమునే కలిగి యుండును. అనగా అతని స్థితి (నిష్ఠ) అతడు కలిగియున్న శ్రద్ధను అనుసరించియే యుండును. (17/3)

అట్టి శ్రద్ధ (నిష్ఠ)ను గుర్తించుటెట్లు?

సాత్త్వికమగు మానవులు దేవతలను పూజించెదరు. రాజసముగల మనుజులు యక్షులను, రాక్షసులను పూజింతురు. ఇక తామస వ్యక్తులు భూత, ప్రేతములను పూజించెదరు. (17/4)

అచ్యుతా! అశ్రద్ధ గల మానవులను గుర్తించుటెట్లు?

పార్థా! అశ్రద్ధగల మానవులు దంబమును, అహంకారమును, కోరికను, ఆసక్తిని, హఠమును గలిగియుండెదరు. వారు శాస్త్రవిధిని విడిచిపెట్టి ఘోరమగు తపస్సు చేసెదరు. ఇట్లు తమ పాంచభౌతిక శరీరమును కష్ట పెట్టెదరు. అంతియేగాక (నాకు వ్యతిరేకముగా వ్యవహరించుచు) అంతఃకరణము నందు అంతర్యామిగా నిలిచి యున్న నన్ను కూడా బాధించెదరు. ఇటువంటి అజ్ఞానులగు మానవులను నీవు ఆసురస్వభావము గలవారని గుర్తించుము. (17/5-6)

కేశవా! ఇప్పటివరకు నీవు పూజ, తపస్సులయందు శ్రద్ధాళువులు, అశ్రద్ధాళువులగు మానవులను గుర్తించుటను గూర్చి వివరించితివి; కాని పూజ, తపస్సు మొదలగు వానిని చేయకుండు వారలను గుర్తించుట యెట్లు?

ఆహారపు అలవాటును బట్టి వారిని గుర్తింప వచ్చును. అందరూ భోజనమును చేయువారే. కనుక అందరికి ఆహారము కూడా మూడు విధములుగా ఇష్టమై యుండును. అట్లే యజ్ఞము, దానము, తపస్సు కూడా మూడు విధములుగా నచ్చిన వారు ఉండెదరు. వారి భేదములను వినుము. (17/7)

సాత్త్వికుడగు మానవునకు రుచించు ఆహారమెట్టిది?

ఆయువును, సత్త్వగుణమును, బలమును, ఆరోగ్యమును, పెంపొందించునట్టి, సుఖమును, సంతోషమును కలిగించునట్టి, స్థిరముగా అనగా శరీరమునందు సారరూపమున ఎక్కువ కాలము నిలిచి యుండునట్టి, హృద్యముగా నుండునట్టివి, రసముతో కూడినవి, స్నిగ్ధములుగా నుండునట్టి ఆహారపదార్థములు సాత్త్వికులగు వారికి ఇష్టమై యుండును. (17/8)

రాజస వ్యక్తికి ఇష్టమగు ఆహారము ఎట్లుండును?

ఎక్కువ చేదు, పులుపు, ఉప్పుతో కూడినవి, వేడి వేడిగా ఉండునట్టివి, కారముతో నుండునట్టివి, మాడిపోయినవి, దాహము కలిగించునట్టి ఆహార పదార్థములు రాజసవ్యక్తికి రుచికరములుగా నుండును. అవి దుఃఖమును, బాధను, రోగమును కలిగించును. (17/9)

తామస జనులకు రుచించు ఆహార పదార్థములెట్లుండును?

సగము ఉడికినవి, రసములేనివి, దుర్గంధముతో కూడినవి (ఉల్లి, వెల్లుల్లి మొ.) పాచిపోయినవి, ఉచ్ఛిష్టము (ఎంగిలి చేసినవి) మిక్కిలి అపవిత్రములగునట్టి (మాంసము, మద్యము, చేపలు, గ్రుడ్లు మొ.) ఆహార పదార్థములు తామసులగు జనులకు రుచికరముగా నుండును. (17/10)

కృష్ణా! యజ్ఞము, దానము, తపస్సు కూడా మూడేసి విధములుగా నుండునని నీవు ఇప్పుడే చెప్పి యుంటివి గదా! అందులో మూడు రకములగు యజ్ఞములను గూర్చి వివరించుము?

యజ్ఞము చేయుటయే కర్తవ్యమని మనసులో నిశ్చయించుకొని, ఫలమును కోరకుండా, శాస్త్రవిధిని అనుసరించి చేయబడుచున్న యజ్ఞము సాత్త్వికమగును. (17/11)

దేవా! రాజస యజ్ఞము ఎట్లుండును?

భరతశ్రేష్ఠుడవగు అర్జునా! తమ స్వార్థమునకై ఫలమును కోరుతూ, కేవలము డంబమునకు మాత్రమే చేయబడుయజ్ఞమును రాజసమైనదని ఎరుగుము. (17/12)

ఇక, తామస యజ్ఞమెట్లుండును?

శాస్త్రమునకు విరుద్ధముగా, అన్నదానము చేయకుండా, (వేద)మంత్రములు చదువకుండా, దక్షిణలు ఈయకుండా, ఆవంతైన శ్రద్ధ లేకుండా చేయబడు యజ్ఞమును తామసికమైన దని చెప్పబడును. (17/13)

ప్రభూ! తపస్సు ఎన్ని విధములుగా నుండును?

అర్జునా! శారీరికము, వాచికము, మానసికము అని తపస్సు మూడు విధములుగా నుండును. దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, వృద్ధులను, పెద్దలను, జీవన్ముక్త మహాత్ములను పూజించుట, శరీరమును పవిత్రముగా నుంచుకొనుట, శారీరిక క్రియను చక్కగా, సరళముగా, ఋజువుగా ఆచరించుట, బ్రహ్మచర్యమును పాటించుట, శరీరముతో ఎవరినీ, ఏవిధముగనూ కష్టము (హింస)ను కలిగించకుండుట - ఇదంతయు శారీరిక తపస్సు అనబడును. (17/14)

వాచిక తపస్సు ఎట్లుండును?

ఇతరులకు ఉద్వేగము కలిగించ కుండునట్టి, సత్యమైనట్టి, ప్రియమైనట్టి హితమును కలిగించునట్టి మాటలు మాట్లాడుట, స్వాధ్యాయము అనగా వేద, శాస్త్ర గ్రంథములను చదువుట, భగవన్నామమును జపించుట, స్మరించుట ఇవన్నియును వాచిక తపస్సు అనబడును. (17/15)

ప్రభూ! మానసిక తపస్సు ఎట్లుండును?

మనస్సు ప్రసన్నముగా నుండుట, శాంతమును కలిగి యుండుట, భగవచ్చింతనము చేయుట, మనోనిగ్రహమును కలిగి యుండుట, అంతఃకరణము పవిత్రముగా, నిర్మలముగా నుండుటను మానసిక తపస్సు అందురు. (17/16)

ఇంతవరకు చెప్పబడిన మూడు విధములగు తపస్సును అత్యంత శ్రద్ధాయుక్తుడై, ఫలితమును కోరకుండా చేసిన యెడల, అది సాత్త్విక తపస్సుగా పేర్కొనబడును. (17/17)

తపస్సు రాజసికము ఎట్లగును?

సమాజములో తనకు గౌరవము, కీర్తి, ప్రతిష్ఠ పెరగాలని, జనులందరు తమనే పూజించాలని, డాంబికముగా, ఆడంబరముతో, లోకమునకు ప్రదర్శించు భావముతో చేయబడునది, అనిశ్చితమగు, క్షణికమైన ఫలమును ఇచ్చునదియగు తపస్సు రాజసికమగును. (17/18)

తామసిక తపస్సు ఎట్లుండును?

అజ్ఞానముతో కూడిన మొండితనముతో తాను కష్టపడుతూ, ఇతరులను కష్టపెట్టుట కొరకే చేయబడు తపస్సు తామసిక మనబడును.(17/19)

కృష్ణా! దానము మూడువిధములుగా ఎట్లుండును?

దానము చేయుటనే కర్తవ్యముగా నెంచి, ప్రత్యుపకారమును కోరకుండా, తగిన దేశ, కాలములందు పాత్రులగు వారికి చేయబడు దానము సాత్త్విక మగును. (17/20)

రాజసదానము అనగా నేమి?

ప్రత్యుపకారమును పొందుటకై, ఫలితమును కోరుతూ 'ఇవ్వవలసి వచ్చుచున్నది కదా' అను దుఃఖముతో, బాధతో ఇవ్వబడుదానము రాజస మగును. (17/21)

తామస దానము ఎట్లుండును?

దేశ, కాల, పాత్రములను లెక్క చేయకుండా తిరస్కార పూర్వకముగా ఇచ్చు దానమును తామసికమని యందురు. (17/22)

మధుసూదనా! శ్రద్ధాళువులగు మానవులు శాస్త్రవిహితమగు యజ్ఞమును, తపస్సును, దానమును ప్రారంభించుటెట్లు?

అర్జునా! ఓం, తత్, సత్ - అని పరమాత్మకు మూడు పేర్లు గలవు. సృష్ట్యారంభము నందు ఈ పరమాత్ముడే వేదములను, బ్రాహ్మణులను, యజ్ఞములను సృజించెను. కావున పరమాత్ముని నామమును స్మరించియే యజ్ఞాది క్రియలను ప్రారంభించ వలయును. (17/23)

ప్రభూ! ఓంకారము ఎప్పుడు ఉచ్చరింప బడును?

వేద పండితులు శాస్త్రవిహితములగు యజ్ఞము, దానము, తపస్సు వంటి క్రియలను 'ఓం' కారమును ఉచ్చరించియే ప్రారంభించెదరు. (17/24)

కేశవా! 'తత్'ను ఎచట ప్రయోగించెదరు?

ముక్తిని గోరెడు వారలు 'తత్' అను పేరుతో వ్యవహరించెడు 'పరమాత్మని కొరకే ఇదంతా' అనుభావముతో ఫలాకాంక్షను త్యజించి యజ్ఞ, దాన, తపః క్రియలను ఆచరించెదరు. (17/25)

కృష్ణా! 'సత్'ను ఎచ్చట ప్రయోగింతురు?

పార్థా! 'సత్' అను పరమాత్మ నామము సత్యభావమునందును, శ్రేష్ఠ భావము నందును ప్రయోగింపబడును. అట్లే ప్రశంసాత్మకమగు కర్మతో కూడా 'సత్' శబ్దము జోడింపబడును. యజ్ఞము, తపస్సు, దానము నందు మానవునకు గల స్థితి అనగా శ్రద్ధ, నిష్ఠ కూడా 'సత్' అనియే చెప్పబడును. 'సత్'ను గూర్చి ఎంత వరకు చెప్పజాలుదుము? ఆ పరమాత్మను గూర్చి చేయబడు కర్మయంతయూ 'సత్' శబ్దముతోనే చెప్పబడును. ఏలయన, ఇట్లు చేయబడిన కర్మ శాశ్వతమైన ఫలమును ప్రసాదించునదిగా మార్పు నొందును. (17/26–27)

కృష్ణా! 'అసత్' కర్మలని వేటిని యందురు?

కుంతీపుత్రా! అశ్రద్ధతో (ఎంత మాత్రము శ్రద్ధ లేకుండా) చేయబడు హవనము, తపస్సు, అట్లే ఇవ్వబడు దానము మున్నగు క్రియలను 'అసత్' పదముతో పేర్కొనబడును. వాని వలన జీవించి యుండగా గానీ, మరణించిన పిదప గానీ ఎటువంటి ఫలితమూ కలుగదు. అనగా వాని వలన 'సత్' ఫలము ఎక్కడ కూడా లభింపదు. (17/28)

'శ్రద్ధాత్రయ విభాగయోగము'
అనెడు
పదునేడవ అధ్యాయము ముగిసెను

★ ★ ★

|| ఓం శ్రీపరమాత్మనే నమః ||

పదునెనిమిదవ అధ్యాయము
మోక్షసన్న్యాస యోగము

అర్జున ఉవాచ

సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్ ।
త్యాగస్య చ హృషీకేశ పృథక్ కేశినిషూదన ॥ 1 ॥

శ్రీభగవాన్ ఉవాచ

కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః ।
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః ॥ 2 ॥

త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణః ।
యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యమితి చాపరే ॥ 3 ॥

నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ ।
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధః సంప్రకీర్తితః ॥ 4 ॥

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥ 5 ॥

ఏతాన్యపి తు కర్మాణి సంగం త్యక్త్వా ఫలాని చ ।
కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మతముత్తమమ్ ॥ 6 ॥

నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే ।
మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః ॥ 7 ॥

దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్ త్యజేత్ ।
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్ ॥ 8 ॥

కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున ।
సంగం త్యక్త్వా ఫలం చైవ స త్యాగః సాత్త్వికో మతః ॥ 9 ॥

న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే ।
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః ॥ 10 ॥

న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః ।
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే ॥ 11 ॥

అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణః ఫలమ్ ।
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్ ॥ 12 ॥

పంచైతాని మహాబాహో కారణాని నిబోధ మే ।
సాంఖ్యే కృతాంతే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్ ॥ 13 ॥

అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్ ।
వివిధాశ్చ పృథక్ చేష్టాః దైవం చైవాత్ర పంచమమ్ ॥ 14 ॥

శరీరవాఙ్మనోభిర్యత్ కర్మ ప్రారభతే నరః ।
న్యాయ్యం వా విపరీతం వా పంచైతే తస్య హేతవః ॥ 15 ॥

తత్రైవం సతి కర్తారమ్ ఆత్మానం కేవలం తు యః ।
పశ్యత్యకృతబుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః ॥ 16 ॥

యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే ।
హత్వాపి స ఇమాన్ లోకాన్ న హంతి న నిబధ్యతే ॥ 17 ॥

జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా ।
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః ॥ 18 ॥

జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః ।
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి ॥ 19 ॥

సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే ।
అవిభక్తం విభక్తేషు తద్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్ ॥ 20 ॥

పృథక్త్వేన తు యద్జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్ ।
వేత్తి సర్వేషు భూతేషు తద్జ్ఞానం విద్ధి రాజసమ్ ॥ 21 ॥

యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహైతుకమ్ ।
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్ ॥ 22 ॥

నియతం సంగరహితమ్ అరాగద్వేషతః కృతమ్ ।
అఫలప్రేప్సునా కర్మ యత్తత్ సాత్త్వికముచ్యతే ॥ 23 ॥

యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః ।
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్ ॥ 24 ॥

అనుబంధం క్షయం హింసామ్ అనవేక్ష్య చ పౌరుషమ్ ।
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే ॥ 25 ॥

ముక్తసంగోఽనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః ।
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే ॥ 26 ॥

రాగీ కర్మఫలప్రేప్సుః లుబ్ధో హింసాత్మకోఽశుచిః ।
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః ॥ 27 ॥

అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలసః ।
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే ॥ 28 ॥

బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు ।
ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ ॥ 29 ॥

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే ।
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ ॥ 30 ॥

యయా ధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ ।
అయథావత్ప్రజానాతి బుద్ధిః సా పార్థ రాజసీ ॥ 31 ॥

అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా ।
సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిః సా పార్థ తామసీ ॥ 32 ॥

ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేంద్రియక్రియాః ।
యోగేనావ్యభిచారిణ్యా ధృతిః సా పార్థ సాత్త్వికీ ॥ 33 ॥

యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున ।
ప్రసంగేన ఫలాకాంక్షీ ధృతిః సా పార్థ రాజసీ ॥ 34 ॥

యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ ।
న విముంచతి దుర్మేధా ధృతిః సా పార్థ తామసీ ॥ 35 ॥

సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ ।
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి ॥ 36 ॥

యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్ ।
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమ్, ఆత్మబుద్ధిప్రసాదజమ్ ॥ 37 ॥

విషయేంద్రియసంయోగాత్ యత్తదగ్రేఽమృతోపమమ్ ।
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥ 38 ॥

యదగ్రే చానుబంధే చ సుఖం మోహనమాత్మనః ।
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్ ॥ 39 ॥

న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః ।
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్ త్రిభిర్గుణైః ॥ 40 ॥

బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరంతప ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥ 41 ॥

శమో దమస్తపః శౌచం క్షాంతిరార్జవమేవ చ ।
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మ స్వభావజమ్ ॥ 42 ॥

శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనమ్ ।
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్ ॥ 43 ॥

కృషిగౌరక్ష్యవాణిజ్యం వైశ్యకర్మ స్వభావజమ్ ।
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్ ॥ 44 ॥

స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః ।
స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు ॥ 45 ॥

యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః ॥ 46 ॥

శ్రేయాన్‌స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్ ।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥ 47 ॥

సహజం కర్మ కౌంతేయ సదోషమపి న త్యజేత్ ।
సర్వారంభా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః ॥ 48 ॥

అసక్తబుద్ధిః సర్వత్ర జితాత్మా విగతస్పృహః ।
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి ॥ 49 ॥

సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాప్నోతి నిబోధ మే ।
సమాసేనైవ కౌంతేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా ॥ 50 ॥

బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ ।
శబ్దాదీన్ విషయాన్ త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ ॥ 51 ॥

వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః ।
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః ॥ 52 ॥

అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్ ।
విముచ్య నిర్మమః శాంతో బ్రహ్మభూయాయ కల్పతే ॥ 53 ॥

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।
సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥ 54 ॥

భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వతః ।
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్ ॥ 55 ॥

సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః ।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్ ॥ 56 ॥

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః ।
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తః సతతం భవ ॥ 57 ॥

మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదాత్ తరిష్యసి ।
అథ చేత్ త్వమహంకారాత్ న శ్రోష్యసి వినంక్ష్యసి ॥ 58 ॥

యదహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥ 59 ॥

స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్ కరిష్యస్యవశోఽపి తత్ ॥ 60 ॥

ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥ 61 ॥

తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ।
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥ 62 ॥

ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥ 63 ॥

సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥ 64 ॥

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే ॥ 65 ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥ 66 ॥

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి ॥ 67 ॥

య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥ 68 ॥

న చ తస్మాన్ మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మాత్ అన్యః ప్రియతరో భువి ॥ 69 ॥

అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః ।
జ్ఞానయజ్ఞేన తేనాహమ్, ఇష్టః స్యామితి మే మతిః ॥ 70 ॥

శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః ।
సోఽపి ముక్తః శుభాన్ లోకాన్ ప్రాప్నుయాత్ పుణ్యకర్మణామ్ ॥ 71 ॥

కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా ।
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రనష్టస్తే ధనంజయ ॥ 72 ॥

నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాచ్యుత ।
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ ॥ 73 ॥

సంజయ ఉవాచ

ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనః ।
సంవాదమిమమశ్రౌషమ్, అద్భుతం రోమహర్షణమ్ ॥ 74 ॥

వ్యాసప్రసాదాచ్ఛ్రుతవాన్ ఏతద్గుహ్యమహం పరమ్ ।
యోగం యోగేశ్వరాత్ కృష్ణాత్ సాక్షాత్ కథయతః స్వయమ్ ॥ 75 ॥

రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాదమ్ ఇమమద్భుతమ్ ।
కేశవార్జునయోః పుణ్యం హృష్యామి చ ముహుర్ముహుః ॥ 76 ॥

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరేః ।
విస్మయో మే మహాన్ రాజన్ హృష్యామి చ పునఃపునః ॥ 77 ॥

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువా నీతిర్మతిర్మమ ॥ 78 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
మోక్షసన్న్యాసయోగో నామ అష్టాదశోఽధ్యాయః ॥౧౮॥

★ ★ ★

మచ్చిత్తః సర్వదుర్గాణి మత్ప్రసాదాత్ తరిష్యసి ।
అథ చేత్ త్వమహంకారాత్ న శ్రోష్యసి వినంక్ష్యసి ॥ 58 ॥

యదహంకారమాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే ।
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి ॥ 59 ॥

స్వభావజేన కౌంతేయ నిబద్ధః స్వేన కర్మణా ।
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్ కరిష్యస్యవశోఽపి తత్ ॥ 60 ॥

ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥ 61 ॥

తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత ।
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ॥ 62 ॥

ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా ।
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు ॥ 63 ॥

సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః ।
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్ ॥ 64 ॥

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోఽసి మే ॥ 65 ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥ 66 ॥

ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన ।
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి ॥ 67 ॥

య ఇమం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి ।
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయః ॥ 68 ॥

న చ తస్మాన్ మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః ।
భవితా న చ మే తస్మాత్ అన్యః ప్రియతరో భువి ॥ 69 ॥

క్రిష్ణా! చేయవలసిన కర్మలు ఇంతేనా మరి?

ఓ పార్థా! ఇప్పుడిప్పుడే చెప్పబడిన యజ్ఞ, దాన, తపశ్చర్యలను, ఇవియే గాక, శాస్త్ర విహితములైన ఇతర కర్మలన్నింటిని కూడ ఆసక్తిని మరియు ఫలాకాంక్షను పూర్తిగా త్యజించివేచి ఆచరించ వలయును. అత్యుత్తమమగు నా నిశ్చితాభిప్రాయము ఇదియే. (18/6)

జనార్దనా! నీవు చెప్పిన మూడు విధములగు త్యాగము యొక్క స్వరూప మెట్లుండును?

కుంతీపుత్రా! నియతకర్మలను* వదిలి పెట్టుట ఎవరికీ మంచిది కాదు. మోహము వలన నియతకర్మలను వదలి వేయుట తామసిక త్యాగమగును. (18/7)

రాజసిక త్యాగము ఎట్లుండును?

కర్తవ్యకర్మను ఆచరించుటలో కేవలము దుఃఖమే కలదు అని భావించి శారీరిక శ్రమకు భయపడి అట్టి కర్మలను త్యజించి వేయుట రాజసికత్యాగమనబడును. ఇట్లు కర్తవ్యకర్మను వదలి వేసిన వానికి త్యాగ ఫలమగు శాంతి లభించదు. (18/8)

సాత్త్విక త్యాగము యొక్క స్వరూప మెట్టిది?

అర్జునా! నియత కర్మను ఆచరించుటయే మానవుని ముఖ్య కర్తవ్యము

---

* నియతకర్మ, విహిత కర్మలలో తేడా ఏమిటి? అంటే ఆచరణ నిమిత్తముగా శాస్త్రములు ఆజ్ఞాపించిన కర్మలన్నియును 'విహితకర్మలు' అనబడును. అట్టి విహిత కర్మల నన్నింటిని ఒకే వ్యక్తి ఆచరింప జాలడు. ఏలనన, అన్ని వారములలోను, అన్ని తిథులయందును ఆచరించుటకు గాను వ్రతవిధానములను గూర్చి శాస్త్రములు పేర్కొనుచున్నవి. ఒకవేళ ఒకే వ్యక్తి అన్ని వారములలోను, అన్ని తిథులలోను వ్రతమును ఆచరించిన యెడల, అతడు భోజనము చేయుటెప్పుడు? అందువలన విహిత కర్మలన్నియూ మానవునకు తప్పనిసరికావని తేటపడుచున్నది. కాని ఇట్టి విహితకర్మము కూడా వర్ణ, ఆశ్రమ, పరిస్థితులననుసరించి ఎవరికి, ఏ కర్తవ్యము అవసరమో, అతనికి ఆ కర్తవ్యమే 'నియతకర్మ' యగుతుంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనబడు నాలుగు వర్ణములకు చెందిన వారికి జీవనోపాధికై శరీర నిర్వహణార్థముగా గల నియమములన్నీ కూడా, ఆయా వర్ణముల వారికి అవన్నియూ 'నియత కర్మ'లగును.

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

పదునెనిమిదవ అధ్యాయము

అర్జునుడు పలికెను - ఓ మహాబాహూ! ఓ అంతర్యామీ! ఓ కేశి నిషూదన! సన్న్యాసము (సాంఖ్యయోగము) యొక్క తత్త్వమును; త్యాగము (కర్మయోగము) యొక్క తత్త్వమును నేను విడివిడిగ తెలియగోరుచున్నాను. (18/1)

భగవానుడిట్లనెను - సన్న్యాసమును, త్యాగమును గూర్చి ఇతర దార్శనికులగు వారి అభిప్రాయములు నాల్గింటిని వివరించెదను.

కృష్ణా ఆ నాలుగు అభిప్రాయము లెవ్వి?

అర్జునా!

1. కామ్య కర్మల త్యాగమునే సన్న్యాసమని కొందరందురు.
2. సకల కర్మల ఫలమును త్యజించుటనే త్యాగమని ఎందరో వచించెదరు.
3. కర్మలన్నియూ దోషయుక్తములే కావున అన్ని కర్మలను వదిలి పెట్టవలయునని మరికొందరు విద్వాంసులు వక్కాణింతురు.
4. యజ్ఞము, దానము, తపస్సు వంటి కర్మలను త్యజింప గూడదని చాలా మంది చెప్పెదురు. (18/2-3)

కేశవా! ఈ నాలుగు అభిప్రాయములు దార్శనికులకు చెందినవికదా! మరి ఈ విషయంలో నీ అభిప్రాయమేమి?

భరత వంశీయులలో శ్రేష్ఠుడవగు అర్జునా! సంన్యాసము, త్యాగము - అను నీ రెండింటిలోనూ ముందుగా త్యాగమును గూర్చిన నా అభిప్రాయమును నీవు వినుము. ఓ పురుషశ్రేష్ఠా! త్యాగము మూడు విధములుగా చెప్పబడినది. యజ్ఞము, దానము, తపస్సు వంటి కర్మలను త్యజింప కూడదు. ఒకవేళ వాటిని మానివేసినచో తప్పక ఆచరించ వలెను. కారణమేమన, వాటిలోని ఒక్కొక్క కర్మ మానవులను పవిత్రవంతులనుగా చేయును. (18/4-5)

ఓ పురుషోత్తమా! ఆ ఐదు కారణము లెవ్వి?

అర్జునా! శరీరము, కర్త, వివిధ కరణములు, వాని విభిన్న రీతుల వేరు వేరు చేష్టలు, మరియు సంస్కారములు - అనునవి ఈ ఐదు కారణములు. మనుష్యుడు తన శరీరము, వాక్కు, మనస్సు ద్వారా చేయునట్టి శాస్త్ర విహితములగు లేదా శాస్త్ర నిషిద్ధములగు కర్మలన్నియునూ ఈ ఐదు కారణముల వల్లనే జరుగుచుండును. (18/14-15)

జరిగే కర్మలకు ఈ హేతువులు ఐదింటిని పేర్కొనుటలో గల రహస్యమేమి?

శరీరము, వాక్కు, మనస్సు ద్వారానే కర్మ (క్రియ) జరుగుచుండును. కనుక ఆత్మయందు కర్తృత్వము లేదు. అనగా ఆత్మను క్రియకు కర్తగా భావించరాదు. కాని దుర్బుద్ధి గలిగిన వాడు ఇట్టి విషయమును చక్కగా తెలియక ఆత్మనే కర్తగా భావించును. ఏలయన, అతని బుద్ధి సంస్కార హీనమై నిర్మలముగా నుండదు. (18/16)

కృష్ణా! ఆత్మను అకర్తగా భావించుటచే లాభమేమి?

అర్జునా! 'నేను కర్తను' అను అహంకార భావము లేకుండా ఉండే వాని బుద్ధి కర్మఫలములతో ముడివడి యుండదు. అట్టి నిరహంకారియగు వాడు ఈ ప్రాణులన్నింటిని చంపినప్పటికినీ, అతడు ఎవరినీ చంపినవాడు కాడు. అతడు ఆ కర్మతో బంధింపబడడు. (18/17)

సరే, ఆత్మకు కర్మతో ఎలాంటి సంబంధము లేదు. అయితే దేని ప్రేరణ వల్ల కర్మలు జరుగుచున్నవి?

జ్ఞానము, జ్ఞేయము, పరిజ్ఞాత - అను నీ మూడు కర్మల ప్రేరకములు. కాగా, కరణము, కర్మ, కర్త - అను ఈ మూడింటి ద్వారా కర్మసంగ్రహము జరుగును. (18/18)

భగవన్! కర్మప్రేరణ, కర్మసంగ్రహము నందు ముఖ్యమైనదేమి? దాని ప్రధానమైన భేదము లెవ్వి?

సత్త్వరజస్తమోగుణముల విషయములో ప్రతి పదార్థము యొక్క వేరు వేరు భేదములను లెక్కించునది సాంఖ్యశాస్త్రము. అట్టి సాంఖ్యశాస్త్రమునందు గుణముల ననుసరించి జ్ఞానము, కర్మ, కర్త అను

అని తలంచి అట్టి కర్మల యందు ఆసక్తిని, వాని ఫలము నందు ఇచ్ఛను వదలిపెట్టి నియతకర్మలను చక్కగా ఆచరించుటయే సాత్త్వికత్యాగము అనబడును. (18/9)

ప్రభూ! త్యాగము చేయువాడు ఎట్లుండును?

అతడు కామ్యకర్మలను, నిషిద్ధ కర్మలను త్యజించి వేయును. కాని వానిని అతడు ద్వేషబుద్ధితో త్యజింపడు. ఇట్లే శాస్త్రనియతములగు కర్తవ్యకర్మలను ఆచరించును. కాని వాని యందు ఆసక్తుడు గాకుండును. ఇటువంటి బుద్ధిమంతుడగు త్యాగియైన మనుజుడు సత్త్వగుణ సంపన్నుడై, సంశయ రహితుడై స్వస్వరూపము నందు నిలచి యుండును. (18/10)

కర్మను ఆచరించుటకు ఆసక్తుడు కావద్దు, కర్మను త్యజించుటను ద్వేషింపవద్దు - అని అంటూ ఇబ్బందికి గురి చేయుటేల? కర్మలను పూర్తిగా వదిలి వేసినచో నేమగును?

దేహధారియగు మానవుడు కర్మలను పూర్తిగా వదిలివేయుట శక్యముగాని పని. అందువలన కర్మఫలమును త్యజించునట్టి వాడే త్యాగి యని చెప్పబడుచున్నాడు. (18/11)

కృష్ణా! కర్మఫలితము లెన్ని విధములు?

అర్జునా! కర్మఫలితములు మూడు విధములు. 1. ఇష్టములు (కోరిన – అనుకూల పరిస్థితులు లభించుట) 2. అనిష్టములు (కోరనట్టి – ప్రతికూల పరిస్థితులేర్పడుట) 3. మిశ్రితములు (కొంత ఇష్టమైనవి, కొంత అనిష్టమైనవి – కలిసినట్టివి) అని కర్మఫలితములు మూడు విధములుగా నుండును. ఫలితము నందు కోరికను గలిగి కర్మనాచరించెడు వారలకు ఈ మూడు విధములగు కర్మఫలితములు మరణించిన పిదప కూడా లభించును; కాని ఫలము నందు కోరికను త్యజించి కర్మను ఆచరించెడు వారలకు కర్మఫలితము ఎన్నటికెనీ లభింప కుండును. (18/12)

భగవన్! మూడు విధములగు ఫలితము లభించెడు కర్మ జరుగుటకు కారణమేది?

ఓ మహాబాహూ! కర్మలను అంతము చేయు ఉపాయములను తెలుపునది సాంఖ్య సిద్ధాంతము. అందులో సంపూర్ణ మగు కర్మసిద్ధిని గూర్చి అయిదు కారణములు పేర్కొనబడినవి. వాటిని నీవు నా ద్వారా వినుము. (18/13)

కృష్ణా! మూడు విధములైన కర్తలలో సాత్త్వికమగు కర్త లక్షణము లెవ్వి?

పార్థా! ఫలమునందు కోరిక లేనివాడు, (కర్తృత్వమునందు) అహంకారము లేనివాడు, ధైర్యమును, ఉత్సాహమును కలిగినవాడు, చేయబడిన కర్మలు సిద్ధించినను, సిద్ధించకున్నను నిర్వికారముగ నుండువాడు అనగా హర్షశోకములు లేనివాడు అగు కర్తను సాత్త్వికుడని అందురు. (18/26)

రాజసిక కర్త యెట్లుండును?

రాజసికకర్త కర్మయందు ఆసక్తిని కలిగి యుండును. కర్మఫలితమును ఆశించును. దురాశాపరుడై, ఇతరులను హింసించు స్వభావము కలిగియుండును. అపవిత్రుడై యుండి, హర్షశోకములలో మునిగి యుండును. (18/27)

తామసిక కర్త లక్షణము లెట్టివి?

శ్రద్ధ లేనివాడు. సంస్కారహీనుడు, గర్విష్ఠి, వంచకుడు (కపటస్వభావము గలవాడు) ధూర్తుడు, (ఇతరుల జీవనోపాధిని, వృత్తిని నష్టము చేయువాడు) కృతఘ్నుడు, సోమరితనము గలవాడు, ఏడుపు స్వభావము గలవాడు, దీర్ఘసూత్రి అనగా త్వరగా పూర్తియగు పనిని ఆలస్యంగా చాలా సమయం వరకు చేసేవాడు, తామసిక కర్తఅని చెప్పబడును. (18/28)

కృష్ణా! ఇంతవరకు జ్ఞానము, కర్మ, కర్తల మూడేసి భేదములు చెప్పినావు. బాగుంది. ఇంకనూ మూడేసి భేదములతో తెలిసికొనవలసినవి ఏముండును?

ధనంజయా! కర్మను సంగ్రహించు కరణములలో బుద్ధి మరియు ధృతి (ధైర్యము-ధారణశక్తి) చాలా ముఖ్యమైనవి. వాని భేదములను తప్పక తెలియవలెను. అందుచే ఇప్పుడు నీకు త్రిగుణములననుసరించి మూడేసి విధములుగా నుండెడు బుద్ధి, ధృతి యొక్క స్వరూపమును గూర్చి విశదముగ వివరించెదను. నీవు శ్రద్ధగా వినుము.

ఓ కుంతీపుత్రా! ప్రవృత్తి మార్గమును, నివృత్తి మార్గమును, చేయవలసిన కర్తవ్యమును, చేయకూడని - అకర్తవ్యమును, భయమును, అభయమును, బంధమును, మోక్షమును - వీటన్నింటిని గూర్చి చక్కగా, యథార్థముగా తెలియగలిగిన బుద్ధినే సాత్త్వికమగు బుద్ధి అందురు. (18/29-30)

నీ మూడింటిలో ఒక్కొక్కటి మూడు విధములుగ చెప్పబడినది. వాటిని గూర్చి నీవు చక్కగా వినుము. (18/19)

జ్ఞానము యొక్క మూడు భేదములలో సాత్త్వికజ్ఞానము ఎట్లుండును?

వేరువేరుగా విభజింపబడిన సకల ప్రాణికోటి యందు విభజింప బడనిదియు, అవినాశియునగు ఒకే పరమాత్మ భావమును చూడగలిగెడు జ్ఞానమును సాత్త్విక జ్ఞానమని తెలియుము. (18/20)

ప్రభూ! రాజస జ్ఞానము ఎట్లుండును?

అర్జునా! వేరువేరుగా నున్న సమస్త ప్రాణికోటి యందు, ఆత్మను వేరువేరుగా చూడబడెడు జ్ఞానమును రాజసమైనదని తెలిసి కొనుము. (18/21)

ఇక, తామస జ్ఞానమెట్లుండును?

కార్యరూపముగ ఉత్పన్నమైనటువంటి శరీరమునే సర్వస్వమనియు, దాని యందే పూర్తి ఆసక్తిని కల్పించెడు జ్ఞానము తామసికమైనదని చెప్పబడినది. అది యుక్తి సంగతము కానిది, తత్త్వరహితమైనది. ఇంకనూ తుచ్ఛమైనదని తెలియుము. (18/22)

కృష్ణా! కర్మ మూడువిధములుగా నుండునంటివి గదా! అందులో సాత్త్విక కర్మ యెట్టిది?

ఫలమునందు ఆసక్తిలేకుండా, రాగద్వేషములతో ప్రేరితము గాకుండా, కర్తృత్వము నందలి అభిమానము కూడా వదిలివేసి చేయబడునట్టి నియత కర్మ సాత్త్విక కర్మయని చెప్పబడుచున్నది. (18/23)

రాజస కర్మ యెట్టిది?

ఫలాపేక్షతో కూడినదై, అహంకారపూర్వకముగా, అతికష్టముతో చేయుబడు కర్మ, రాజసకర్మయని పేర్కొన బడుచున్నది. (18/24)

తామసిక కర్మ ఎట్లుండును?

పరిణామమును, హానిని, హింసను, తన సామర్థ్యమును లెక్క చేయకుండా, అజ్ఞానముచే ప్రారంభింప బడిన కర్మ తామసిక కర్మయని చెప్పబడుచున్నది. (18/25)

కష్టమును, దుఃఖ ప్రదముగనయు అభ్యాసము వలన దుఃఖము యొక్క పారమును చేరి అమృత మయమగు ఆనందమున పరిణమించునదియు, పారమార్థిక విషయముతో గూడిన నిర్మలమగు బుద్ధి యొక్క ప్రసన్నత్వము నుండి జనించునదియు నగు సుఖము సాత్త్వికమనబడును.(18/36-37)

రాజస సుఖము అనగా నేమి?

ఇంద్రియములకు ఆయా విషయ సంబంధమగు సంయోగము కలిగినప్పుడు ముందుగా అమృతోపమానమగు సుఖానుభూతి గలుగును. కాని వెంటనే అది విషతుల్యముగ పరిణమించును. ఇట్టి సుఖమును రాజసమైనదందురు. (18/38)

ఇక తామస సుఖమెట్లుండును?

నిద్ర, సోమరితనము, పరాకు వలన పుట్టి ఆదియందు, అంతము నందు ఆత్మను మోహింప చేయునట్టిది తామస సుఖము అనబడును. (18/39)

ప్రభూ! ఈ మూడు గుణములు ఇంకనూ ఎక్కడెక్కడ నున్నవి? వీటి ద్వారా ఇంకా ఏయే వస్తువులు మూడు విధములుగా అగుచున్నవి?

బావా! భూలోకమందుగాని, స్వర్గము నందు గానీ, దేవతలలో గాని ముల్లోకముల యందును ప్రకృతి జన్యమగు ఈ మూడు గుణములచేత విడువ బడిన వస్తువుగానీ, పదార్థముగానీ వేరేదియునూ లేదు. అనగా త్రిభువనములన్నియు త్రిగుణములలోనే యున్నవి. (18/40)

కృష్ణా! ఈ గుణములనుండి తప్పించుకొనుటకు ఉపాయమే లేదా?

ఎందుకు లేదు? పరంతపా! ఈ జగత్తు నందు మానవుల స్వభావము నుండి జనించిన గుణముల ననుసరించి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములు విభజింప బడినవి. కావున తమ తమ వర్ణముననుసరించి నియత కర్మను ఆచరించుట వల్లనే మానవుడు ఈ గుణముల నుండి తప్పించుకొన వచ్చును. (18/41)

దేవా! బ్రాహ్మణుని కర్మలెట్లుండును?

1. మనస్సును నిగ్రహించుట (శమము) 2. ఇంద్రియములను వశపరచుకొనుట (దమము) 3. ధర్మపాలనకై కష్టమును సహించుట -

రాజసబుద్ధి అనగా నేమిటి?

పార్థా! ధర్మమును, అధర్మమును గూర్చి కర్తవ్యమును, అకర్తవ్యమును గూర్చి యధార్థముగా తెలిసికొనని బుద్ధిని, రాజసబుద్ధియని గుర్తించుము. (18/31)

ఇక తామసిక బుద్ధి ఎట్లుండును?

పృథానందనా! తమోగుణముతో ఆవరించబడిన బుద్ధి ధర్మమును, అధర్మమైనదిగా, అధర్మమును ధర్మమైనదిగా లెక్కించును. ఇదే విధముగా అన్ని విషయములను విపరీతముగా భావించునది తామసిక బుద్ధి యని యెరుగుము. (18/32)

మధుసూదనా! సాత్త్విక ధృతి ఎట్లుండును?

పార్థా! సమత్త్వముతో గూడిన అవ్యభిచారిణి అనగా సాంసారిక విషయమును నిరాకరించి భగవద్విషయమును ధరించునది యగు అవ్యభిచారిణీ ధారణాశక్తి ద్వారా మానవుడు మనస్సు, ప్రాణము, ఇంద్రియముల చేష్టలను ధారణ చేయు ధృతి, సాత్త్విక ధృతి అనబడును. (18/33)

రాజసిక ధృతి అనగా నేమిటి?

అర్జునా! ఫలమునందు బలమైన కోరిక గల మానవుడు అత్యంత ఆసక్తి పూర్వకంగా ధర్మార్థకామములను ధారణ చేయుగల ధృతినే రాజసికధృతి యందురు. (18/34)

తామసిక ధృతి యెట్లుండును?

పార్థా! దుర్బుద్ధి గల మానవుడు నిద్రను, భయమును, దుఃఖమును, మదమును కూడా విడిచిపెట్టకుండా ధారణ చేయగల ధృతిని తామసిక ధృతి యందురు. (18/35)

తామసిక వ్యక్తి నిద్రాదులను ఎందుకు విడువడు?

సుఖము, హాయి లభించుట వలన వాటిని విడువడు.

కృష్ణా! సుఖమునందలి భేదములను తెల్పుము?

అర్జునా! ఇప్పుడు నీవు మూడు రకములుగా నుండెడు సుఖమును గూర్చి వినుము. సాంసారికమైన ఆసక్తి కారణంగా మొదట విషమువలె

ప్రభూ! తన కర్మలనే ఎందుకు ఆచరించాలి?

బావా! ఎన్నో ఉత్తమ గుణములను గలిగి తన పట్ల నిషేధింప బడిన ఇతరుల ధర్మము కంటే, తన ధర్మము దోష యుక్తము అయినప్పటికినీ దానిని ఆచరించుటయే మేలు. ఏలనన, స్వభావముచే నియతమైన (గుణహీనమైనను) స్వధర్మ రూపకర్తవ్యమును ఆచరించు మనుష్యునకు పాపము అంటదు. (18/47)

తన ధర్మము (కర్తవ్యము) దోషయుక్త మెట్లగును?

కౌంతేయా! దోషయుక్తమైనప్పటికినీ తన సహజకర్మను త్యజింప వలదు. ఏలనన, అగ్నిని మండించుటకు ముందు పొగ వెలువడినట్లుగా ప్రతికర్మ యొక్క ఆచరణమునందు ఏదియో ఒక దోషము ఉండనే ఉంటుంది. (18/48)

కృష్ణా! కర్మల వలన ఆవంత దోషము కూడా అంటకుండునట్టి ఇంకేదేని ఉపాయమున్నదా?

అర్జునా! ఉన్నది. అదియే సాంఖ్య యోగము. అన్నిచోట్ల పూర్తిగా ఆసక్తి రహితమగు బుద్ధిగలవాడు, ఇంద్రియములు వశపరచుకొనిన వాడు, ఏ వస్తువునుగానీ, ఇతరములను దేనినీ కించిన్మాత్రముకూడా లక్ష్యపెట్టకుండా వుండెడు స్పృహారహితుడగు మానవుడు సాంఖ్యయోగము ద్వారా నైష్కర్మ్య సిద్ధిని పొందును. అనగా అతని కర్మలన్నియు అకర్మలైపోవును. అతనికి కర్మల యొక్క ఆవంత దోషము కూడా అంటదు. (18/49)

ప్రభూ! నైష్కర్మ్య సిద్ధిని పొందుటెట్లు?

కుంతీపుత్రా! పరిశుద్ధమగు అంతఃకరణసిద్ధిని పొందిన మానవుడు జ్ఞానయోగము యొక్క పరాకాష్ఠను అనగా నైష్కర్మ్య సిద్ధిని పొంది, బ్రహ్మమును పొందును. ఇట్లు జ్ఞానయోగ పరానిష్ఠను పొందెడు విధానమును ఇప్పుడు నీకు సంక్షిప్తముగా వివరించెదను. (18/50)

అచ్యుతా! అట్టి విధానము యొక్క క్రమము ఎట్లుండును?

అర్జునా! వినుము; సాత్త్వికమైన బుద్ధియుక్తుడగు సాధకుడు సాత్త్విక ధృతి (ధైర్యము) ద్వారా ఇంద్రియములను, శరీరమును నియంత్రించవలెను.

(తపస్సు) 4. బాహ్యాభ్యంతరములందు పవిత్రతను కలిగియుండుట. 5. ఇతరుల అపరాధమును క్షమించుట 6. శరీరము, మనస్సు మున్నగు వాటి యందు ఋజుత్వమును కలిగియుండుట. 7. వేదశాస్త్రాదుల జ్ఞానమును సంపాదించుట. 8. యజ్ఞవిధిని (పరమాత్మ తత్త్వమును) అనుభవమునకు తెచ్చుకొనుట (విజ్ఞానం) 9. పరమాత్మయందు, వేదములందు శ్రద్ధ, విశ్వాసములనుంచుట - ఇవన్నియును బ్రాహ్మణుని స్వాభావిక కర్మలు. (18/42)

క్షత్రియుని కర్మలు ఏవి?

1. శూరత్వము 2. తేజము 3. ధైర్యము 4. ప్రజాపరిపాలనాదులలో దక్షత 5. ఎట్టి సంకటమునందును, యుద్ధమునందును వెనుదీయకుండుట 6. దానము ఇచ్చుట 7. స్వామిభావము (శాసించుభావము) - ఇవన్నియు క్షత్రియుని స్వభావ జనిత కర్మలు. (18/43)

వైశ్యుని కర్మలు ఎట్టివి?

1. వ్యవసాయము చేయుట, 2. గోవులను రక్షించుట, 3. సత్యమైన వ్యాపారము చేయుట - అనునివి వైశ్యుని స్వాభావిక కర్మలు.

శూద్రుని కర్మ లెట్లుండును?

సేవచేయుట - శూద్రుని స్వాభావిక కర్మ. (18/44)

కేశవా! తమతమ స్వాభావిక కర్మలను చేయుట వలన లాభమేమి?

అర్జునా! నిష్కామభావముతో తత్పరతాపూర్వకంగా తమ తమ స్వాభావిక కర్మలను ఆచరించుట యందు నిమగ్నుడైన మానవుడు పరమాత్మను పొందును. (18/45)

స్వాభావిక కర్మలను ఆచరించే తీరు ఎట్లుండాలి?

ఏ పరమాత్మ నుండి సకల ప్రాణుల ఉత్పత్తి జరుగుచున్నదో, ఏ పరమాత్మచే ఈ సంపూర్ణజగత్తు వ్యాపించి యున్నదో, అట్టి పరమాత్మను తన స్వాభావిక కర్మలచే ఆరాధించి మానవుడు సిద్ధిని - పరమాత్మను పొందుచున్నాడు. (18/46)

సమత్వమును గలిగినవాడవై నిరంతరము నా యందే మనస్సును నిలిపియుంచుము. (18/57)

నీ యందేమనస్సును నిలుపుటచే ఏమగును?

అర్జునా! నా యందే మనస్సు గలవాడవగుటచే నీవు నా కృపతో సమస్త ఆటంకములను, బాధలను అనాయాసముగ దాటిపోయెదవు. అటుల గాక, ఒకవేళ నీవు అహంకారవశుడవై నా మాటను వినవేని, పతనమై పోయెదవు. (18/58)

పతనము యేల సంభవము, కృష్ణా?

బావా! అహంకారమును ఆశ్రయించిన వాడవై 'నేను యుద్ధము చేయను' అని నీవు తలంచెదు నీ నిశ్చయము అసత్యము. ఏలయన, నీ క్షత్రియ స్వభావమే నిన్ను యుద్ధమునందు నిలుచునట్లు జేయును.

ఓ కుంతీపుత్రా! నీవు, నీ స్వభావ జన్యమగు కర్మచే బంధింప బడియున్నావు. అయినను మోహావశుడవై నీవు యుద్ధము చేయుటకు ముందుకు రావడము లేదు. కాని నీ క్షత్రియ స్వభావమునకు వివశుడవై నీవే ఈ యుద్ధమును చేయగలవు. (18/59-60)

ప్రభూ! ఆ క్షాత్ర స్వభావము నాచే యుద్ధరూపమగు కర్మను ఎట్లు చేయించ గలదు?

అర్జునా! సర్వప్రాణుల హృదయములందు అంతర్యామియగు ఈశ్వరుడు ఉన్నాడు. అతడు తన మాయచే శరీరరూపియగు యంత్రమును యెక్కినట్టే సమస్త ప్రాణులను వారి వారి స్వభావము ననుసరించి త్రిప్పుచుండును. (18/61)

వాసుదేవా! ఈ పరతంత్రము నుండి బయటపడుటకు ఉపాయమే మున్నది?

భరతవంశీయుడవగు ఓ అర్జునా! నీవు అన్నివిధముల ఆ అంతర్యామి యగు ఈశ్వరునే శరణు బొందుము. అతని కృప చేతనే సంసారమునందు నీకు సంపూర్ణవైరాగ్యము లభించును. అవినాశియగు పరమపదము లభింపగలదు. ఇట్లు రహస్యములలో కెల్ల రహస్యమైన శరణాగతి రూపమగు జ్ఞానమును నేను వచించితిని. ఇక మీదట దీనిని గూర్చి నీవు చాల చక్కగా విచారించి నీకు ఇష్టమైన విధముగా ఆచరించుము.(18/62-63)

శబ్దాది విషయ భోగానుభవమును వదలి పెట్ట వలెను. వ్యవహారము నందు రాగద్వేషములను త్యజించ వలెను. ఏకాంతముగా నుండుటకు అభ్యసింప వలెను. సాత్త్వికమగు ఆహారమును మితముగా తీసికొనవలెను. మనస్సును, వాక్కును వశపరచుకొనవలెను. ఎల్లప్పుడు భగవద్ధ్యానమందు ఉండవలెను. సంసారము నందు దృఢవైరాగ్యమును కలిగియుండ వలెను. అహంకారము, బలము, గర్వము (దర్పము), కామము (కోరిక) క్రోధము, పరిగ్రహము మరియు మమకారమును త్యజించ వలెను. ప్రాపంచిక సంబంధమును వదలి పెట్టి శాంతియుతుడు కావలెను. ఇట్లు క్రమముగా ఎదిగిన సాధకుడు బ్రహ్మప్రాప్తికి పాత్రుడగుచున్నాడు (18/51–53)

భగవన్! ఇట్లు పాత్రుడయిన పిదప ఏమగును?

పరబ్రహ్మప్రాప్తిని పొంది ప్రసన్న చిత్తమును గలిగిన సాధకుడు దేనికిని శోకింపడు; ఏదియూ కోరడు. అందువలన సకల ప్రాణుల యందు సమభావమును కలిగి యుండును. అప్పుడు అతనికి నా పరాభక్తి లభించును. (18/54)

పరాభక్తి లభించుటచే ఏమగును?

ఆ పరాభక్తి వలన అతడు నన్ను గూర్చి – 'నేనెవడను, ఎంతటి వాడను' అని ఇట్లు తత్త్వముతో యథార్థముగా తెలిసికొనినవాడై తత్క్షణమే నాలో ప్రవేశించును. (ఐక్యమై పోవును.) (18/55)

ప్రభూ! నిన్ను పొందుటకు ఇంకేదైన శ్రేష్ఠమగు ఉపాయమున్నదా?

లేకేమి అర్జునా! ఉన్నది. మిక్కిలి శ్రేష్ఠమగు ఉపాయము ఉన్నది.

అదేమిటో తెలుపవా, తండ్రీ?

అనన్యభావముతో నన్నే ఆశ్రయించిన భక్తుడు సర్వకర్మలను సదా నిర్వహించుచు కూడా నా కృపచే సనాతనమైన, అవినాశియగు పరమపదమును చేరుకొనును. (18/56)

స్వామీ! నేనేమి చేయవలెను?

సోదరా! నీవు కేవలము నా పరాయణుడవై నీ సర్వకర్మలను మనఃపూర్వకంగా నాకే అర్పించి వేయుము. అనగా సకల కర్మలు, పదార్థములు మున్నగు వాని యందు మమకారమును తొలగించివైచి,

గలడు. ఇంతియే కాదు. అతని కంటే నాకు మిక్కిలి ప్రీతికరమగు కార్యమొనర్చువాడు మనుష్యులలో మరెవడును ఉండడు; అటులే వానికంటే నాకు ప్రేమాస్పదుడగు వాడు ఈ భూమండలము నందు వేరొకడు లేడు; ఉండబోడు. (18/68-69)

ఒకవేళ ఇటువంటి కార్యమును ఎవరేని చేయలేకపోయినచో...?

ధర్మమయమగు మన ఇరువురి సంవాదమును అధ్యయనమును చేయువాడు కూడా, తద్వారా అతడు నన్ను జ్ఞాన యజ్ఞముతో పూజించిన వాడగును - అని నా అభిప్రాయము. (18/70)

ప్రభూ! అధ్యయనము కూడా చేయలేక పోయినచో?

దోషదృష్టిలేని వాడగు మానవుడు శ్రద్ధా భక్తులతో నా ఈ (గీతా) ఉపదేశమును వినినా సరే, అతడు కూడ సకల పాపములనుండి విముక్తుడై పుణ్యకర్మలను ఆచరించు వారలు చేరుకొను ఉత్తమలోకముల కేగును. (18/71)

ఓ పార్థా! ఇప్పుడు నేను చెప్పిన మాటలు అడిగెదను. ఈ ఉపదేశమునంతయును నీవు ఏకాగ్రచిత్తముతో వింటివా! అంతే! అర్జునా! అజ్ఞానము వలన ఉత్పన్నమైన నీ మోహము నశించినదా! (18/72)

అందులకు అర్జునుడిట్లు పలికెను - అచ్యుతా! నా మోహము నశించి పోయినది.

(నిజస్థితి యొక్క) స్మృతి లభించినది. అయితే ఇదంతయును నీ కృప వల్లనే సంభవించినది. కాని ఉపదేశము వినుట వలన కాదు! ఇప్పుడు నేను సందేహరహితుడనై యున్నాను. ఇక నీ ఆజ్ఞను నేను శిరసావహించెదను. (18/73)

సంజయుడిట్లనెను -

ఓ రాజా! ఈ విధముగా నేను భగవానుడగు శ్రీకృష్ణుని మరియు మహాత్ముడగు అర్జునుని మధ్య జరిగిన రోమాంచకరమైనట్టి అద్భుతమైన సంవాదమును వింటిని. (18/74)

సంజయా! ఈ సంవాదమును నీవు ఎట్లు వినగలిగితివి?

అత్యంత గోపనీయమగు ఈ సంవాదమును వ్యాసమహర్షుని అనుగ్రహము వలన స్వయముగా యోగేశ్వరుడగు శ్రీకృష్ణభగవానుని ద్వారా

నేను నా ఇష్టప్రకారముగా ఏమీ కోరడములేదు ప్రభూ! 'నేనేమి చేయవలెనో' నీవే తెలియజెప్పవు?

అర్జునా! అన్ని రహస్యముల కంటె అత్యంత రహస్యమగు నా ఈ మాటలను నీవు తిరిగి ఇంకొకమారు వినుము. నీవు నాకు అత్యంత ప్రియమైన వాడవు. అందువలన ఇప్పుడు నేను, నీకు హితమును గూర్చుమాటను వినిపింతును. (18/64)

భగవన్! నాకు హితమును గూర్చు ఆ మాటేది?

నీవు నా భక్తుడవు కమ్ము. నా యందే నీ మనస్సును నిలుపుము. నన్నే పూజించుము. నాకే నమస్కరింపుము. ఇట్లు చేయుట వలన నీవు నన్నే పొందెదవు – ఇది సత్యమని నీ ముందే ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను. ఏలయందువా? నీవు నాకు అత్యంత ప్రియమైనవాడవు. (18/65)

ఓ కృష్ణ పరమాత్మా! ఒకవేళ నేను అట్లు చేయలేక పోయినచో...?

అర్జునా! సమస్త ధర్మముల ఆశ్రయమును వదలిపెట్టి నీవు కేవలము నన్ను మాత్రమే శరణు పొందుము. నేను నిన్ను సకల పాపముల నుండి విముక్తుని చేసి వేయుదును. కనుక నీవు శోకించ వలదు. (18/66)

ఆహాఁ! ఇప్పుడు నీవు ఎంతో సులువైన, చాల గొప్పదైన మాటను తెలిపితివి ప్రభూ! మరి ఇదే మాటను నేను అందరికి చాటి చెప్పవచ్చునా, తండ్రీ?

లేదు, మిత్రమా! లేదు. అత్యంత గోపనీయమగు ఈ మాటను సహనములేని వానికి చెప్పకూడదు. నా భక్తుడు కాని వానికి ఎప్పుడు కూడా చెప్పకూడదు. వినుటకు ఇష్టపడని వానికి కూడా చెప్పవలదు. నా పట్ల దోష దృష్టి కలిగిన వానికి ఎన్నడూ దీనిని చెప్పవద్దు సుమా! (18/67)

ఇదిగాకుండా నీవు చెప్పిన ఇతర విషయములను ఎవరికి చెప్ప వచ్చును?

నా భక్తులతో చెప్పవలయును. నా యందు పరాభక్తిని గలిగి, అట్టి ఉద్దేశ్యముతోడనే అత్యంత గోపనీయమగు ఈ గీతాశాస్త్రమును నా భక్తులకు తెలియజేయు మనుష్యుడు, నిస్సందేహముగ నన్నే చేరుకొన

ఉపదేశించుచుండగా నేను ప్రత్యక్షముగా వినియుంటిని. పరంపరాగతముగ వినినది కాదు. (18/75)

సంజయా! ఈ సంవాదమును వినిన నీకు కలిగిన అనుభవము ఎట్టిది?

ఓ ధృతరాష్ట్రమహారాజా! శ్రీకృష్ణార్జునుల ఇట్టి పరమపావనమగు, అద్భుతమైన సంవాదమును మరల మరల తలంచుకొనుచు మాటి మాటికి సంతసించుచున్నాను. (18/76)

సంతసించుటకు ఇంకేదేని కారణము గలదా?

మహారాజా! అత్యంత అద్భుతమగు శ్రీకృష్ణ భగవానుని విశ్వరూపమును స్మరించినపుడెల్ల నాకు మీదు మిక్కిలి ఆశ్చర్యము కలుగుచున్నది. దాని వలన నేను మరల మరల ఆనందమున మునకలు వేయుచున్నాను.(18/77)

సంజయా! ఇప్పుడు నీవు ఏమని నిర్ణయించు కొంటివి?

ఓ ధృతరాష్ట్ర మహారాజా! యోగేశ్వరుడగు శ్రీకృష్ణభగవానుడును, గాండీవ ధనుర్ధరుడగు అర్జునుడును ఉన్నచోటనే, సిరియు, విజయమును, విభూతియు, దృఢమైన నీతియు నెలకొని యుండును - ఇదియే నా నిశ్చయము. (18/78)

ఇయ్యది ఉపనిషత్తులును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,
శ్రీకృష్ణార్జునుల సంవాదమును అగు
శ్రీమద్భగవద్గీత యందలి 'మోక్షసన్న్యాస యోగము'
అనెడు
పదునెనిమిదవ అధ్యాయము ముగిసెను.

హరిః ఓం తత్సత్

ఓం శాంతిః శాంతిః శాంతిః
సర్వం శ్రీకృష్ణార్పణమస్తు

★ ★ ★